అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com

శుక్రవారం 24-11-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 323 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 10 పేజీలు + టాబ్లాయిడ్ 12 పేజీలు | వెల : 6.50

డీప్ ఫేక్‌లపై కేంద్రం కీలక నిర్ణయం

త్వరలో నిబంధనలు : కేంద్ర మంత్రి



న్యూఢిల్లీ : దేశంలో అలజడి సృష్టిస్తున్న డీప్ ఫేక్ వీడియోల వ్యాప్తి కట్టడికి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో దీనిపై కొత్త నిబంధనలు అమల్లోకి తీసుకురానున్నట్టు కేంద్ర ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. డీప్ ఫేక్ వీడియోలను సృష్టించే వారికి, ఆ వీడియోల వ్యాప్తికి కారణమయ్యే సామాజిక మాధ్యమాలకు భారీ జరిమానా విధించే యోచనలో ఉన్నట్టు తెలిపారు. డీప్‌ఫేక్ వీడియోల కట్టడిపై చర్చించేందుకు కేంద్రం కీలక సమావేశం నిర్వహించింది. సామాజిక మాధ్యమ సంస్థలు, నాస్కామ్, కృత్రిమ మేథ (ఏఐ)పై పనిచేసే నిపుణులతో

...9లో

మత కల్లోలాలతోనే బీజేపీ పబ్బం



కాంగ్రెస్‌ది.. భూమాత కాదు.. భూమేత

- కరెంట్‌లో కోతలంటే.. రైతులకు ఎనకటి గతే
- మేం వంట చేస్తే.. వారు వడ్డిస్తరట..
- మోసగాళ్ల మాటలు వింటే.. మోసపోతాం : ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్

నవతెలంగాణ- రంగారెడ్డి/ బడంగ్‌పేట/ జహీరాబాద్

మత కల్లోలాలను సృష్టిస్తూ బీజేపీ రాజకీయ లబ్ది పొందాలని చూస్తోందని, ప్రజలు ఆ పార్టీని దేశం నుంచి తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని సీఎం కేసీఆర్ అన్నారు. తాను బతికున్నంత కాలం తెలంగాణలో సెక్యులర్ పాలనే కొనసాగుతుందని స్పష్టం చేశారు. తనకు హిందూ ముస్లింలు రెండు కండ్లలాంటి వారన్నారు. కాంగ్రెసోళ్ల ధరణిని తీసి పెట్టేది.. భూమాత కాదు.. భూ 'మేత' అని విమర్శించారు. తెలంగాణ తెచ్చింది.. 24 గంటల కరెంటు ఇచ్చింది.. ఇంటింటికీ మంచినీళ్ల తెచ్చింది.. కేసీఆర్‌యేనని తెలిపారు. "ఎనుకటికీ ఎవరో అన్నరట.. మీరు మొత్తం వంటలు తయారు చేసి పెట్టుండ్రి.. యాళ్లకు నేనొచ్చి వడ్డిస్తానని.." కాంగ్రెసోళ్ల పరిస్థితి ఇప్పుడు అట్లుందని సీఎం కేసీఆర్ ఎద్దేవా చేశారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహేశ్వరం, వికారాబాద్, జహీరాబాద్, పటాన్‌చెరు నియోజకవర్గాల్లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్

...9లో

చురుగ్గా ఏర్పాట్లు

86 శాతం ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి

- పోలింగ్ కేంద్రాల వద్ద మూడంచల భద్రత
- రూ.669 కోట్ల నగదు ఇతర వస్తువులు స్వాధీనం : రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



ఎన్నికల నిర్వహణకు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నట్టు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. గురువారం బీఆర్‌కే భవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 32,602,799 ఓటర్లు ఉన్నారనీ, అందులో ఇప్పటి వరకు 86 శాతం మందికి ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తయిందని, మిగతా వారికి రెండు రోజుల్లో పూర్తి చేయనున్నట్టు వెల్లడించారు. ఓటరు స్లిప్పులతో పాటు ఓటు ఏలా వేయాలో తెలిపే ఓటర్ గైడ్ బుక్ లెట్, ఫిర్యాదులు ఎలా చేయాలనే సమాచారంతో

...9లో

30లక్షల మంది నిరుద్యోగుల ఉసురు తగలాలి

వారంతా ముందుకొచ్చి పోరాడాలి

- మామ, అల్లుళ్లు కలిసే దుబ్బాకను దోచుకుండ్రు
- బీఆర్ఎస్ పార్టీని పాతర వేయాలి
- ఈటల రాజేందర్ తట్టెడు మట్టి పోసారా: ఎన్నికల సభల్లో రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ దుబ్బాక/దుబ్బాక రూరల్/ జమ్మికుంట/ ముషీరాబాద్

ముప్పై లక్షల మంది నిరుద్యోగులు ఈ కురుక్షేత్రంలో ముందు ఉన్నారని, వారంతా కలిసి కేసీఆర్ ప్రభుత్వాన్ని బొంద పెట్టాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపిచ్చారు. కేసీఆర్ బక్కోడు కాదు.. బకాసురుడని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ పదేండ్లలో సీఎం కేసీఆర్ అవినీతి అక్రమాలతో సంపాదించుకున్న వెయ్యి కోట్ల రూపాయలను జైల్‌లో వేసి కక్కిస్తామని తెలిపారు. చెర్లపల్లి జైలులోనే కేసీఆర్‌కు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కట్టిస్తామని, ఆయనతోపాటు కేటీఆర్, కవిత, హరీశ్‌రావులకు చోటు ఉంటుందని జోస్యం చెప్పారు. గురువారం సిద్దిపేట జిల్లా దుబ్బాక, కరీంనగర్ జిల్లా హుజూరాబాద్, హైదరాబాద్‌లోని ముషీరాబాద్


...9లో

అసెంబ్లీని గవర్నర్ వీటో చేయలేరు...

బిల్లు ఆమోదించకుంటే... తిరిగి అసెంబ్లీకి పంపాలి

- ఎన్నికైన ప్రతినిధులదే నిజమైన అధికారం
- రాష్ట్రం చేసే చట్టాన్ని ఆయన అడ్డుకోలేరు : సుప్రీంకోర్టు తీర్పు

నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో



బిల్లులకు ఆమోదాన్ని నిలిపివేయటం ద్వారా గవర్నర్ శాసనసభను వీటో చేయలేరని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఒకవేళ బిల్లుకు ఆమోదాన్ని నిలుపుదల చేయాలని గవర్నర్ నిర్ణయించుకుంటే, ఆ బిల్లును పునర్విచారణ కోసం శాసనసభకు తిరిగి పంపాల్సి ఉంటుందని పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ఒక బిల్లుకు గవర్నర్ ఆమోదాన్ని నిలిపివేసిన తర్వాత తదుపరి చర్య ఏమిటనేది స్పష్టంగా పేర్కొనలేదనీ, కాబట్టి దీనిపై కోర్టు స్పష్టీకరణ ముఖ్యమైనదని తెలిపింది.

ఆర్టికల్ 200 ప్రకారం, బిల్లులపై గవర్నర్‌కు మూడురకాల చర్యలు ఉంటాయి. ఆమోదించడం, ఆమోదాన్ని నిలిపివేయడం లేదా రాష్ట్రపతి పరిశీలన కోసం బిల్లును రిజర్వ్ చేయడం. ఆర్టికల్ 200లోని నిబంధన ప్రకారం, గవర్నర్ పునర్విచారణ అవసరమయ్యే అంశాల సందేశంతో పాటు.. బిల్లును అసెంబ్లీకి తిరిగి పంపొచ్చు. సవరణలతో లేదా లేకుండా బిల్లును సభ మళ్లీ ఆమోదించినట్లయితే, అప్పుడు గవర్నర్ ఆమోదం పొందవలసి ఉంటుంది.

ఒకవేళ ఆమోదం నిలుపుదల చేస్తున్నట్టు ప్రకటిస్తే గవర్నర్ బిల్లును తిరిగి అసెంబ్లీకి పంపిస్తారా లేదా అనే విషయంలో సందిగ్ధత నెలకొంది. తమిళనాడులో ఇటీవల ఈ పరిస్థితి తలెత్తింది. అక్కడ కొన్ని బిల్లులను

...6లో

గవర్నర్ సింబాలిక్ హెడ్ మాత్రమే

గవర్నర్ సింబాలిక్ హెడ్ మాత్రమేనని, ఎన్నికైన ప్రతినిధులదే నిజమైన అధికారమని తీర్పులో పేర్కొంది. గవర్నర్ రాష్ట్రానికి ఎన్నుకోబడని అధిపతి అని, రాష్ట్రం చేసే సాధారణ చట్టాన్ని అడ్డుకోవడానికి ఆయన రాజ్యాంగ అధికారాలను ఉపయోగించలేరని కోర్టు పునరుద్ఘాటించింది. "గవర్నర్, రాష్ట్రానికి ఎన్నికకాని అధిపతిగా, కొన్ని రాజ్యాంగపరమైన అధికారాలను అప్పగించారు. అయితే, రాష్ట్ర శాసనసభల సాధారణ చట్టాన్ని అడ్డుకోవడానికి ఈ అధికారాన్ని ఉపయోగించలేరు" అని తీర్పులో పేర్కొంది. "పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు నిజమైన అధికారం ఉంటుంది. రాష్ట్రాలలో, కేంద్రంలోని ప్రభుత్వాలు రాష్ట్ర శాసనసభ సభ్యులు, సందర్భానుసారంగా పార్లమెంట్ సభ్యులను కలిగి ఉంటాయి. మంత్రివర్గం రూపంలో ప్రభుత్వం శాసనసభకు జవాబుదారీగా ఉంటుంది. రాష్ట్రపతి నియమించిన వ్యక్తిగా గవర్నర్ నామమాత్రపు రాష్ట్ర అధిపతి" అని తెలిపింది.



ఈ ఓటమి ఓ సందేశం..

న్యూఢిల్లీ : ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్‌ను ఆస్ట్రేలియా ఓడించిన విషయం తెలిసిందే. భారత్ ఓటమిపై క్రీడాభిమానులు ఎంతగానో కలత చెందారు. లీగ్ దశలో అన్ని మ్యాచ్‌లూ గెలిచి, మంచి జోష్ మీద ఉన్న భారత క్రికెట్ జట్టు ఫైనల్‌లో చతికిలపడడం విచారకరమే. ఈ నేపథ్యంలో భారత్ ఓటమిపై ఎన్నో వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. క్రికెట్‌ను 'సర్జికల్ స్ట్రైక్' స్థాయికి తీసుకెళ్ళే వారికి ఈ ఓటమి ఓ సందేశాన్ని అందించింది. క్రీడను క్రీడగానే చూడాలని ఉద్బోధించింది. జాతీయతావాదం ముసుగులో హిందూత్వ భావాలు తలకెక్కిన కొందరికి మాత్రం ఈ ఓటమి ఏ మాత్రం రుచించడం లేదు. మన దేశంలో క్రికెట్‌కు ఉన్న క్రేజ్ మరే ఇతర క్రీడకూ లేదన్నది వాస్తవం. మన స్టార్ క్రికెటర్లు పలు కంపెనీలకు బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరిస్తూ వారి ఉత్పత్తుల విక్రయానికి ఇతోధికంగా దోహదపడుతున్నారు. మన దేశంలో క్రికెట్ పేరుతో జరుగుతున్నది వ్యాపారమే. ఇందులో ఎలాంటి సందేహం లేదు. కానీ దానికి కొందరు 'దేశభక్తి' అనే ముసుగు వేస్తున్నారు.

క్రికెట్ ఓ ఖరీదైన క్రీడ. జట్టు జయాపజయాలతో నిమిత్తం లేకుండా క్రీడాకారులు కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నారు. మన దేశంలో పేదరికంతో అలమటిస్తున్న వారి సంఖ్య అధికంగానే ఉంది. ఓ పూట తింటూ ఓ పూట పస్తులతో ఉంటూ అర్థాకలితో కాలక్షేపం చేస్తున్న వారు ఎందరో. ఇలాంటి భారతావనిలో విరాట్ కోహ్లి కేవలం తన ఐపీఎల్ కెరీర్‌లో ఇప్పటికే అక్షరాలా రూ.126 కోట్లు సంపాదించాడు. ఇందుకు ఏ క్రికెటరూ మినహాయింపు కాదు. ఈ సంవత్సరం జరిగిన ఐపీఎల్ వేలంలో రోహిత్ శర్మ రూ.16 కోట్ల ధర పలికాడు. ఇండియా ఛేంజ్ ఫోరం అనే సంస్థ విడుదల చేసిన నివేదిక ప్రకారం ఎన్ని నియంత్రణలు, ఆంక్షలు ఉన్నప్పటికీ మన దేశంలో క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ మార్కెట్ గణనీయమైన వృద్ధి సాధించింది. ఈ సంవత్సరాంతానికి ఈ మార్కెట్ రెండు వందలక ఓట్ల డాలర్లకు చేరుతుందని అంచనా. క్రికెట్ బెట్టింగ్‌లో దేశంలోని 34 కోట్ల మంది భాగస్వాములు కావడం మంచిదేనా అనేది మనం నిర్ణయించుకోవాల్సిన విషయం. పైగా వీరిలో యువత సంఖ్య అధికం. వారి శక్తి సామర్థ్యాలు ఇలా బెట్టింగులు, గ్యాంబ్లింగులతో నీరుకారిపోతున్నాయి. క్రికెట్ క్రీడాకారులు దేశానికి బేషరతుగా సేవలు అందిస్తున్న దేశభక్తులని అనుకోవడం మూర్ఖత్వమే అవుతుంది. ప్రపంచకప్ ఫైనల్‌లో ఓటమి చెందినప్పటికీ మన జట్టు రన్నర్-అప్‌గా అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) నుండి సుమారు రూ.16 కోట్ల సొమ్ము పొందుతుంది. కార్గిల్‌లో విధులు నిర్వర్తించే జవాను వేతన స్కేలుతో దీనిని పోల్చి చూడండి. మన దేశంలో క్రికెట్‌ను రాజకీయ క్రీడగా మార్చేస్తున్న ఉదంతాలూ

...9లో

ప్రత్యర్థులపైనే ఐటీ, ఈడీ



- కాంగ్రెస్ అభ్యర్థులే లక్ష్యంగా దాడులు
- కేంద్ర దర్యాప్తు సంస్థల దూకుడు
- లబ్ది పొందేందుకు బీజేపీ పొలిటికల్ గేమ్
- చీకటి పొత్తులను గమనిస్తున్న ఓటర్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నుంచి మొదలుకుని గడ్డం వివేక్‌ల వరకు వరుస పెట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులపై ఐటీ, ఈడీ దాడులు జరుగుతున్నాయి. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పుడు మొదలైన ఈ దాడుల పరంపర ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ మరింత

...9లో

నేటినుంచి సీపీఐ(ఎం) జాతీయ నాయకుల రాష్ట్ర పర్యటన

- 3 రోజులు త్రిపుర మాజీ సీఎం మాణిక్‌సర్కార్ ఎన్నికల ప్రచారం
- నేడు జనగామ, హైదరాబాద్‌కు సుభాషిణీఅలీ రాక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రచారానికి సంబంధించి సీపీఐ(ఎం) జాతీయ నాయకుల పర్యటన ఖరారైంది. ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, త్రిపుర

...9లో

వేడెక్కిన ఎన్నికల ప్రచారం

అధికారం కోసం హోరాహోరీ పోరు

- గులాబీ దళంలో ఆ నలుగురు
- కాంగ్రెస్‌లో ఒకే ఒక్కడు
- కమలంలో ఆ ముగ్గురు
- కారు,హస్తం ఢీ అంటే ఢీ
- పోరాటలే అస్త్రాలుగా కమ్యూనిస్టులు
- డీలా పడ్డ బీజేపీ

రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం వేడెక్కింది. అధికారం కోసం పార్టీలన్నీ హోరాహోరీ తలపడుతున్నాయి. ఎన్నికల రణక్షేత్రంలో మాటల యుద్ధం మర్మోగుతున్నది. ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ విమర్శల దాడి మరింత పెరిగింది. 'ఒక్కొక్కరు కాదు షేర్‌ఖాన్...వంద మందిని ఒకేసారి రమ్మను' అంటూ మగధీర సినిమాలో డైలాగ్ తరహాలో నేతలు సవాళ్లు ప్రతి సవాళ్లు విసురుకుంటున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల అగ్రనేతలు తగ్గేదేలే...అన్నట్టు ఎన్నికల క్షేత్రంలో గర్జిస్తున్నారు. అధికార బీఆర్ఎస్ నుంచి సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్‌పై పదునైన అస్త్రాలు వదులుతున్నారు. ఆ నలుగుర్ని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ నుంచి ఒకే ఒక్కడు అధ్యక్షులు రేవంత్‌రెడ్డి శాయశక్తుల పోరాడుతున్నారు. బీఆర్ఎస్‌పై ఆరు గ్యారంటీలనే బ్రహ్మాస్త్రాలుగా సంధిస్తున్నారు. బీఆర్ఎస్ విమర్శకు రేవంత్ ప్రతి విమర్శ చేస్తూ తమ క్యాడర్‌లో జోష్ నింపుతున్నారు. బీజేపీ నేతలు జి కిషన్‌రెడ్డి, ఈటల రాజేందర్, కె లక్ష్మణ్ మాత్రం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు, మ్యానిఫెస్టోపై ప్రచారం చేస్తున్నారు.

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

టీఆర్ఎస్ నుంచి సీఎం కేసీఆర్‌తోసహ ఇతర నేతలందరూ రాష్ట్ర నలువైపులకు వెళ్లి కాంగ్రెస్‌పై మూకుమ్మడి ఎదురుదాడి చేస్తున్నారు. ఆపార్టీ వైఫల్యాలే కాకుండా అక్కడక్కడ వ్యక్తిగత విమర్శలకు సైతం దిగుతున్నారు. బహిరంగ సభలు, సోషల్ మీడియా ద్వారా హైటెక్ ప్రచారం చేస్తున్నారు. గతంలో బీజేపీయే తమకు ప్రత్యామ్నాయం అన్న గులాబీ నేతలు తమ రూటు మార్చుకున్నారు. కాంగ్రెస్సే లక్ష్యంగా ప్రచార సరళిని కొనసాగిస్తున్నారు. ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడంతో మంత్రి కేటీఆర్ తన ప్రచార సరళిని కూడా మార్చుకున్నట్టు కనబడుతున్నది. య్యూటుబర్ గంగవ్వతో నాటు కోడి కూర వండి ప్రచారాన్ని కొత్త రూట్‌లోకి తీసుకెళ్లారు. లోక్‌సత్తా పార్టీ నేత జయప్రకాశ్‌నారాయణ, ప్రొఫెసర్ కె నాగేశ్వర్, గోరటి వెంకన్న తదితరులకు ప్రత్యేకంగా ఇంటర్వ్యూలు ఇచ్చి ఎన్నికల్లో కొత్త ఒరవడిని సృష్టించారు. నిరుద్యోగులకు దూరమవుతున్నట్టు గ్రహించిన బీఆర్ఎస్...కొంత మంది నిరుద్యోగులను పైన కూర్చొబెట్టి, మంత్రి కేటీఆర్ కింద కూర్చొని చేసింది ఎన్నికల స్టంట్ అనే విమర్శలు గుప్పుమంటున్నాయి. మరోవైపు మంత్రి హరీశ్‌రావు చాపకిందనీరులా పోల్‌మేనేజ్‌మెంట్ చేస్తున్నారు. కాంగ్రెస్‌ను బలహీనపరించేందుకు ఆ పార్టీకి చెందిన చాలా మంది నేతలను ప్రలోభాలకు

...6లో

టార్గెట్ ప్రకాశ్‌రాజ్

ఈడీ నోటీసులు

- పోంజీ స్కీమ్ కేసులో విచారణకు హాజరుకావాలని ఆదేశాలు

నటుడు ప్రకాశ్‌రాజ్ గత కొన్నేండ్లుగా కేంద్రంలోని అధికార బీజేపీకి వ్యతిరేకంగా తన గళాన్ని వినిపస్తున్నారు. మోడీ సర్కారు విధానాలను అనేక సందర్భాల్లో ఆయన విమర్శిస్తూ వస్తున్నారు. ఇలాంటి తరుణంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ ప్రకాశ్‌రాజ్‌ను టార్గెట్ చేయటం గమనార్హమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.




న్యూఢిల్లీ : నగల వ్యాపారంతో ముడిపడి ఉన్న రూ.100 కోట్ల పోంజీ స్కీమ్‌లో నటుడు ప్రకాశ్‌రాజ్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణ కోసం సమన్లు పంపింది. కేసు దర్యాప్తులో భాగంగా విచారణకు హాజరుకావాలని ఆయనను ఆదేశించింది. ఈ స్కీమ్‌ను నడుపుతున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న తమిళనాడు లోని తిరుచ్చికి చెందిన ప్రణవ్ జ్యువెలర్స్‌కు ప్రకాశ్‌రాజ్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నారు. పోంజీ స్కీమ్‌లో రూ. 100 కోట్ల అవినీతి జరిగిందనే ఆరోపణ లతో చెన్నైతో సహా తమిళనాడు, పుదుచ్చేరిలోని పలు ప్రాంతాల్లో శాఖలను కలిగి ఉన్న ఆభరణాల గొలుసు శాఖలు, యజమానుల ఇండ్లపై ఈడీ దాడులు చేసింది. ఈ నగల వ్యాపారానికి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న నటుడు ప్రకాశ్‌రాజ్ ఈ విషయంపై ఇంకా ప్రకటన ఇవ్వలేదు.

ప్రణవ్ జ్యువెలర్స్ నిర్వహిస్తున్న దుకాణాలు అక్టోబర్‌లో మూసివేయబడ్డాయి. ఫిర్యాదుల ఆధారంగా తమిళనాడులోని తిరుచ్చిలో జ్యువెలర్స్ యజమాని మదన్‌పై కేసు నమోదైంది. ఈ నెల ప్రారంభంలో యజమాని, అతని భార్యపై లుక్ అవుట్ నోటీసులు కూడా జారీ చేయబడ్డాయి. ప్రణవ్ జ్యువెలర్స్ అధిక రాబడిని అందించే గోల్డ్ ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్ పేరుతో రూ.100 కోట్లు వసూలు చేసిందని రెండ్రోజుల క్రితం ఈడీ ఒక ప్రకటనలో పేర్కొన్నది. రాబడులు కార్యరూపం దాల్చకపోవడమే కాకుండా, ఇన్వెస్ట్ చేసిన మొత్తాన్ని కూడా పెట్టుబడిదారులకు తిరిగి ఇవ్వలేదని కేంద్ర దర్యాప్తు సంస్థ ఆరోపించింది.

పాలస్తీనాది స్వతంత్ర పోరాటం

- సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి

అమరావతి : పాలస్తీనా ప్రజలది దేశం కోసం జరిగే స్వతంత్ర పోరాటమని, దాన్ని ఉగ్రవాద చర్యతో పోల్చడం సరికాదని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి, బివి రాఘవులు తెలిపారు. గురువారం ఉదయం విజయవాడ బాలోత్సవ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావుతో కలిసి వారు మాట్లాడారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ ఏకపక్ష దాడులు జరుపుతోందని, దాన్ని అమెరికాతోపాటు మరికొన్ని దేశాలు సమర్థించడం, రెచ్చగొట్టడం సరైంది కాదని అన్నారు. భారతదేశం తొలి నుండీ పాలస్తీనాకు సంఘీభావంగా నిలిచిందని, ఇప్పుడు ప్రధాని ఇజ్రాయిల్ దాడి చేయడం సరికాదంటున్నారు తప్ప ఆపాలని కోరడం లేదని విమర్శించారు.



గతంలో జర్మనీలో హిట్లర్ ఎలాంటి ఊచకోతకు పాల్పడ్డారో అలాంటి చర్య ఇప్పుడు గాజాలో ఇజ్రాయిల్ చేస్తోందని తెలిపారు. చరిత్రలో అక్కడ పాలస్తీనా మాత్రమే ఉందని, అనంతరం ఇజ్రాయిల్‌ను ఏర్పాటు చేశారని, ఇప్పుడు పాలస్తీనానే లేకుండా చేయాలని చూస్తున్నారని అన్నారు. ఈ ఏడాది జనవరి నుండి అక్టోబరు నెల వరకూ ఇజ్రాయిల్ సాయుధులు 248 మంది పాలస్తీనా ప్రజలను కాల్చి చంపారని, అందులో 40 మంది పిల్లలు కూడా ఉన్నారని, దీన్నెవరూ ప్రశ్నించడం లేదని అన్నారు.

బయో ఎకానమీని ప్రోత్సహిస్తాం

డిసెంబరు 1న జి-20 బాధ్యతలు చేపట్టనున్న బ్రెజిల్

రియో డీ జెనీరో : బయో ఎకానమీని (జీవ ఆర్థిక వ్యవస్థ) ప్రోత్సహించడానికి బ్రెజిల్ చొరవ తీసుకుంటుందని బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డసిల్వా తెలిపారు. అలాగే ఆకలి, అసమానతలు, వాతావరణ మార్పు వంటి సమస్యలను ఎదుర్కొనడానికి వర్కింగ్ గ్రూపులను కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. డిసెంబరు 1వ తేదిన జి-20 అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్ చేపడుతున్న సందర్భంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. నిరుపేదలకు లబ్ధి చేకూరే ఫలితాలు సాధించాలని భావిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం కొనసాగుతున్న బహుళపక్ష చొరవలకు కూడా జి20 మద్దతు వుంటుందని అన్నారు. బుధవారం జి-20 నేతల వీడియో సమావేశం సందర్భంగా లూలా మాట్లాడారు. సుస్థిర అభివృద్ధికి సంబంధించిన మూడు పార్శ్వాలను పునరుద్ధరించడం అవసరమని అన్నారు. అలాగే స్థిరమైన అభివృద్ధి కోసం ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన 2030 ఎజెండాను సత్వరగతిన అమలు చేయడం కూడా అవశ్యమన్నారు. జి-20 అధ్యక్షురాలిగా న్యాయమైన ప్రపంచ నిర్మాణం, సుస్థిరమైన భూగోళమన్నది బ్రెజిల్ లక్ష్యంగా వుందని లూలా ప్రకటించారు. 2025లో వాతావరణ మార్పులపై 30వ ఐక్యరాజ్య సమితి సదస్సును బ్రెజిల్ నిర్వహించనుంది. భూగోళం సుస్థిరతకు, ప్రజల భద్రతకు హామీ కల్పించే బృహత్తరమైన వాతావరణ ఎజెండాను తీసుకురావాలన్నది లక్ష్యంగా వుందని లూలా అన్నారు.

ఆర్థిక అక్రమాలపై ఏపీ సీఎం సహా 41 మందికి హైకోర్టు నోటీసులు

అమరావతి : రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో ఆర్థిక అవకతవ కలకు పాల్పడుతోందని, ఈ అక్రమాలపై సీబీఐతో విచారణ జరపాలని వైసీపీ రెబల్ ఎమ్‌పి రఘురామకృష్ణంరాజు దాఖలు చేసిన పిల్‌పై రాష్ట్ర హైకోర్టు గురువారం విచారణ చేపట్టింది. ఈ కేసులో ఏపీసీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, అధికారులు మొత్తం 41మందికి నోటీసులు జారీ చేసింది. రఘురామ పిటిషన్‌కు విచారణార్హత లేదని ఎజి శ్రీరామ్ వాదించారు. ప్రజాప్రయోజనం లేకుండా వ్యక్తి గత కారణాలతోనే రఘురామ పిటిషన్ వేశారని పేర్కొన్నారు. పిటిషన్ వేయగానే ప్రభుత్వం కొన్ని రికార్డులను ధ్వంసం చేసిందని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం మొత్తం 41 మంది ప్రతివాదులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశిస్తూ విచారణను డిసెంబర్ 14కు వాయిదా వేసింది.

విశాఖలో ఏపీ క్యాంపు కార్యాలయాలు

అమరావతి : విశాఖలో మంత్రులు, ఉన్నతాధికారులు, విభాగాల అధిపతుల క్యాంపు కార్యాలయాల వ్యవహారం కొలిక్కి వచ్చింది. నగరంలో వేర్వేరు చోట్ల భవనాలు కేటాయించారు. వీటిల్లో 2.27 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం అందుబాటులో ఉందని, సొంత భవనాలు అందుబాటులోని లేని సీనియర్ అధికారులకు మిలీనియం టవర్స్‌లోని ఎబి బ్లాకుల్లో కేటాయించాలని, దీనికోసం 1.75 చదరపు అడు గులు స్థలం అందుబాటులో ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు గురువారం రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి 2883 నెంబరుతో ఉత్తర్వులు జారీ చేశారు. 35 శాఖలకు సంబంధించి క్యాంపు కార్యాలయాల అవసరాన్ని పొందుపరిచినా వాటిల్లో 19 శాఖలకు కేటాయింపులు జరపలేదు. 18 శాఖలకు గుర్తిస్తున్నామని, ఒకశాఖకు స్థలం అందుబాటులో లేదని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ పేరుతో విశాఖలో క్యాంపు కార్యాలయాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించి, ముగ్గురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేశారు.

'కాంగ్రెస్‌ను నమ్మితే ఆగమే..'

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్‌ను నమ్మి రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటేస్తే రాష్ట్రం ఆగమాగమవుతుందని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మెన్ కోలేటి దామోదర్ హెచ్చరించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఐదు గ్యారెంటీలను అమలు చేస్తామంటూ ప్రజలను నమ్మించి కర్నాటకలో అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ... అక్కడ వాటిని అమలు చేయలేకపోయిందని విమర్శించారు. ఇప్పుడు తెలంగాణ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న కర్నాటక మంత్రులు, ఆ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఇక్కడి ప్రజానీకాన్ని మభ్యపెట్టటం మానుకోవాలని హితవు పలికారు.

Dr.Reddy's

NOTICE OF LOSS OF SHARE CERTIFICATES

Notice is hereby given that the following Share Certificates issued by the Company are reported to have been lost or misplaced and the registered Shareholders/Claimants thereto have applied to the Company for the issue of duplicate share certificates.

S No.	Folio No.	Name of the Shareholder	Certificate No(s).	No. of Shares	Distinctive Nos. From - To
1	A03010	Ashok Kumar Sharma	109000 - 109001	200**	74198647-74198846

**Shares of Rs.10/- face value

The public is hereby cautioned against dealing in any manner with the above share certificates. Any person(s) who has/have any claim in respect of the said share certificate(s) should lodge claim(s) at the Company's **Regd. Office: 8-2-337, Road No.3, Banjara Hills, Hyderabad - 500 034** within 15 days of publication of this notice after which no claim(s) will be entertained and the Company will proceed to issue duplicate share certificate(s).

Place : Hyderabad
Date : 23-11-2023

For Dr. Reddy's Laboratories Limited
K Randhir Singh
Company Secretary, Compliance Officer and Head - CSR

Dr. REDDY'S LABORATORIES LIMITED
Regd. Office: 8-2-337, Road No.3, Banjara Hills, Hyderabad - 500 034
CIN: L85195TG1984PLC004507, Tel: 91 40 4900 2900; Fax: 91 40 4900 2999
email: shares@drreddys.com; website:www.drreddys.com

SBFC — ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ కార్యాలయం: యూనిట్ నెం.103, 1వ అంతస్తు, సి&బి స్క్వేర్, సంగం కాంప్లెక్స్, సిటిఎస్ నెం.95ఎ, 127, అంధేరి కుర్లా రోడ్, విలేజ్ చాకల, అంధేరి (ఈస్ట్), ముంబయి-400059 ముంబయి-400059 | టెలిఫోన్: +912267875300 |ఫ్యాక్స్: +91 2267875334 | www.SBFC.com | కార్పొరేట్ ఐడెంటిటీ నెంబర్ : U67190MH2008PTC178270

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల వేలం దిగువ పేర్కొన్న బ్రాంచ్ చిరునామా వద్ద 30 నవంబర్, 2023న ఉ.10.30గం.లకు ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్‌చే నిర్వహించబడును. మా వివిధ ఖాతాదారులు వారి బకాయిలను చెల్లించుటలో విఫలం చెందినందున, వారి రుణ ఖాతాలకు చెందిన బంగారు ఆభరణాలు వేయబడును. వేలంకు సంబంధించిన మా నోటీసులు ఈ రుణగ్రహీతలకు సక్రమంగా జారీచేయబడినవి. వివిధ ఖాతాదారుల కొరకు కస్టమర్ ఐడి యొక్క అన్ని లింక్‌చేయబడిన ఖాతాలకు చెందిన వేలంవేయబడు బంగారు ఆభరణాల వివరాలు దిగువ పేర్కొన్న బ్రాంచ్ వివరాలతో కలవు.

హైదరాబాద్ బ్రాంచ్ చిరునామా: ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్, నెం.1-8-160/8, 1వ అంతస్తు, అన్నపూర్ణ హోటల్ ప్రక్కన, మండి లేన్, ప్రెండర్‌ఘస్ట్ రోడ్, సికింద్రాబాద్-500003, తెలంగాణ. సంప్రదించు నెం.040-40077805.

హైదరాబాద్: ,AP00005653,AP00007781,AP00023161,AP00053021,AP00111538,AP00126459,AP00137287,AP00142368,AP00155319,AP00166296,AP00195973,AP00196039,AP00198469,AP00199472,AP00205231,AP00209348,AP00247782,AP00270999,AP00274201,AP00274589,AP00301339,AP00305050,AP00306621,AP00323667,AP00327981,AP00328625,AP00334144,AP00345077,AP00350250,AP00353208,AP00355328,AP00358595,AP00362875,AP00371258,AP00377112,AP00378165,AP00380218,AP00380517,AP00383463,AP00386393,AP00390950,AP00390983,AP00391365,AP00394036,AP00407770,AP00410490,AP00412969,AP00413054,AP00413230,AP00421038,AP00421479,AP00421536,AP00421875,AP00422098,AP00422617,AP00423399,AP00425633,AP00430137,AP00431275,AP00431303,AP00432144,AP00436994,AP00438206,AP00438226,AP00439668,AP00441012,AP00441395,AP00447758,AP00447820,AP00449093,AP00449939,AP00457290,AP00459721,AP00466604,AP00476779,AP00477159,AP00477575,AP00477705,AP00477816,AP00478048,AP00479848,AP00485577,AP00487476,AP00499213,AP00501224,AP00501992,AP00502708,AP00504087,AP00508249,AP00508523,AP00510665,AP00512044,AP00512464,AP00519854,AP00521895,AP00528340,AP00528930,AP00529205,AP00529249,AP00529282,AP00529561,AP00529828,AP00530200,AP00531171,AP00532018,AP00532241,AP00532367,AP00532755,AP00533303,AP00533306,AP00533589,AP00538845,AP00540277,AP00541871,AP00546213,AP00546214,AP00547423,AP00547799,AP00548428,AP00548523,AP00551126,AP00551134

చందానగర్ బ్రాంచ్ చిరునామా: ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నెం.5-1, 1వ అంతస్తు, గాంధీ విగ్రహం లేన్ దగ్గర, చందానగర్-500050

చందానగర్ ,AP00013232,AP00105578,AP00121906,AP00155319,AP00195261,AP00195900,AP00198819,AP00301024,AP00358109,AP00359397,AP00391365,AP00413230,AP00413595,AP00416242,AP00421479,AP00424684,AP00447648,AP00477870,AP00494913,AP00501432,AP00508574,AP00510366,AP00520810,AP00520934,AP00537602,AP00541108,AP00541929,AP00546213,AP00547074,AP00547716,AP00548687,AP00549140,AP00549360,AP00549437,AP00549462,AP00549914,Ap00555771

దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్ చిరునామా: ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్, 16-2-741/15, ప్లాట్ నెం.51, ఆంధ్రాబ్యాంక్ కాలనీ, కోణార్క్ డయాగ్నస్టిక్ సెంటర్ దగ్గర, ఎస్‌బిఐ పైన, మొదటి అంతస్తు, దిల్‌సుఖ్‌నగర్-5000060

దిల్‌సుఖ్‌నగర్ ,AP00034083,AP00106623,AP00269080,AP00302309,AP00302973,AP00312237,AP00313493,AP00335486,AP00335498,AP00339794,AP00392863,AP00398329,AP00398481,AP00413499,AP00417944,AP00418746,AP00430348,AP00431354,AP00443419,AP00447758,AP00448255,AP00459056,AP00459126,AP00468099,AP00514147,AP00521429,AP00521902,AP00539684,AP00540279,AP00545992,AP00548427,AP00559508,AP00566560

కూకట్‌పల్లి బ్రాంచ్ చిరునామా: ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్, ఇ.నెం.5/9 5/12, 3వ ఫేజ్, సత్య కాంప్లెక్స్, 2వ అంతస్తు, మోర్ సూపర్‌మార్కెట్ ఎదురుగా, జెఎన్‌టియు-హైటెక్ సిటీరోడ్, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి-500072

కూకట్‌పల్లి ,AP00027495,AP00078707,AP00137287,AP00201368,AP00210406,AP00245507,AP00260728,AP00338654,AP00339297,AP00341531,AP00356870,AP00363058,AP00369950,AP00421446,AP00421472,AP00423564,AP00431428,AP00445747,AP00447820,AP00493278,AP00495398,AP00498036,AP00522437,AP00546651,AP00551126,AP00555557,AP00557892,AP00566558,AP00571414

సికింద్రాబాద్ బ్రాంచ్ చిరునామా: ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్, ప్లాట్ నెం.1-8-160/8/1, 1వ అంతస్తు, అన్నపూర్ణ హోటల్ ప్రక్కన, పిజి రోడ్, ప్యారడైస్, సికింద్రాబాద్-500003

సికింద్రాబాద్ ,AP00010335,AP00113542,AP00181392,AP00183702,AP00195896,AP00208571,AP00210489,AP00371082,AP00391388,AP00392080,AP00393717,AP00398563,AP00399656,AP00407770,AP00413439,AP00422953,AP00426548,AP00431275,AP00431303,AP00431409,AP00432144,AP00432947,AP00448650,AP00457586,AP00457981,AP00458220,AP00459721,AP00476957,AP00479848,AP00488050,AP00501373,AP00519459,AP00521763,AP00524847,AP00527850,AP00530150,AP00531260,AP00538343,AP00542373,AP00542992,AP00546651,AP00546656,AP00546950,AP00550974,AP00556301,AP00557928,AP00573087

మరిన్ని వివరాల కోసం, దయచేసి ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్ వారిని సంప్రదించండి, సంప్రదించాల్సిన నెంబర్లు: 18001028012
(ఏదేని ముందస్తు నోటీసు లేకుండా వేలం వేయబడు ఖాతా నెంబర్లు మార్చువేయు &/ వేలంను వాయిదావేయు/ రద్దుచేయు అధికారం ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్‌కు ఉంది.)

ఫామ్ నెం. యుఆర్‌సి-2

చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్ గురించి ప్రకటనకు సంబంధించి ఇస్తున్న ప్రకటన (కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374 (బి) మరియు కంపెనీస్ (అథారైజ్డ్ టు రిజిస్టర్) రూల్స్, 2014 యొక్క రూల్ 4(1)ను అనుసరించి)

1) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 366 యొక్క ఉప-సెక్షన్ (2)ను అనుసరించి కంపెనీల చట్టం, 2013 యొక్క చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద సెంట్రల్ రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (సిఆర్‌సి), ఢిల్లీ లేదా రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ ఎట్ హైదరాబాద్ వారికి పరిమిత వాటాలను కలిగినటువంటి భాగస్వామ్య సంస్థ అయినటువంటి టెక్నోకెమ్ కన్‌స్ట్రక్షన్ కెమికల్స్ వారు దరఖాస్తు చేసుకోవాలని భావిస్తున్నారు.
2) కంపెనీ యొక్క ప్రధాన లక్ష్యాలు దిగువ విధంగా ఉన్నవి: తయారీ, వర్తకం, నిర్మాణ రంగం యొక్క కెమికల్స్ యొక్క ఎగుమతి మరియు దిగుమతి, మరియు ఇతర రసాయనాలు తదితరమైన వాటి యొక్క వాణిజ్యం మరియు పైన పేర్కొన్న కార్యకలాపాలకు సంబంధించి సేవలను మరియు పరిష్కారాలను ఏర్పాటు చేయడం.
3) ప్రతిపాదిత డ్రాఫ్ట్ మెమోరాండమ్ మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్‌ను కంపెనీ యొక్క కార్యాలయ చిరునామాలో తనిఖీ చేసుకోవచ్చును. చిరునామా: 301, ప్లాట్ నెం.51, రోడ్ నెం.17, కృష్ణ క్లాసిక్, సర్దార్ పటేల్ నగర్, కూకట్‌పల్లి, మేడ్చల్, తెలంగాణ, ఇండియా.
4) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ఈ దరఖాస్తుకు సంబంధించి అభ్యంతరాలున్న ఎవరైనా వ్యక్తి ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి ఇరవై ఒకటి (21) రోజుల్లోపు సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (సిఆర్‌సి), ప్లాట్ నెం.6,7, 8, సెక్టర్ 5, ఐఎంటి, మానేసర్, గుర్గావ్ జిల్లా (హర్యానా) ఇండియా-పిన్ కోడ్ 122050 చిరునామాకు లిఖిత పూర్వకంగా వారి అభ్యంతరాలను తెలియజేయవచ్చును. దీనితో పాటు కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయంలో ఒక కాపీని అందజేయాలి.

తేది: 24 నవంబర్, 2023

దరఖాస్తుదారు యొక్క పేరు/పేర్లు
అంజన్ కుమార్ మాదాసు
మేనేజింగ్ పార్ట్‌నర్

Canara Bank Syndicate

ఎస్ఎంఇ కూకట్‌పల్లి బ్రాంచ్, హైదరాబాద్
Ph: 040-23436956/23436980
email: cb2427@canarabank.com

స్వాధీనతా ప్రకటన [సెక్షన్ 13(4)] (స్థిరాస్తి కొరకు)

ఏదైతే: 1) క్రింది సంతకందారు **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(చట్టం 54 ఆఫ్ 2002) (ఇకమీదట "చట్టం"గా పేర్కొనబడును) క్రింద మరియు సెక్యూరిటీ [illegible]

సెక్షన్ 13(8) యొక్క నియమాల క్రింద రుణగ్రహీత యొక్క శ్రద్ధను కోరుతున్నారు.

స్థిరాస్తి యొక్కవివరణ: శ్రీమతి జి.లక్ష్మి శారద వారి పేరునగల నిజాంపేట్ గ్రామం, బాచుపల్లి మండలం, మేడ్చల్ మల్కాజిగిరి, తెలంగాణ వద్దగల సర్వే నెం.284 పార్ట్, 605చ.గ.ల విస్తీర్ణపు ఖాళీ స్థలం యొక్క ఎంటిడిటిడి రూపంలో ఇవంటి మొత్తం భాగం. **ప్లాట్ యొక్క సరిహద్దులు:** ఉత్తరం: సర్వే నెం.284పార్ట్‌లోని స్థలం, దక్షిణం: యజమానుల స్థలం, తూర్పు: ఎం కె ఎల్ ప్రసాద్‌కు చెందిన వ్యవసాయ భూమి, పడమర: ఏ.సుధ మరియు ఇతరులకు చెందిన వ్యవసాయ భూమి.

తేది: 20-11-2023, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

LOKESH MACHINES LIMITED
CIN: L29219TG1983PLC004319
Registered Office: B29, EEIE, Stage 2, Balanagar, Hyderabad - 500 037 (TS)
Email: cosecy@lokeshmachines.com | Website: https://www.lokeshmachines.com / Phone: + 040 2307 9310/11/12

లోకేష్ మెషీన్స్ లిమిటెడ్ యొక్క అసాధారణ సర్వసభ్య సమావేశం- తేది:11, నవంబర్,2023న పంపబడిన ఇజిఎం నోటీసు యొక్క సవరణ

ఇందుమూలంగా వాటాదారులకు తెలియజేయునది ఏమనగా కంపెనీ వారు వీడియో కాన్ఫరెన్సింగ్ ("విసి")/ ఇతర దృశ్య శ్రవణ మాధ్యమాలు ("ఓఎవిఎం") ద్వారా **సోమవారం, 04,డిసెంబర్,2023 తేదీన ఉ.గం.11-00 (ఐఎస్‌టి)** వాణిజ్య నిర్వహణలో భాగంగా నిర్వహించనున్న అసాధారణ సర్వసభ్య సమావేశం యొక్క సమాచారానికి సంబంధించిన ఇజిఎం నోటీసు తేది:11, నవంబర్,2023న డిస్పాచ్ చేయబడింది.

సంబంధిత నోటీసులో పేర్కొన్న పలు అంశాలకు సంబంధించి సవరణ/అదనపు సమాచారం జోడించే క్రమంలో దిగువ నోటీసు జారీ చేయబడింది.

1. ప్రత్యేక తీర్మానం నెం.3లో "ఈక్విటీ" పదం ఈ కేటగిరి కింద పేర్కొనబడింది, దీనిలో "సెక్యూరిటీల రకం" పదం/పదాలు "వారంట్స్" చేర్చడం జరిగింది.
2. ఇజిఎం నోటీసులో అనెక్చర్ బి లో పేర్కొన్నట్లుగా "విజయ్ కుమార్ చందక్ హెచ్‌యుఎఫ్" కేటగిరి కింద పేర్కొనబడింది, యుబిఓ ఇన్నోవేటివ్ డీలర్స్ ప్రయివేట్ లిమిటెడ్ వివరాల్లో భాగంగా "విజయ్ కుమార్ చందక్" పదాలను చేర్చడం జరిగింది.
3. ఐటెమ్3లోని పాయింట్ 5 వద్ద ఉన్న వివరణాత్మక స్టేట్‌మెంట్‌ను తొలగించడం జరిగింది.

పైన పేర్కొన్న సవరణ అంశాలు ఇజిఎం నోటీసులో ముఖ్యమైన భాగంగా పేర్కొనబడినవి. వీటిని కంపెనీ యొక్క వాటాదారులకు పంపడం జరిగింది మరియు ఇప్పటి తేదీ నుంచి, ఈ సవరణతో పాటుగా కలుపుకొని ఇజిఎం నోటీసును ఎల్లప్పుడూ చదవాల్సిందిగా కోరడమైనది.

ఈ సవరణకు సంబంధించిన సమాచార కంపెనీ యొక్క వెబ్‌సైట్: https://www.lokeshmachines.com మరియు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్ అనగా https://www.nseindia.com/ మరియు https://ww.bseindia.com/index.html వద్ద లభించును.

ఇజిఎం నోటీసులో పేర్కొన్న మిగతా అంశాల్లో ఎలాంటి మార్పు లేదు, సేవ్ చేయబడింది మరింత సవరణ ద్వారా సప్లిమెంటరీ నోటీసులో పేర్కొన్న అంశాల్లో ఎలాంటి మార్పు లేదని గమనించగలరు.

For Lokesh Machines Limited
సం/-
గుర్‌ప్రీత్ సింగ్
కంపెనీ సెక్రటరీ
A44849

తేది: 23, నవంబర్, 2023
ప్రదేశం: హైదరాబాద్

YES BANK — యస్ బ్యాంక్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీస్ : యస్ బ్యాంక్ లిమిటెడ్, యస్ బ్యాంక్ హౌస్, ఆఫ్ వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, శాంతాక్రజ్ ఈస్ట్ ముంబాయి-400055.

స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) క్రింద) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలంగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువుకోవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **యస్ బ్యాంక్ లిమిటెడ్**, అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నోటీసులో పేర్కొన్న దిగువ తెలిపిన బకాయిలను సదరు నోటీసులు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలు/హామీదారులను కోరుతూ క్రింద తెలిపిన డిమాండ్ నోటీసులను జారీచేసినారు.

ఋణగ్రహీతలు/ హామీదారులు సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ నోటీసుల ద్వారా ఋణగ్రహీతలకు / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్‌లో 9తో చదివే సదరు యాక్టులోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతలకు / హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను దిగువ తెలిపిన విధంగా **యస్ బ్యాంక్ లిమిటెడ్**, వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

మిథిలేష్ కుమార్ తివారి @ మిథిలేష్ తివారి (ఋణగ్రహీత) మరియు శ్రీమతి సంగీత తివారి (సహ-ఋణగ్రహీత)
ఋణ ఖాతా నెం.లు : **Loan Account No. AFH000600806307 (Restructuring of loan no AFH000600561940)**
13(2) సెక్షన్ క్రింద డిమాండ్ నోటీసు తేది : 16.12.2023
బకాయి మొత్తం : (రూ.): తేది.16.12.22 నాటికి రూ.17,18,576/- (అక్షరాలా పదిహేడు లక్షల పద్దెనిమిది వేల ఐదు వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే)
స్వాధీనత తేది : 20.11.2023.
తనఖా ఉంచిన ఆస్తుల వివరములు : తెలంగాణ, జిహెచ్ఎంసి క్రింద ఎల్ పి నగర్ సర్కిల్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, సరూర్‌నగర్ గ్రామం మరియు రెవిన్యూ మండలం, హుడా కాంప్లెక్స్, ఇంటి నెం.11-20-46/303, సర్వే నెం.5 లో మొత్తము 1632 చ॥గు॥లలో 27.78 చ॥గు॥లు లేదా 23.25 చ॥మీ॥ల విస్తీర్ణం గల భూమి వద్ద జనప్రియ రెసిడెన్సీ నందలి మూడవ అంతస్తులో గల నివాస ఫ్లాట్ నెం.303, ప్లింత్ ఏరియా 550 చ॥అ॥లు, 60 చ॥॥ల ఉమ్మడి సర్వీస్ ఏరియా మరియు 50 చ॥అ॥ల బాల్కనీ ఏరియాతో సహా యావత్తు ఆస్తి.
ఫ్లాట్ హద్దులు: ఉత్తరం : మెట్లు మరియు ఓపెన్ టు స్కై దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : ఫ్లాట్ నెం.302.
మొత్తం భూమి హద్దులు: ఉత్తరం : సరిహద్దు గోడ దక్షిణం : 12.0 మీ॥ వెడల్పు రోడ్, తూర్పు: ఫ్లాట్ నెం.45, పడమర : ఫ్లాట్ నెం.47

దయచేసి గమనించండి ఏమనగా ముందు చెప్పబడిన చట్టంలోని అధికరణ 13(8) కింద అమ్మకం లేదా బదిలీ కోసం నిర్ణయించిన తేదీకి ముందుగా ఏ సమయంలోనైనా, మాచే అయిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలుపుకుని మా బకాయిలు చెల్లించిన సందర్భంలో సెక్యూర్డ్ ఆస్తి మాచే అమ్మబడదు లేదా బదిలీ చేయబడదు మరియు ఆ సెక్యూర్డ్ ఆస్తి యొక్క అమ్మకం లేదా బదిలీ కోసం మాచే ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోబడవు.

తేది : 20.11.2023, స్థలం : హైదరాబాద్ — సం/-(అధీకృత అధికారి), YES బ్యాంక్ లిమిటెడ్

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013.
బ్రాంచ్ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54-15/4ఎ/1, 5వ అంతస్తు, అర్కె గ్యాలెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008.

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1) క్రింద)
ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 9(1) యొక్క నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత, లేదా వారి చట్టబద్ధ వారసులు/ ప్రతినిధులు (రుణగ్రహీత)లకు ప్రకటన ఇవ్వడమేమనగా, **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** (టిసిహెచ్‌ఎఫ్‌ఎల్)కు తాకట్టుపెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకోబడినది, అవి దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బాకీపడిన బకాయిల రికవరీ కొరకు **"ఎక్కడ ఉన్నది & అదిఅక్కడ అలాగే" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" 12-12-2023న** విక్రయించబడుతుంది. రిజర్వుధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకంలో ఏవేనివాయిదాలు/నిలిపివేయుటలో ఏవేని గైర్హాజరులో, సదరుసెక్యూర్డ్ అసెట్/ఆస్తిని **ఇ-వేలం ద్వారా సదరు 12-12-2023న మ.2.00గం.లకు** విక్రయించబడుతుంది. బ్రాంచ్ చిరునామా: **టాటాక్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్‌లిమిటెడ్, డోర్ నెం.54-15/4ఎ/1, 5వ అంతస్తు, అర్కె గ్యాలెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008** వద్ద విక్రయించబడుతుంది. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను **11-12-2023న సా.5.00గం.ల** వరకు లేదా ముందుగా టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క అధీకృత అధికారికి దాఖలు చేయబడాలి.

సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి అమ్మకం అనునది **"ఎక్కడ ఉన్నది అది అక్కడ షరతుపై"** జరుపబడుతుంది, సంక్షిప్త వివరాలు దిగువ పేర్కొనబడినవి.

రుణ ఖాతా నెం మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధి/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
9715498 & 9850652	బోయిని బాలయ్య	అగ్రిమెంట్ నెం.9715498 క్రింద రూ.28,44,302/- & అగ్రిమెంట్ నెం.9850652 క్రింద రూ.29,13,923/- సరాసరి మొత్తం రూ.57,58,225/- & 27-08-2018	రూ.1,20,00,000/- (రూపాయలు ఒకకోటి ఇరవై లక్షలు మాత్రమే)	రూ.12,00,000/- (రూపాయలు పన్నెండు లక్షలు మాత్రమే)	లాంఛనప్రాయంగా

స్థిరాస్తి యొక్క వివరణ: టి.ఎన్.జి.ఓస్ కాలనీ, మైలార్‌దేవ్‌పల్లి, జిహెచ్‌ఎంసి లిమిట్స్‌లోపు, రాజేంద్రనగర్ సర్కిల్, హైదరాబాద్ వద్దగల సర్వే నెం.156/ 1/2 యొక్క పార్ట్‌లో 300చ.గ.లు (250.8చ.మీ.లకు సమానమైన) విస్తీర్ణపు ప్లాట్ నం.718 మొత్తం భాగం మరియు సరిహద్దులు దిగువ విధంగా కలవు: **ఉత్తరం:** ప్లాట్ నెం.719, దక్షిణం: ప్లాట్ నెం.717, తూర్పు: ప్లాట్ నెం.711, పడమర: 40' వెడల్పు రోడ్డు.

వేలం వద్ద, సర్వజనులను వ్యక్తిగతంగా వారిబిడ్(లు) దాఖలుచేయవలసిందిగా కోరబడుచున్నవి. రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలకు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 15 రోజుల్లోపు తదుపరి వడ్డీతో పూర్తి బకాయిలను చెల్లించుటకు చివరి అవకాశం ఇవ్వబడుతున్నది, విఫలం చెందితే షెడ్యూలు ప్రకారం స్థిరాస్తి విక్రయించబడును. అధీకృత అధికారికి వడ్డీ& ఖర్చులు (అమ్మకం ఖర్చులతోసహా), పై పేర్కొన్న బకాయి మొత్తాలను చెల్లించినట్లైతే లేదా వేలం తేదీకి ముందు అట్టి సెక్యూర్డ్ డెట్ మొత్తాలను వడ్డీ మరియు ఖర్చులను చెల్లించినట్లు అతని సంతృప్తి మేరకు రుజువును ఇచ్చినట్లైతే ఇ-వేలం నిలిపి వేయబడుతుంది. ఈ అమ్మకంతో సంబంధించి విధులను నిర్వహించుటకు వేరే ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి లేరు, అయితే, నేరుగా లేదానేరుగా కాకుండా స్థిరాస్తి అమ్మకంలో ఏవేని ఆసక్తి ఉన్న హాజరవచ్చును.

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో నిర్దేశించిన నియమాలు మరియు దిగువ తదుపరి షరతుల ప్రాతిపదికన అమ్మకం ఉంటుంది:
గమనిక: ఆస్తుల ఇ-వేలం అనునది 12-12-2023న మ.2.00గం.లు నుండి మ.3.00గం.ల మధ్య ప్రతి 10 నిమిషాల పరిమిత పొడిగింపుతో పోర్టల్: https://bankauctions.in ద్వారా చేపట్టబడును.

నియమ& నిబంధనలు: 1) ఇందు దిగువ షెడ్యూలులో ప్రత్యేకించి సూచించినవి క్రింది సంతకందారు యొక్క సమాచారం మేరకుండి, కాని ఈ ప్రకటనలో ఏవేని లోపాలు, తప్పులకు క్రింది సంతకందారు బాధ్యులు కారు. బిడ్ మొత్తంలో ఏవేని వివాదం ఏర్పడిన సందర్భంలో లేదా బిడ్డరుదారుగా, సెక్యూర్డ్ క్రెడిటర్ నిర్ణయం ప్రాతిపదికన మరొకసారి స్థిరాస్తి వేలం పెట్టబడుతుంది. 2) స్థిరాస్తిని రిజర్వు ధరకు తక్కువకు విక్రయించబడదు. 3) బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/- (పది వేలు మాత్రమే). 4) ఆస్తి కొనుగోలు కొరకు దాఖలుచేయబడిన బిడ్లన్నీ **"టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"** పేరున బ్రాంచ్ చిరునామా వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో పై పేర్కొన్నట్లుగా ధరావత్తు కలిగియుండవలెను. వేలం తరువాత గెలుపొందని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగిఇవ్వి వేయబడుతాయి. ఎన్‌ఇఎఫ్టి/ఆర్‌టిజిఎస్/ఐఎంపిఎస్ ద్వారా ధరావత్తుచెల్లింపుకు దయచేసి అధీకృత అధికారిని సంప్రదించండి. 5) అత్యధిక బిడ్డరుదారును గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటించబడును మరియు బిడ్‌కు చట్టబద్ధంగా అర్హుడైనాడని అతన్ని/ ఆమెను సమకూర్చు బడుతుంది మరియు బిడ్ మొత్తం రిజర్వు ధరకు తక్కువగా లేదని సమకూర్చబడుతుంది. ఇది అధీకృత అధికారి నిర్ణయం మేరకు ఆఫర్ ధర స్పష్టతలేనట్లు భావించబడి రద్దు చేయబడుతుంది. 6) కారణాలకు రికార్డు చేయబడిన, అధీకృత అధికారి నిర్ణయం మేరకు అమ్మకం నిలిపి వేయబడుతుంది/ వాయిదా వేయబడుతుంది. 7) ముందస్తు అనుమతితో స్థిరాస్తి పరిశీలించుట 05-12-2023న ఉ.11.00గం.ల నుండి సా.5.00గం.ల మధ్య చేయవచ్చును. 8) గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించబడిన వ్యక్తి, ప్రకటించబడిన తరువాత వెంటనే 24 గంటల్లోగా అధీకృత అధికారికి కొనుగోలుచేసిన సొమ్ము/బిడ్ మొత్తానికి ఇరువై-ఐదు శాతం డిపాజిట్ చేయవలసి ఉంటుంది మరియు అట్టి డిపాజిట్ చేయుటలో విఫలం చెందినట్లైతే, తాజా వేలం/ ప్రైవేట్ ట్రీటీ ద్వారా అమ్మకం పెట్టుటకు ఆస్తి జప్తుచేయబడుతుంది. 9) పై విధంగా ప్రారంభ డిపాజిట్ చేసిన, కొనుగోలు చేసిన మొత్తాలు యొక్క మిగతా మొత్తాలను ఆస్తి అమ్మకం ఆమోదించబడిన తేదీకి ముందు 15వ రోజున లేదా ముందుగా అధీకృత అధికారికి కొనుగోలుదారుచే చెల్లించవలసి ఉంటుంది లేదా 15వ రోజున ఆదివారం లేదా ఇతర సెలవుదినమైనచో, 15వ రోజున తరువాత మొదటి ఆఫీసు దినమున చెల్లించవలసి ఉంటుంది. 10) పైన పేర్కొన్న కాలవ్యవధిలోగా ఏవేని చెల్లింపులు చేయుటలో డిఫాల్టుచెందిన సందర్భంలో, ఆస్తిని తాజా వేలం/ప్రైవేట్ ట్రీటీ అమ్మకంకు పెట్టబడును. ధరావత్తుతోపాటు డిపాజిట్‌చేసిన మొత్తాలను టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌చే జప్తు చేయబడుతుంది మరియు డిఫాల్టు చెందిన కొనుగోలుదారు ఆస్తికి అన్ని క్లెయింలు పోగొట్టుకుందురు. 11) ఆస్తికి సంబంధించి **టాటాక్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌**కు తెలిసిన ఏవేని రుణభారాల వివరాలు: పై పట్టిక ప్రకారం ఉందును. ఆస్తికి పంపబడిన ఏవేని క్లెయింలను మరియు దీని స్వభావం పైఏవేని ఇతర తెలిసిన వివరాలు & విలువ: పై పట్టిక ప్రకారం ఉందును. ఆస్తిపన్ను, ఎలక్ట్రిసిటీ బకాయిగల చట్టబద్ధమైన బాకీలసహా ఆస్తిపైగల రుణభారాలగురించి ఆసక్తిగల బిడ్డరుదారు స్వంతగా స్వతంత్రంగా విచారణ చేసుకోవాలి. 12) ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణకు విధానం కొరకు లేదా ఏవేని ఇతర వివరాలకు నిర్ణీత బిడ్డరుదారులు వీరిని సంప్రదించవచ్చు: సర్వీస్ ప్రొవైడర్, **మెసర్స్ 4క్లోజర్, బ్లాక్ నెం.605ఎ, 6వ అంతస్తు**, మైత్రివనం కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500038, దీని కోఆర్డినేటర్లు శ్రీ. అరిజిత్ కుమార్ దాస్, మొబైల్ నెం.8142000725, 8142000066, 8142000062. ఇమెయిల్: arijit@bankauctions.in మరియు ఇమెయిల్: info@banka uctions.in లేదా మనిష్ బన్సాల్, ఇమెయిల్ ఐడి:Manish.Bansal@tatacapital.com, అధీకృత అధికారి, మొబైల్ నెం:8588983696, వాట్సాప్ నెంబరు-9999078669 పై దయచేసి మీ ప్రశ్నను పంపండి. 13) అత్యధిక ప్రకటించిన బిడ్ మొత్తంలో అత్యధిక బిడ్డరుదారుచే 1% టిడిఎస్ చెల్లించాలి. అవసరమైన చెల్లింపునుయజమాని/ రుణగ్రహీతల పాన్‌లో అత్యధిక బిడ్డరుచే డిపాజిట్‌చేయాలి మరియు చలాన్ కాపీని మా కంపెనీకి సమర్పించాలి. 14) పై పేర్కొన్న వివరాలకు దయచేసి సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్: http://surl.li/nirgq లో ఇవ్వబడిన దిగువ లింకును పరిశీలించవచ్చును. 15) దయచేసి లింక్: https://www.tatacapital.com/property-disposal.html ను కూడాను దర్శించండి.

దయచేసి గమనించండి: ఈ ఆస్తి యొక్క అమ్మకం/వేలం కొరకు పేర్కొన్న వేలంపార్ట్‌నర్ కాకుండా ఎవరైనా బ్రోకర్/ ఏజెంట్‌ను టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ నియమించలేదు. ఈ విషయంలో అన్ని ప్రశ్నలు & విచారణ కొరకు క్రింది సంతకందారు లేదా అధీకృత అధికారిని మాత్రమే ఆసక్తిగల పార్టీలు సంప్రదించాలి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 24-11-2023

సం/- అధీకృత అధికారి, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

Piramal Capital & Housing Finance — పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో దీవాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్)
నేషనల్ ఆఫీస్: పిసిహెచ్‌ఎఫ్‌ఎల్, వి-వింగ్, 6వ& 8వ అంతస్తు, అనంత్ కనేకర్ మార్గ్, బాంద్రా (ఈస్ట్), ముంబయి-400051. బ్రాంచ్ కార్యాలయం: డోర్ నెం.7-1-615, 616& 617/ఎ, ఇంపీరియల్ టవర్స్, 4వ అంతస్తు, యూనిట్స్: 1,2&8, అమీర్‌పేట్ మెయిన్ రోడ్డు, హైదరాబాద్-500016,తెలంగాణ.

అనుబంధం-4 స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) ప్రకారం)

ఏదైతే, క్రింది సంతకందారులు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3 తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు దీవాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్)**, దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం: **"యూనిట్ నెం.601, 6వ అంతస్తు, అమిటి బిల్డింగ్, అగస్త్యా కార్పొరేట్ పార్క్, కమాని జంక్షన్,ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబయి-400070 మరియు బ్రాంచ్ కార్యాలయం: డోర్ నెం.7-1-615, 616&617/ఎ, ఇంపీరియల్స్ టవర్స్, 4వ అంతస్తు, యూనిట్స్:1,2&8, అమీర్‌పేట్ మెయిన్ రోడ్డు, హైదరాబాద్-500016,తెలంగాణ** యొక్క అధీకృత అధికారిగా సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోపు నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించమని కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ చట్టం, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం దిగువ రుణగ్రహీత/హామీదారులకు/తనఖాపెట్టినవారికి అధీకృత అధికారి డిమాండ్ నోటీసులు జారీ చేయడమైనది. రుణగ్రహీత/హామీదారులు/తనఖాపెట్టినవారు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా ఇందుమూలంగా రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాపెట్టినవారికి మరియు సాధారణ ప్రజలకు ప్రకటన ఇవ్వడమేమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్స్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటు క్రింది సంతకందారులు దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనపరుచుకోవడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుటకు అందుబాటులో ఉన్న సమయాన్ని బట్టి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ 8 నిబంధనలకు రుణగ్రహీత యొక్క దృష్టిని ఆహ్వానించబడుతుంది. ప్రత్యేకించి రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాపెట్టినవారు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో లావాదేవీలు జరుపదలచినవారు **పిసిహెచ్‌ఎఫ్‌ఎల్** వారికి దిగువ పేర్కొన్న మొత్తాలు మరియు దానిపై వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటాయని తెలుపడమైనది.

సర్ఫేసి యాక్ట్,2002లోని సెక్షన్ 13(8)లోని నిబంధనల ప్రకారం దిగువ చూపబడింది:

"ఒకవేళ సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా బకాయిలను రాబట్టుకునే క్రమంలో అయ్యే ఖర్చులు, వ్యయాలు మరియు కాస్ట్లు సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా ఈ నోటీసు ప్రకటన తేదీ కంటే ముందుగా జరిగినట్లయితే లేదా కొటేషన్లను ఆహ్వానించడం లేదా ప్రజల నుంచి టెండర్లు ఆహ్వానించడం లేదా ప్రయివేట్ ఒప్పందం ద్వారా లీజ్ ద్వారా బదిలీ, అసైన్‌మెంట్ లేదా సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా అసైన్‌మెంట్ జరిగినట్లయితే దిగువ నిబంధనలు పాటించాల్సి ఉంటుంది."
1) లీజు ద్వారా సెక్యూర్డ్ అస్తులను బదిలీ చేయకూడదు, అసైన్‌మెంట్ లేదా సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా విక్రయించరాదు మరియు
2) ఒకవేళ, సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా ఏదైనా విధానం ద్వారా లీజు రూపంలో బదిలీ చేసినట్లయితే లేదా అసైన్‌మెంట్ లేదా ఆ మొత్తాన్ని చెల్లించే ముందుగా ఆస్తుల విక్రయం ఉన్నట్లయితే ఈ యొక్క సబ్-సెక్షన్ ద్వారా, అలాంటి సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా ఇకపై ఎలాంటి స్టెప్స్ తీసుకోవడానికి వీల్లేదు. ఈక్రమంలో లీజు రూపంలో బదిలీ చేయడం లేదా అసైన్‌మెంట్ లేదా అలాంటి సెక్యూర్డ్ ఆస్తులను విక్రయించడం వంటి పనులను చేపట్టకూడదు."

క్ర. సం	రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు	సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనతా తేది
1	గోదావరి పాలిమర్స్ ప్రయివేట్ లిమిటెడ్, నివాస చిరునామా: ప్లాట్ నెం.153 ఎస్ఎ సిఐఎఫ్ ఫేజ్-2, సిఐఎఫ్ ఫేజ్-2, ఐడిఏ చర్లపల్లి, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500051, గోదావరి పాలిమర్స్ ప్రయివేట్ లిమిటెడ్, కార్యాలయం చిరునామా: ప్లాట్ నెం.153 ఎస్ఎ సిఐఎఫ్ ఫేజ్-2, సిఐఎఫ్ ఫేజ్-2, ఐడిఏ చర్లపల్లి, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500051, వెంకటేశ్వర రావు చీకోటి,ప్లాట్ నెం.153 ఎస్ఎ సిఐఎఫ్ ఫేజ్-2, సిఐఎఫ్ ఫేజ్-2, ఐడిఏ చర్లపల్లి, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500051, బ్రాంచ్ పేరు: హైదరాబాద్-హిమాయత్ నగర్ APP ID & Uni Code:- 01804809 & 00700011319	యం-మెషీన్ పేరు: 1) డబ్ల్యుహెచ్‌డి 45 స్పీడ్ 90 కెడబ్ల్యు/ ఎస్ఎం 160. 2) పెర్కిన్ ఎల్మర్ డిఫరెన్షియల్ స్కానింగ్ క్యాలరీమీటర్. 3) హైటెన్ మేక్ సర్వో కంట్రోల్డ్ ఇంజెక్షన్ మోల్డింగ్ మెషీన్స్. 4) ఐఇఎన్-డిఆర్‌పి జైనర్ మానుఫ్యాక్చరింగ్ మెషిన్, టేక్ ఆఫ్ మ్యానుఫ్యాక్చరింగ్ మెషీన్ & ఎండ్ క్యాప్ మ్యానుఫ్యాక్చరింగ్ మెషీన్. 5) యాడో-సెమీ హాట్ రన్నర్ విత్ 4 డ్రాప్ హాట్. 6) జిఐఎస్ మేక&-గ్రూవింగ్ మెషీన్ 7)4 క్యావిటీస్, హాట్ మ్యానిఫోల్డ్, 4 క్యావిటీస్, మ్యానిఫోల్డ్ హాట్‌తో & 2 క్యావిటీస్‌తో, కోల్డ్ రన్నర్ తో పాటుగా సైడ్ గేట్. 8) హాట్ ఎయిర్ డ్రయర్, హాపర్ లోడర్& కలర్‌ఫీడ్ డోజర్ 9) ఎయిరోమెక్ ఆన్‌లైన్ లేసర్ మార్కెటింగ్ మెషీన్.	27-03-2023 & రూ.5,17,655/- (రూపాయలు ఐదు లక్షల పదిహేడు వేల ఆరు వందల యాభై ఐదు మాత్రమే)	18-11-2023
2	మొహమ్మద్ వసీవుద్దీన్, ప్లాట్ నెం.374/పి, సర్వే నెం.51/పి నుంచి 59/పి, సింధువనం, హరిదాస్‌పల్లి గ్రామం, అహ్మదిగూడ గ్రామ పంచాయతీ, కీసర మండలం, ఎంఎం జిల్లా, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-501301. మొహమ్మద్ వసీవుద్దీన్, 8-13-139/9/188 బి, కింగ్స్ కాలనీ,శాస్త్రిపురం నగర్, హైదరాబాద్, తెలంగాణ-500077. మొహమ్మద్ వసీవుద్దీన్, 5-6-966/1002, అఘాపుర, దారుస్సలాం, హైదరాబాద్, తెలంగాణ-500001, ఫాతిమా బేగం, 8-13-139/9/188 బి, కింగ్స్ కాలనీ, శాస్త్రిపురం నగర్, హైదరాబాద్, తెలంగాణ-500077. బ్రాంచ్ పేరు: హైదరాబాద్- కూకట్‌పల్లి APP ID & Uni Code:- 01871813 & 08500007738	ప్లాట్ నెం.374/పి, సర్వే నెం.51/పి నుండి 59/పి, సింధువనం, హరిదాస్ పల్లి గ్రామం, అహ్మదిగూడ గ్రామ పంచాయతీ, కీసర మండలం, ఎంఎం జిల్లా, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-501301. ఉత్తరం: ప్లాట్ నెం.373, దక్షిణం: ప్లాట్ నెం.374/పార్ట్, తూర్పు: 60 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.374/పార్ట్	27-12-2022 & రూ.1,91,256/- (రూపాయలు ఒక లక్ష తొంభై ఒకటి వేల రెండు వందల యాభై ఆరు మాత్రమే)	20-11-2023
3	నాగరాజు కోమటి, 504, 5వ అంతస్తు, శ్రీనివాస నిలయం, సర్వే నెం.77/ఎ, 78/ఎ, పిర్జాదిగూడ గ్రామం& జిపి, ఘట్‌కేసర్ మండలం, రంగారెడ్డి జిల్లా, రంగారెడ్డి, తెలంగాణ-501301. నాగరాజు కోమటి, ఇంటి నెం.3-11-58, గోఖలే నగర్, రామాంతపూర్, ఉప్పల్, హోమియోపతి హాస్పిటల్ ఎదురుగా, హైదరాబాద్, తెలంగాణ-500013. నాగరాజు కోమటి, మైసమ్మగూడ, దూలపల్లి, కొంపల్లి, నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ ఎదురుగా, హైదరాబాద్, తెలంగాణ-500027. శైలజ కోమటి, ఇంటి నెం.3-11-58, గోఖలే నగర్, రామాంతపూర్, ఉప్పల్, హోమియోపతి హాస్పిటల్ ఎదురుగా, హైదరాబాద్, తెలంగాణ-500013. బ్రాంచ్ పేరు: హైదరాబాద్- హిమాయత్ నగర్ APP ID & Uni Code:- 01358080 & 00700009741	504, 5వ అంతస్తు, శ్రీనివాస నిలయం, సర్వే నెం.77/ఎ, 78/ఎ, పిర్జాదిగూడ గ్రామం& జిపి, ఘట్‌కేసర్ మండలం, రంగారెడ్డి జిల్లా, రంగారెడ్డి, తెలంగాణ-501301. ఉత్తరం: ఫ్లాట్ నెం.505, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై	27-12-2022 & రూ.12,99,975/- (రూపాయలు పన్నెండు లక్షల తొంభై తొమ్మిది వేల తొమ్మిది వందల డెబ్బై ఐదు మాత్రమే)	21-11-2023
4	శ్రీనివాస్ సమ్మెట, 003, గ్రౌండ్ ఫ్లోర్, మణికంఠ క్లస్టర్, తిరుమలనగర్, హౌసింగ్ కాలనీ, ప్లాట్ నెం.149, మీర్‌పేట్ గ్రామం, జిహెచ్‌ఎంసి కాప్రా, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-500097. శ్రీనివాస్ సమ్మెట, ఇంటి నెం.12-10-416/8/బి/ఎ/1, నామాలగుండు, సితాఫల్‌మండీ, రామాలయం, సికింద్రాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-500061, శ్రీనివాస్ సమ్మెట, క్వీన్స్ ప్లాజా, 4వ అంతస్తు, బేగంపేట్, ఎన్‌టీఆర్ విగ్రహం దగ్గర, హైదరాబాద్, తెలంగాణ-500016. అన్నపూర్ణ సమ్మెట, ఇంటి నెం.12-10-416/8/బి/ఎ/1, నామాలగుండు, సితాఫల్‌మండీ, రామాలయం, సికింద్రాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-500061,బ్రాంచ్ పేరు: హైదరాబాద్- హిమాయత్ నగర్ APP ID & Uni Code:- 01570454 & 12600003690	003, గ్రౌండ్ ఫ్లోర్, మణికంఠ క్లస్టర్, తిరుమలనగర్, హౌసింగ్ కాలనీ, ప్లాట్ నెం.149, మీర్‌పేట్ గ్రామం, జిహెచ్‌ఎంసి కాప్రా, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-500097. ఉత్తరం: పార్కింగ్, దక్షిణం: కాంపౌండ్ వాల్, తూర్పు: కాంపౌండ్ వాల్, పడమర: మెట్లు	27-03-2023 & రూ.4,86,977/- (రూపాయలు నాలుగు లక్షల ఎనభై ఆరు వేల తొమ్మిది వందల డెబ్బై ఏడు మాత్రమే)	21-11-2023

తేది:23-11-2023
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి, పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్





రాజస్థాన్‌లో సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ పలు సభల్లో ఏచూరి ప్రసంగించారు

ఎర్రకోటలో పేమారామ్‌కు జేజేలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సికార్ జిల్లాలోని ధోడ్ అసెంబ్లీ నియోజకవర్గంలో పవర్ ప్లాంట్ నిర్మాణం ప్రధాన ఎన్నికల అంశం. బయో-వ్యర్థాల నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేసే లక్ష్యంతో పవర్ ప్లాంట్‌కు ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) నిధులు సమకూరుస్తుంది. ఇది పెద్ద ఎత్తున పర్యావరణ [illegible], పంట విధ్వంసానికి దారి తీస్తుందని ధోడ్‌లో ఆందోళనలు చేస్తున్నారు. గత మూడు నెలలుగా మాజీ ఎమ్మెల్యే, సీపీఐ(ఎం) నేత పేమారామ్ ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగుతోంది. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి, ధోడ్ మాజీ ఎమ్మెల్యే అమ్రారామ్ కూడా ఆందోళనలో ముందున్నారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రతో పవర్ ప్లాంట్ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. పేమారామ్‌ను ధోడ్‌కు రక్షకుడిగా స్థానికులు కొనియాడారు. రిజర్వ్‌డ్ నియోజకవర్గమైన ధోడ్‌లో సీపీఐ(ఎం) అభ్యర్థిగా పేమారామ్ బరిలో నిలిచారు. సీపీఐ(ఎం) వరుసగా నాలుగుసార్లు గెలిచిన నియోజకవర్గం ధోడ్. అమ్రారామ్ మూడుసార్లు గెలిచారు. 2008లో రిజర్వ్‌డ్ నియోజకవర్గంగా మారిన తర్వాత ధోడ్ ప్రజలు పేమారామ్‌ను ఎన్నుకున్నారు. 2013, 2018లో పేమారామ్ రెండో స్థానంలో నిలిచారు. 2013లో బీజేపీ గెలిచింది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. పేమారామ్‌పై ధోడ్ ప్రజలకు ఉన్న ప్రేమ ఎన్నికల ర్యాలీలో కూడా ప్రతిబింబించింది. ట్రాక్టర్లు, ఇతర వాహనాల్లో వేలాదిగా ర్యాలీగా తరలివచ్చారు. రాజస్థానీ సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు మైదానాన్ని ఎర్రని సముద్రంగా మార్చారు. గంటల తరబడి ఎండలో నేలపైనే కూర్చుని నేతల మాటలు విన్నారు.

ప్రసంగించిన వాళ్లంతా బీజేపీపై విరుచుకుపడ్డారు. అశోక్ గెహ్లాట్ హయాంలో జరిగిన అభివృద్ధి లోపాన్ని, అవినీతిని ఎత్తిచూపారు.

2013లో గెలుపొందిన గోర్ధన్ వర్మ బీజేపీ అభ్యర్థి, వరుసగా మూడో బరిలోకి దిగారు. కాంగ్రెస్‌కు చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే పర్సరామ్ మొరాడియా కు ఈసారి టిక్కెట్ దక్కలేదు. అతని కుమారుడు మహేశ్ మొరాడియా కూడా టిక్కెట్ ఇవ్వలేదు. ఉపాధ్యాయుడిగా పనిచేసిన జగదీష్ ధనోడియా కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగారు. సరైన అభ్యర్థి దొరకకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన ధనోడియాను కాంగ్రెస్ తన అభ్యర్థిగా చేసింది. రాజకీయాలకు కొత్త అయిన ధనోడియా స్థానికుడు కాదు. తనకు, తన కుమారుడికి టిక్కెట్టు కోల్పోయిన సిట్టింగ్ ఎమ్మెల్యే కాంగ్రెస్‌తో విభేదిస్తున్నారు. హనుమాన్ బేనివాల్ ఆర్ఎల్‌పి అభ్యర్థిగా ఆయన కుమారుడు మహేశ్ మొరాడియా బరిలో ఉన్నారు. కాంగ్రెస్ బలహీనపడటంతో నియోజక వర్గంలో దాదాపు ఇరవై వేల మంది మైనార్టీలు పూర్తిగా పేమారామ్ వెంటే ఉన్నారని సీపీఎం నేతలు అన్నారు. పర్యావరణాన్ని దెబ్బతీసే పవర్ ప్లాంట్‌కు వ్యతిరేకంగా పోరాటంలో పేమారామ్ నాయకత్వాన్ని ఆయనకు సానుకూల అంశంగా ఉంది.

ధోడ్‌లో సత్తా చాటుతాం : పేమారామ్



ధోడ్ నియోజకవర్గాన్ని తిరిగి సీపీఐ(ఎం) కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉందని అభ్యర్థి పేమారామ్ తెలిపారు. "గత రెండు ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలు పరీక్ష పెట్టారు. ఫలితంగా నిరాశే ఎదురైంది. సిట్టింగ్ ఎమ్మెల్యేకు సీటు కూడా ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ఉంది" అని తెలిపారు. "ధోడ్ సీపీఐ(ఎం)కి బలమైన నియోజకవర్గం. బూత్ కమిటీలన్నీ ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా ఉన్నాయి. ర్యాలీలో భారీ ప్రజాదరణ చురగొనడం కూడా మంచి అంశం. పర్యావరణాన్ని దెబ్బతీసే పవర్ ప్లాంట్‌కు వ్యతిరేకంగా పోరాడింది సీపీఐ(ఎం) మాత్రమే. కాంగ్రెస్, బీజేపీలు పాల్గొలేదు. ఈ విషయాలన్నీ ఓటర్లకు బాగా తెలుసు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ నుంచి ఎక్కువ మంది కార్యకర్తలు సీపీఐ(ఎం)లోకి వస్తున్నారు" అని పేమారామ్ అన్నారు.



రాజస్థాన్‌లో పోటీ చేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థులు



ఓపీఎస్‌పైనే గెహ్లాట్ ఆశలు

రాజస్థాన్ ఎన్నికల్లో ప్రభావం చూపనుందా..!

జైపూర్ : రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ తేదీ సమీపిస్తోంది. రాష్ట్రంలో 25న పోలింగ్ జరగనుంది. కాంగ్రెస్ పార్టీ తన ఏడు ఎన్నికల హామీలలో 'పాత పెన్షన్ స్కీమ్(ఓపీఎస్)కి లీగల్ గ్యారెంటీ' హోదాను ఇచ్చి దాన్ని మొదటి స్థానంలో ఉంచింది. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, స్టార్ క్యాంపెయినర్ ప్రియాంక గాంధీ తన ర్యాలీల్లో 'ఓపీఎస్' అంశాన్ని బలంగా లేవనెత్తారు. ప్రస్తుత ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ రాజస్థాన్ ఎన్నికలలో 'పాత పెన్షన్' గురించి చాలా నమ్మకంగా ఉన్నారు. ఇప్పుడు ఓపీఎస్‌కు లీగల్ స్టేటస్ ఇప్పిస్తానని పాచిక విసిరారు. అయితే ఆయన ఎత్తుగడలో రాజకీయ చిక్కులుండొచ్చనే వాదనలు వినిపిస్తున్నాయి. ఎన్‌పీఎస్‌కు సంబంధించిన డబ్బు కేంద్రం వద్ద జమై ఉంది. ఆ డబ్బు ఉద్యోగులదే అయినా కేంద్రం అనుమతి లేకుండా రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయడం సాధ్యం కాదు. కాంగ్రెస్ ఎన్నికల హామీలో చేర్చిన ఓపీఎస్‌కు రాష్ట్రంలో చట్టబద్ధత లభించినా.. మరే ఇతర పార్టీ ప్రభుత్వమైనా ఆ చట్టాన్ని రద్దు చేయదన్న గ్యారెంటీ లేదు. అలాంటి పరిస్థితిలో, చట్టపరమైన స్థితికి పెద్ద ప్రాముఖ్యత ఉండదు.

చట్టపరమైన హోదా అంటే ట్రస్ట్

ఇది నమ్మకానికి సంబంధించిన విషయం. రాజస్థాన్ ప్రభుత్వం ఓపీఎస్‌ని కేవలం ఎన్నికల హామీకి పరిమితం చేయలేదని, దానికి చట్టబద్ధమైన హోదాను కూడా కల్పిస్తుందని ఉద్యోగులకు హామీ ఇస్తోంది. ఇప్పుడు ఈ హోదా ఒక్క రాష్ట్రంలో మాత్రమే ఉంది. మరి కొన్ని ఇతర రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు కూడా ఈ హోదాను ఉపసంహరించుకునే అవకాశం ఉంది. చట్టాన్ని మార్చవచ్చు. ఇక్కడ చూడాల్సిన విషయం ఏంటంటే.. ప్రస్తుత రాజస్థాన్ ప్రభుత్వం ఓపీఎస్‌ను అమలు చేసింది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా చట్టబద్ధమైన హోదా ఇస్తామని ఎన్నికల హామీలో పేర్కొంది. మరోవైపు బీజేపీ మ్యానిఫెస్టోలో 'ఓపీఎస్' ప్రస్తావన లేదు. ఎన్‌పీఎస్‌లో ఉద్యోగులు జమ చేసిన డబ్బు భారత ప్రభుత్వ ఆధీనంలో ఉందనేది కూడా నిజం. 'పెన్షన్ ఫండ్ అండ్ రెగ్యులేటరీ అథారిటీ' (పీఎఫ్ఆర్‌డీఏ)లో డిపాజిట్ చేసిన డబ్బును కేంద్రం అనుమతి లేకుండా రాష్ట్రాలకు ఇవ్వలేమంటూ.. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే తోసిపుచ్చింది.

ఆల్ రాజస్థాన్ స్టేట్ ఎంప్లాయీస్ జాయింట్ ఫెడరేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ తేజ్ సింగ్ రాథోడ్

షాకింగ్ ఫలితాలు రావచ్చు

తేజ్ సింగ్ రాథోడ్ ప్రకారం.. ఈ విషయంలో భారత ప్రభుత్వం సహకార వైఖరిని అవలంబించాలి. కేంద్ర ప్రభుత్వం ఎన్‌పీఎస్‌ని అమలు చేసినప్పుడు, అంతకు ముందు ఉద్యోగులను అడగలేదు. ఇప్పుడు ప్రభుత్వం ఉద్యోగులకు ఓపీఎస్, ఎన్‌పీఎస్‌ల ఎంపికను ఇవ్వాలి. ఉద్యోగులు తమకు ఓపీఎస్ పునఃస్థాపన కావాలా లేదా ఎన్‌పీఎస్‌లో ఉండాలా అనేది స్వయంగా నిర్ణయించుకోవాలి. అలాగే పీఎఫ్ఆర్‌డీఏ నిబంధనలను మార్చాలి. రాజస్థాన్ ఎన్నికల్లో ఓపీఎస్ ప్రభావం కనిపించనుంది. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు షాకింగ్‌గా ఉంటాయని నేషనల్ మూవ్‌మెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (ఎన్ఎంఓపీఎస్) జాతీయ అధ్యక్షుడు విజయ్ కుమార్ బంధు అన్నారు. ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో ప్రభుత్వ ఉద్యోగుల ఓట్లు అధికార సమీకరణాన్ని చెడగొట్టడానికి సరిపోతాయనే చర్చ నడుస్తోంది. రాజస్థాన్‌లోని ప్రభుత్వ ఉద్యోగులు ఓపీఎస్‌కు పూర్తి మద్దతుగా ఓటు వేస్తే, ఎన్నికల ఫలితాలు షాకింగ్‌గా మారవచ్చు. రాజస్థాన్‌లో తొమ్మిది నుంచి పది లక్షల మంది పనిచేస్తున్న/రిటైర్డ్ ఉద్యోగులు ఉన్నారు. వీరికి కుటుంబాలు కూడా ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో అధికార సమీకరణం చేయడానికి ఈ సంఖ్య సరిపోతుందని గెహ్లాట్ వర్గీయులు బల్లగుద్ది మరీ చెబుతున్నారు.

మోడీపై వివాదస్పద వ్యాఖ్యలు

రాహుల్‌గాంధీకి ఈసీ నోటీసులు



న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఉద్దేశిస్తూ 'జేబు దొంగ', 'అపశకుని' వంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీకి భారత ఎన్నికల కమిషన్ గురువారం నోటీసులు జారీ చేసింది. ప్రధానమంత్రి మోడీపై వ్యాఖ్యలు చేసినందుకు కమిషన్ ఎందుకు చర్యలు తీసుకోకూడదో ఈ నెల 25 సాయంత్రం 6 గంటల్లోపు వివరణ ఇవ్వాలని రాహుల్‌ను ఈసీ ఆదేశించింది. ఇటీవల రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రాహుల్‌గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజల ధనాన్ని జేబుదొంగ మాదిరిగా ప్రధాని మోడీ లూటీ చేస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆస్ట్రేలియాతో జరిగిన ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌కు మోడీ హాజరుకావడంతోనే భారత్ ఓడిపోయిందని, మోడీ ఒక 'అపశకుని' అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై బుధవారం కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవ్య నేతృత్వంలోని బీజేపీ ప్రతినిధి బృందం ఇసికి ఫిర్యాదు చేసింది. ప్రధానమంత్రిని జేబుదొంగతో పోల్చడం, 'అపశకుని' అనే ఉపయోగించడం జాతీయ రాజకీయ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడికి తగదని బీజేపీ బృందం ఆరోపించింది. రాహుల్ వ్యాఖ్యలు ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించడమేనని పేర్కొంది. రాహుల్‌పై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరింది. కాగా, వార్తా పత్రికల్లో మభ్యపెట్టే రాజకీయ ప్రకటనలు జారీ చేస్తున్నారనే ఆరోపణలపై రాజస్థాన్ పీసీసీ అధ్యక్షులు గోవింద్ సింగ్ దోతస్రాకు బుధవారం ఈసీ నోటీసులు జారీ చేసింది. ప్రధాని మోడీపై ఆరోపణల విషయంలో గతవారంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రాకు కూడా ఈసీ నోటీసులు జారీ చేసింది.

లోక్‌సభ నిబంధనల్లో మార్పులు

వ్యక్తిగత సహాయకులు, కార్యదర్శులకు ఎంపీ ఐడీ బంద్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



లోక్‌సభ నిబంధనల్లో మార్పులు చేశారు. ఇకనుంచి ఎంపీల వ్యక్తిగత సహాయకులు, కార్యదర్శులు.. డిజిటల్ సంసద్ పోర్టల్, యాప్‌ను యాక్సెస్ చేయడానికి వీలుండదు. సభలో ప్రశ్నలకు సమాధానం ఇచ్చేవరకు ఎంపీలు అడిగిన ప్రశ్నల తాలూకూ సమాధానాలు బయటకు రాకూడదని లోక్‌సభ ఈ మేరకు పేర్కొంది. పార్లమెంట్‌లో ప్రశ్నలు అడిగేందుకు డబ్బులు తీసుకున్నారన్న ఆరోపణ, ఓ వ్యాపారవేత్తకు లోక్‌సభ వెబ్‌సైట్ లాగిన్ యాక్సెస్ ఇవ్వడంపైనా తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రాపై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. ఈ వ్యవహారంతో లోక్‌సభ పై మార్పులను చేసింది. మహువా మొయిత్రా తన అధికారిక ఈమెయిల్ పాస్‌వర్డ్‌ను బయటివ్యక్తులకు షేర్ చేయడం నేరపూరితమైనదని ఎథిక్స్ కమిటీ తన నివేదికలో పేర్కొన్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ లాగిన్ వివరాలు ఇచ్చినట్టు మొయిత్రానే స్వయంగా అంగీకరించారు. అయితే తాను పార్లమెంట్‌లో అడగాల్సిన ప్రశ్నలు టైప్ చేయడానికి మాత్రమే ఆ వివరాలు ఇచ్చాననీ, ఓటీపీ తనకే వస్తుందని తెలిపారు. తాను నిబంధనలకు అనుగుణంగానే వ్యవహరించానంటూ విమర్శలను తోసిపుచ్చారు.

ఇదిలా ఉంటే.. ఈ మార్పుల నేపథ్యంలో బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే ట్విటర్ వేదికగా స్పందించారు. 'లోక్‌సభ నిబంధనల ప్రకారం.. గోప్యత అంటే ఆ సమాచారం ఎంపీకి మాత్రమే పరిమితం కావాలి. ఎంపీ ప్రశ్న అడిగినప్పుడు.. పార్లమెంట్ ప్రారంభం కావడానికి గంట ముందే వారికి సమాధానం వస్తుంది. ఈ సమాధానాలు స్టాక్ మార్కెట్, సంస్థలు, జాతీయ భద్రతపై ప్రభావం చూపుతాయి' అంటూ తన ట్వీట్‌లో మొహువాపై విమర్శలు చేశారు.



విద్యార్థి ఉద్యమ కెరటం 'ఎస్ఎఫ్ఐ'

విద్యార్థుల సంక్షేమం, విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడే సంఘం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ). సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, అధికారులు, అమాత్యులకు వినతిపత్రాలు సమర్పించడం వరకే పరిమితం కాకుండా సమరశీల పోరాటాలు నిర్వహించడంలోనూ ముందున్నది. సర్కారు బడులు, సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో మెరుగైన వసతులు కల్పించాలని అనేక ఉద్యమాలను నిర్మించింది. విద్యార్థుల సమస్యలపై ఉద్యమ కెరటంగా ఎస్ఎఫ్ఐ గుర్తింపు పొందింది. వామపక్ష విద్యార్థి సంఘాలతో కలిసి ఐక్యఉద్యమాలను చేపట్టడంలోనూ ముందు నిలిచి ప్రత్యేకతను సంపాదించుకుంది. పెరుగుతున్న ధరలకనుగుణంగా మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలను పెంచాలంటూ అవిశ్రాంతంగా పోరాడింది. విద్యార్థులను సమీకరించి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు వివిధ రూపాల్లో ఉద్యమాలు నిర్మించింది. ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చి మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలను పెంచడానికి అంగీకరించింది. అధికారులు ప్రతిపాదనలు రూపొందించి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమోదానికి పంపించారు. ఇక ఉత్తర్వులు విడుదలవుతాయని విద్యార్థులందరూ ఆశించారు. కానీ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. దీంతో మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రతిపాదన తాత్కాలికంగా నిలిచిపోయింది. వచ్చేనెలలో కొత్తగా ఏర్పడే ప్రభుత్వంలో ఆచరణకు రావాల్సి ఉంది.

మెస్, కాస్మోటిక్ చార్జీల పెంపు కోసం అవిశ్రాంత పోరాటం

ఫీజు బకాయిలు విడుదల చేయాలంటూ ప్రభుత్వంపై ఒత్తిడి

సర్కారు బడులు, సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో వసతుల కోసం ఉద్యమం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

2014 తర్వాత సంక్షేమ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు మెస్‌చార్జీలు తక్కువగా ఉండేవి. దొడ్డుబియ్యంతో అన్నం పెట్టే పరిస్థితి ఉన్నది. మెస్‌చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని 2014 నుంచి 2019 వరకు ఎస్ఎఫ్ఐ నిరంతర ఉద్యమాలు చేసింది. సైకిల్‌యాత్రలు, పాదయాత్రలు, అధ్యయన యాత్రలను నిర్వహించింది. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు వేలాది మంది విద్యార్థులతో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టింది. 2015లో సన్నబియ్యం పథకాన్ని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారు. ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగానే 2016లో మెస్‌చార్జీలను పెంచారు. 1 నుంచి 5 తరగతి విద్యార్థులకు రూ.32 నుంచి రూ.48కి, 6 నుంచి 8వ తరగతి విద్యార్థులకు రూ.43 నుంచి రూ.59కి, 9 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రూ.48 నుంచి రూ.61కి మెస్‌చార్జీలు పెరిగాయి. అయితే ధరలకనుగుణంగా పెంచాలని కోరుతూ మళ్లీ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు జరిగాయి. చలో కలెక్టరేట్ల కార్యక్రమాన్ని నిర్వహించింది. ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి 30 శాతం మెస చార్జీలను పెంచుతున్నట్టు ప్రకటించింది. కానీ ఇంత వరకు జీవో ఇవ్వ లేదు. దీంతో అమలు కావడం లేదు.

గురుకులాలకు శాశ్వత భవనాల కోసం

తెలంగాణలో 293 గురుకులాలుండేవి. బీఆర్ఎస్ ప్రభుత్వం వాటి సంఖ్యను 1,002కు పెంచింది. వాటిలో 7,21,526 మంది విద్యార్థులు చదువుతున్నారు. తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత కొత్తగా 709 గురుకులాలను ప్రారంభించింది. అయితే అవి అద్దెభవనాల్లోనే ఉండడం గమనార్హం. వనపర్తిలో కోళ్లఫారంలో, సత్తుపల్లిలో ఫంక్షన్‌హాల్‌లో, మిర్యాలగూడలో రైస్‌మిల్లులో గురుకులాలున్నాయి. అక్కడ ఉండే విద్యార్థులు అరకొర వసతులతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గురుకులాలకు శాశ్వత భవనాలు కావాలనీ, మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు జరిగాయి. ఆ ఉద్యమాల ఫలితంగా 205 గురుకులాలకు సొంత భవనాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి టెండర్లు పిలిచారు. ఆ పనులు వివిధ దశల్లో సాగుతున్నాయి.

జైలుకెళ్లిన ఎస్ఎఫ్ఐ నాయకులు

సంక్షేమ హాస్టళ్లలో మెస్‌చార్జీలు, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని కోరుతూ ఉద్యమిస్తే పోలీసులు ఎస్ఎఫ్ఐ నాయకులపై కేసులు నమోదు చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు, బాలరాజు సహా ఖమ్మంలో తొమ్మిది మంది, భద్రాద్రి కొత్తగూడెంలో ఆరు మంది 14 రోజులు జైలులో ఉన్నారు. ఉట్నూరులో నలుగురు నాయకుల మీద కేసులు పెట్టారు. బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులు పెంచాలనీ, పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలని కోరుతూ ఉద్యమిస్తే ఖమ్మం, నల్లగొండ, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్, హైదరాబాద్, సిద్ధిపేట, ఎల్లారెడ్డిపేట, సంగారెడ్డి, సూర్యాపేట, కరీంనగర్‌లో ఎస్ఎఫ్ఐ నాయకులపై పోలీసులు తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించారు. అక్రమంగా కేసులు నమోదు చేశారు. కేసులకు భయపడకుండా, అరెస్టు చేసినా, జైలుకెళ్లినా బెదరకుండా ఉద్యమమే ఊపిరిగా ఎస్ఎఫ్ఐ విద్యార్థుల్లో గుర్తింపు సంపాదించుకుంది. అందుకే ఇటీవల హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ కూటమి ఘనవిజయం సాధించింది. అన్ని స్థానాలనూ కైవసం చేసుకుని విద్యార్థుల మన్ననలను పొందింది.

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు ఉద్యమిస్తాం

టి నాగరాజు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి



ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు ఉద్యమిస్తాం. వాటి పట్ల తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని పెంపొందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ విద్యాసంస్థలు, సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి. గురుకులాలను అద్దె భవనాల్లో కాకుండా శాశ్వత భవనాలను నిర్మించాలి. మౌలిక వసతులను మెరుగుపర్చాలి. విద్యార్థులకు కంప్యూటర్ విద్యనందించాలి. జూనియర్ కాలేజీల్లోనూ మధ్యాహ్న భోజన పథకాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. విద్యారంగానికి సరిపోయినన్ని నిధులు కేటాయించాలి. విద్యాసంస్థల్లో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి. అప్పుడే విద్యార్థులకు సామాజిక బాధ్యత పెరుగుతుంది. విద్యార్థులు, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్మిస్తాం. విద్యార్థులను భాగస్వాములను చేస్తాం.

ప్రజలకు అన్యాయం జరుగుతున్నప్పుడు
నువ్వు తటస్థంగా ఉంటే పీడించేవారి పక్షాన ఉన్నట్టే - డెస్మండ్ టుటు

సంపాదకీయం

ఇజ్రాయిల్ - పాలస్తీనా శాంతి ఒప్పందం



గాజాలో నాలుగు రోజుల పాటు దాడులను నిలిపివేసేందుకు, ఇజ్రాయిల్ జైళ్లలో ఉన్న 150 మంది మహిళలు, పిల్లలను, హమాస్ వద్ద బందీలుగా ఉన్న వారిలో 50 మహిళలు, పిల్లలను విడుదల చేసేందుకు ఒక ఒప్పందం కుదిరింది. ఈ పరిణామానికి అంతర్జాతీయ సమాజం స్వాగతం పలికింది, అది అక్కడికే పరిమితం కాకుండా నిర్బంధించిన వారందరి విడుదల జరగాలని, గాజాపై దాడులను శాశ్వతంగా నిలిపివేయాలని కోరుతున్నారు. కతార్ కేంద్రంగా ఈజిప్టు, అమెరికా ప్రమేయంతో ప్రారంభమైన సంప్రదింపుల్లో గత వారం రోజులుగా ఒప్పందం గురించి వార్తలు వస్తున్నప్పటికీ బుధవారమే స్పష్టత వచ్చింది. అయితే శుక్రవారంలోగా అమలు ప్రారంభమయ్యే అవకాశం లేదని ఇజ్రాయిల్, అమెరికా అధికారులు ప్రకటించారు. గురువారం నాడు గాజాలో కొన్ని చోట్ల దాడులు జరిగినట్లు, ఒక ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బందిని ఇజ్రాయిల్ మిలిటరీ అరెస్టు చేసినట్లు వార్తలు వచ్చిన పూర్వరంగం కొన్ని సందేహాలను ముందుకు తెచ్చింది. ఇదిలా ఉండగా రెండవ దశలో మరో 50 మంది బందీల విడుదలకు చర్చలు జరుపుతున్నట్లు ప్రధాన మధ్యవర్తిగా ఉన్న కతార్ విదేశాంగ మంత్రి ప్రకటించాడు.

> **ఇజ్రాయిల్‌కు నిస్సిగ్గుగా మద్దతునిస్తున్న అపర మానవతావాద పశ్చిమ దేశాలు అక్కడ జరుగుతున్న మారణకాండను సమర్థించుకోలేక ఇబ్బంది పడుతున్నాయి. మరోవైపున ఇల్లు తగులబడుతుంటే బొగ్గులేరుకునేందుకు చూసినట్లుగా గాజాపై దాడులను ప్రాంతీయ యుద్ధంగా మార్చి లబ్ది పొందాలని ఎంతగా రెచ్చగొట్టినా, అరబ్బు, ఇస్లామిక్ దేశాలు సంయమనం పాటించటంతో అమెరికా, ఐరోపా ధనిక దేశాల మీద కూడా ఒత్తిడి పెరుగుతున్నది.**

అక్టోబరు ఏడు నుంచి ఇజ్రాయిల్ మిలిటరీ గాజాను సర్వనాశనం గావిస్తూ 14,500 మంది ప్రాణాలను బలిగొన్నది, 6,800 మంది అంతర్ధానంతో సహా 33వేల మంది గాయపడినట్లు సమాచారం. ఇప్పటివరకు నివాసాలు, ఆసుపత్రులు, స్కూళ్లు, మసీదులు, చర్చీల మీద 40వేల టన్నులకు పైగా పేలుడు పదార్థాలతో విధ్వంసకాండ సాగించింది. ఇరవై మూడు లక్షల మంది జనాభాలో పదహారు లక్షల మంది నెలవులు తప్పారు. ఎటు చూసినా ఆకలి, ఆర్తనాదాలు. ఇంకా ఎంతమంది బలికావాలి, బందీలను విడుదల చేస్తే దాడులు నిలిచే అవకాశం ఉందని పాలస్తీనా సమాజం నుంచి హమాస్, ఇతర సంస్థల మీద కూడా ఒత్తిడి ఉండటం సహజం. మరోవైపున సామాన్య జనాన్ని హతమార్చటం, హమాస్ సాయుధులను ఎంత మందిని పట్టుకున్నదీ స్పష్టత లేకపోవటం, 237 మంది బందీల జాడను కనుగొనటంలో ఇజ్రాయిల్ విఫలం, వారిలో 50మంది ఇజ్రాయిల్ దాడుల్లో మరణించినట్లు హమస్ ప్రకటించటంతో ఇంటా బయటా తీవ్ర ఒత్తిడి పెరుగుతున్నది. బందీలలో ఇజ్రాయిల్ పౌరులతో పాటు 35 మంది అమెరికన్లతో సహా 40దేశాలకు చెందిన వారు ఉన్నారు. రెండవది అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు ఆయుధాలతో ఎంతగా సాయపడినప్పటికీ గాజాపై దాడులు ఇజ్రాయెల్ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాయి. అనేక ప్రయివేటు సంస్థలు ఇబ్బందుల్లో పడి మూసివేత దిశగా ఉన్నాయి. దీంతో అంతర్జాతీయ ప్రయివేటు సంస్థల నుంచి ఇప్పటికే ఆరు వందల కోట్ల డాలర్లు అప్పు తీసుకొనేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే ఏడాదికి దేశ రుణభారం మూడు రెట్లు పెరుగుతుందని అంచనా. మూడున్నరలక్షల మంది రిజర్వు మిలిటరీని కూడా రప్పించటంతో ఆ ఖర్చు కూడా పెరుగుతుంది. గాజాపై దాడుల్లో ఏం జరుగుతుందో తెలియకుండా సెన్సార్ విధించింది. ఇస్లామిక్ జీహాద్ అనే సంస్థ గాజాలో జరుపుతున్న దాడుల్లో ఇజ్రాయిలీ మిలిటరీ వందల కోట్ల డాలర్లమేర నష్టపోతున్నట్లు వార్తలు. ఇజ్రాయిల్‌కు నిస్సిగ్గుగా మద్దతునిస్తున్న అపరమానవతావాద పశ్చిమ దేశాలు అక్కడ జరుగుతున్న మారణకాండను సమర్థించుకోలేక ఇబ్బంది పడుతున్నాయి. మరోవైపున ఇల్లు తగులబడుతుంటే బొగ్గులేరుకునేందుకు చూసినట్లుగా గాజాపై దాడులను ప్రాంతీయ యుద్ధంగా మార్చి లబ్ది పొందాలని ఎంతగా రెచ్చగొట్టినా, అరబ్బు, ఇస్లామిక్ దేశాలు సంయమనం పాటించటంతో అమెరికా, ఐరోపా ధనిక దేశాల మీద కూడా ఒత్తిడి పెరుగుతున్నది.

ఒప్పందం జరిగిన తీరు చూస్తే హమాస్ చెప్పిన అంశాలకు తప్పనిసరై ఇజ్రాయిల్ అంగీకరించాల్సి వచ్చినట్లుగా కనిపిస్తున్నది. నెతన్యాహు సంకీర్ణ కాబినెట్‌లో ఉగ్రవాదులుగా పేరుమోసిన హోంతో సహా ముగ్గురు మంత్రులు వ్యతిరేకించటమే దీనికి నిదర్శనం. తరువాత చింతించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. అమెరికా, ఈజిప్టు నెతన్యాహు మీద ఒత్తిడి తెచ్చినట్లుగా కనిపిస్తోంది. గాజా మీద మిలిటరీ విమానాలు ఎగరకూడదని, జనం కదలికల మీద ఎలాంటి నియంత్రణలు ఉండకూడదన్న షరతులకు అంగీకరించాల్సి వచ్చింది. రోజుకు పది మంది చొప్పున 50 మంది బందీలను విడుదల చేస్తే దానికి అనుగుణంగా 30మంది చొప్పున 150మంది పాలస్తీనా పౌరులను జైళ్ల నుంచి వదలి పెట్టాలన్నది అంగీకారం. బందీలందరినీ విడుదల చేయాలంటే దానికి అనుగుణంగా పాలస్తీనియన్లనూ వదలిపెట్టాలి. ఈ కారణంగానే దాడుల విరమణ ఎక్కువ రోజులు కొనసాగవచ్చనే అభిప్రాయం వెలువడింది. రెండు వైపులా చిత్తశుద్ధి, అనుమానాలకు తావివ్వకుండా ఉంటేనే అది జరుగుతుంది. ఎటు వైపు నుంచి ఉల్లంఘనలు జరిగినా పరిస్థితులు ఏవిధంగా ఉండేది చెప్పలేము.

ప్రజాకోర్టులో నిలబడాల్సిన ప్రభుత్వం

ఈజిప్టు మాజీ అధ్యక్షుడు అన్వర్ సాదత్‌ను ఎందుకు చంపావని అడిగాడు జడ్జి హంతకుణ్ణి.

అతను సెక్యులర్! -అని అన్నాడు హంతకుడు.

సెక్యులర్ అంటే ఏమిటీ? - అడిగాడు జడ్జి.

ఏమో! నాకు తెలియదు - అన్నాడు హంతకుడు.

మన భారతదేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ సమాధానం కూడా ఇలాగే ఉంటుంది. వారికి సెక్యులర్ అంటే అర్థం కాదు. కానీ, ఎవరైనా ఆ మాట ఉచ్ఛరిస్తే చాలు వారి పైకి ఈడి, సిబిఐ, ఎఎస్ఎ వంటి ప్రభుత్వ సంస్థలన్నింటినీ ఉసిగొల్పుతుంది. దేశవ్యాప్తంగా లెక్కలేనంత మందిపై ఎంక్వయిరీలు వేశారు... కదా? వేస్తున్నారు ... కదా? కొండను తవ్వి ఎలకను కూడా పట్టలేదే? ప్రజా సంక్షేమ ప్రభుత్వం కావాలనుకుంటే, ఇదేమిటి? ప్రజా సంక్షోభ ప్రభుత్వం దాపురించిందీ - అని ప్రజలు వాపోతున్నారు.

ఈజిప్టు రచయిత నగిబ్ మహపౌజ్‌ను కత్తితో పొడిచి చంపిన కేసులో జడ్జి హంతకుణ్ణి అడిగాడు.

నగిబ్ మహపౌజ్‌ను కత్తితో పొడిచి ఎందుకు చంపావ్?

అతను 'ద చిల్డ్రన్ ఆఫ్ అవర్ నైబర్ హుడ్' అని రాసాడు కాబట్టి చంపాను.

ఓ-నువ్వా నవల చదివావా? - జడ్జి అడిగాడు.

లేదు - అన్నాడు హంతకుడు.

ఇది కూడా అధికారంలో ఉన్న భారత ప్రభుత్వానికి సరిపోతుంది. ఆరోతరగతి కూడా చదవని ఆరెస్సెస్ మేధావి ప్రభుత్వాధినేత అయితే, రచయితల్ని, జర్నలిస్టులని సనాధర్మ సంస్థ ద్వారా చంపించడం ఒక్కటే మార్గం అని అనుకుంటాడు. గౌరీ లంకేశ్, కల్బుర్గీ, పన్సారే, డా.దబోల్కర్‌లే కాదు. వరవరరావు. ప్రొ.సాయిబాబా- వగైరా ఎంత మంది పేర్లయినా చెప్పుకోవచ్చు. వీళ్ళు ప్రభుత్వాన్ని పడగొట్టే పనులు చేశారా? జన చైతన్యానికి రచనలు చేసేవారిని- ప్రధాని హత్యకు పథకాలు రచించారని జైల్లో వేస్తారా? లేదా చంపిస్తారా? గుజరాత్, మణిపూర్ మారణ కాండలు జరిపించడం మీకింకా చాలలేదా? ఏమైతేనేం చరిత్రలో నిలిచిపోయే పనులు చేశారు సామీ! ఖాళీ మెదళ్ళే లొడలొడమని ఎక్కువ శబ్దం చేస్తాయి మిత్రో.

ఈజిప్టు రచయిత ఫరాజ్ ఫరాను చంపిన మరో హంతకుణ్ణి జడ్జి ఇలా ప్రశ్నించారు -

ఫరాజ్‌ను ఎందుకు హత్య చేశావ్?

ఎందుకంటే, అతడు నమ్మకద్రోహి- అన్నాడు హంతకుడు.

అతను నమ్మక ద్రోహి అని నీకు ఎలా తెలుసూ?- జడ్జి.

అతను రాసిన పుస్తకాల వల్ల!- హంతకుడన్నాడు.

అయితే, అతను రాసిన పుస్తకాలు ఏవేవీ చదివావూ?- జడ్జి.

నేనేదీ చదవలేదు - అన్నాడు హంతకుడు.

ఏం? ఎందుకు? - జడ్జి అడిగాడు

ఎందుకంటే, నాకు చదవడం, రాయడం రాదు!

రచయిత్రి అరుంధతీ రాయ్‌ని కూడా ఈ ప్రభుత్వం వదిలిపెట్టలేదు. పుస్తకాలు చదివే అలవాటే ఉంటే, ఈ దేశ పాలకులు ఇంత మూర్ఖంగా ఎందుకు ప్రవర్తిస్తారూ? దేశ నాయకుడే కాదు, ఆయన అనుచరగణంలోని ఎవరైనా సరే, అరుంధతీ రాయ్ రచనలో ఒక పేజీ చదివి అర్థం చెప్పగలిగితే - ఈ దేశ ప్రజలు తమ చెప్పులతో తామే కొట్టుకుంటారు. చెప్పలేకపోతే దేశ ప్రజల చెప్పు దెబ్బలు ఎవరికి తగలాలీ?

జ్ఞానం వల్ల విద్వేషం ఎప్పుడూ ప్రచారం కాదు. అది అజ్ఞానం వల్ల - మూర్ఖత్వం వల్లనే ప్రచారమవుతుంది. పైన హంతకులు చెప్పిన సమాధానాల వల్ల మనకు ఈ విషయం రూఢిగా




డాక్టర్ దేవరాజు మహారాజు

తెలుస్తూ ఉంది. ప్రస్తుతం అధికారంలో ఉన్న వారి పనితీరు నిశి తంగా గమనించండి. వారి చూపు వర్తమానం మీద లేదు. భవి ష్యత్తు మీద అసలే లేదు - గతాన్ని తవ్వి తీసి, గొప్పలు చెప్పుకోవడంలోనే ఉంది.. మా తాతలు నేతులు తాగారు. మా మూతులు వాసన చూడండి- అని చెప్పుకోవడమే - తాగితే తాగారు వదిలేయండి! ఇప్పుడు ప్రజలు తాగాల్సిన నెయ్యినంతా తీసుకుపోయి అదానీకి ఎందుకు తాగిస్తున్నారు?- అన్నది సామాన్యులు సంధిస్తున్న ప్రశ్న!

తెల్లజుట్టు, తెల్లగడ్డం ఉన్న వాళ్ళను చూసి వాళ్ళేదో పెద్దలని అనవసరంగా, అర్హతలేని గౌరవం ఇవ్వగూడదని ధమ్మపథం చెప్పింది- "తల నెరిసినంత మాత్రాన ఎవరూ పెద్దలు కారు. వారు జీవితాన్ని వ్యర్థంగా గడిపేసిన వృద్ధులు...మాత్రమే! సత్య, ధర్మాలూ, అహింసా, ఆత్మనిగ్రహాలు, ఇంద్రియ నిగ్రహం ఎవరిలో నెలవై ఉంటాయో, మాలిన్యాలను నిర్జించి నిర్మలుడై నిలిచిన వాడే పెద్ద" - ధమ్మపథం (కలామసుత్త - అంగుత్తర నికాయలో (vol. 188-193) మీరు విన్నవన్నీ నమ్మకండి - అని కూడా అన్నాడు బుద్ధుడు. సనాతనధర్మం పేరు చెప్పి డబ్బులు దండుకుంటున్న 'శివశక్తి' ముఠా ఈ మధ్య బయటపడింది. "సనాతన ధర్మ సంస్థాపనార్థాయ/ పాశాండ మత నిర్మూల నార్థాయ" - అంటూ 2023 సెప్టెంబర్‌లో వార్షికనిధి పేరుతో కొందరు జనం వెంటపడ్డారు. శివాజీ బొమ్మ చూపి ఓ దొంగబాబా మహారాష్ట్రలో విరాళాలు సేకరించాడు. అందుకే ప్రతి దాన్ని పరీక్షించడం, నిజాల నిగ్గు తేల్చుకోవడం ప్రజలు అలవర్చుకోవాలి. ఎవరి మాటలకో ప్రభావితులై డబ్బులు వదిలించుకోవడం గానీ, ఓట్లేయడంగానీ, అమ్ముడు పోవడం గానీ చేయగూడదు. దేవీనవరాత్రుల సమయంలో ఒకాయన దేవీ స్తోత్రం రాసి, చిన్న పుస్తకం ప్రచురించాడట. దాని ధర ఇరవై రూపాయలట. కానీ, ఐదు వందల రూపాయలు ఫోన్‌పే మీద విరాళం పంపితే ఆ దేవీ ఆశీర్వాదంతో, కవిగారి అభినందనలతో పుస్తకం పంపిస్తారట! వెంటనే డబ్బులు పంపాలని శుభాకాంక్షలతో అందరికీ మెసేజెస్ పంపి, డాబుగా బిచ్చమెత్తాడు. మనుషుల్ని మోసం చేయడానికి, బొల్తా కొట్టించడానికి కొత్తకొత్త పద్ధతులు కనిపెడుతున్నారు. వినాయకుడి పేరుతో విరాళాలు, శివశక్తి పేరుతో విరాళాలు, దేవీ నవరాత్రుల పేరుతో విరాళాలు, సిగ్గూ, ఆత్మాభిమానం వదిలేస్తే డబ్బులు సంపాదించు కోవటా నికి మార్గాలు సులభమౌతాయి. బతికినంత కాలం ధన్‌ధన్ (హిందీ లో ధనం) అని ఎంతగా అంగలార్చినా, కన్నుమూయ గానే 'నిధన్' (మరణించారు) అనే ప్రకటిస్తారు.

> **హిందువులంతా బంధువులే కదా? ఇల్లు అద్దెకు కావాలని ఎవరైనా వెళ్ళి అడిగితే వారి కులం, గోత్రం, పూర్వాపరాలు అడిగి అడిగి హింసిస్తారెందుకూ? ఈ ప్రధాని నోట్లు రద్దు చేసినప్పుడు బ్యాంకుల ముందు క్యూలల్లో హిందువులు చావకుండా ఉన్నారా? విదేశాల నుండి నల్లడబ్బు తెప్పించి, దేశంలోని ప్రతి పౌరుడి ఖాతాలో పదిహేను లక్షల రూపాయలు వేస్తానన్న ఈ దేశ ప్రధాని, కనీసం హిందువుల ఖాతాల్లోనైనా వేయాలి కదా? ఏవీ మరీ? ఎవరికీ ఏ ఉపయోగం జరగనప్పుడు హిందూ అనే పదం మాటి మాటికీ వల్లె వేయడం ఎందుకూ? ఒకప్పుడు ఫారసీ డిక్షనరీలలో వాళ్ళు రాసుకున్నదాన్నే నేటి పాలకులు నిజం చేసి చూపుతున్నట్టుగా ఉంది!**



ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏం చేసిందీ? కూలినాలి చేసుకునే వారితో కూడా బ్యాంక్ ఎకౌంట్‌లు తెరిపించింది. వారికి జరిగిన మేలేమిటీ? ఆ డబ్బంతా తీసుకుపోయి కార్పోరేట్లకు మేలుచేశారే తప్ప, సామాన్యులకు ఒనగూరిన మేలేమీ లేదు. కార్పోరేట్లకు పెద్ద మొత్తంలో అప్పులు రద్దు చేశారు. తప్పిస్తే పేదలకు మధ్యతరగతి వారి అప్పులేమైనా రద్దు చేశారా? హిందువులు, హిందువులనీ - ఈ దేశం హిందువులదని - ఈ ప్రభుత్వం డప్పు కొట్టుకుంటోంది కదా? అసలు ఈ దేశంలో హిందువులకు జరిగిన మేలేమిటో ఆలోచించి ఒక్కటి గుర్తు చేసుకోండి చూద్దాం! హిందువులంతా బంధువులే కదా? ఇల్లు అద్దెకు కావాలని ఎవరైనా వెళ్ళి అడిగితే వారి కులం, గోత్రం, పూర్వాపరాలు అడిగి అడిగి హింసిస్తారెందుకూ? ఈ ప్రధాని నోట్లు రద్దు చేసినప్పుడు బ్యాంకుల ముందు క్యూలల్లో హిందువులు చావకుండా ఉన్నారా? విదేశాల నుండి నల్లడబ్బు తెప్పించి, దేశంలోని ప్రతి పౌరుడి ఖాతాలో పదిహేను లక్షల రూపాయలు వేస్తానన్న ఈ దేశ ప్రధాని, కనీసం హిందువుల ఖాతాల్లోనైనా వేయాలి కదా? ఏవీ మరీ? ఎవరికీ ఏ ఉపయోగం జరగనప్పుడు హిందూ అనే పదం మాటి మాటికీ వల్లె వేయడం ఎందుకూ? ఒకప్పుడు ఫారసీ డిక్షనరీలలో వాళు రాసుకున్నదాన్నే నేటి పాలకులు నిజం చేసి చూపుతున్నట్టుగా ఉంది!

హిందూమతం మీద మా వివేకానందుడు అమెరికాలో గొప్పగా ఉపన్యసించి వచ్చాడని చెప్పుకుంటారు కదా? మరి ఆయనే ఆనాటి దేశ పరిస్థితిని చూసి ఏమన్నాడో చూడండి- "అస్పృశ్యులనబడే ప్రజలను ఈనాటి అధ్వాన్నస్థితికి దిగజార్చిన వారెవరూ? ఎవరు దీనికి బాధ్యులు? దీనికి ఆంగ్లేయులు మాత్రం బాధ్యులు కారు. అనేక పారమార్థిక, వ్యవ హారిక సిద్ధాంతాలను కనిపెట్టిన హిందూమతంలోని కుటిలులే ఇందుకు కారకులు"- అన్న స్వామి వివేకానంద 'దేశాన్ని పునర్నిర్మించండి' అని పిలుపునిచ్చాడు (స్వామి వివేకానంద పేజీ:16 రామకృష్ణ మఠం ప్రచురణ) అంతే కాదు సైన్స్ లాగా మతాలు కూడా మారుతూ ఉండాలని కూడా చెప్పాడు. ఈ దొంగ రాజకీయ మతపెద్దలు ఇలాంటి విషయాల్ని బయటకు రానీయరు.

చదువులేని అజ్ఞానులు కొంతమంది, చదువుకున్న మూర్ఖులు మరి కొంతమంది కలిసి నడుపుతున్న ఈ ప్రభుత్వంలోని 'పెద్దలు' 1916లో బనారస్ లోని సెంట్రల్ హిందూ కాలేజి బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ కలిసి ప్రచురించిన AN ELEMENTARY TEXT: HINDU RELIGION AND ETHICS తప్పకుండా చదవాలి. ఎందుకంటే ఇది వారి ఆలోచనా ధోరణి గల మహానుభావులే అచ్చేశారు కాబట్టి! సనాతన ధర్మం గురించి మాట్లాడే సంప్రదాయ వాదులు ఆ గ్రంథం చదివాకే నోరువిప్పాలి! అప్పుడు వారు రాసి పెట్టిన దానికీ, ఇప్పుడు వీరు మాట్లాడుతున్నదానికీ వ్యత్యాసం ఏమిటో స్పష్టంగా తెలుసుకోవాలి! ఎవరి ముఖాన్ని వారు అద్దంలో చూసుకోమంటున్నాం - అంతే ఇంకా వేరే సాక్ష్యాలెందుకూ?

ప్రస్తుతం అధికారంలో ఉన్న పాలకులకు భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అంటే గిట్టదు. ఎందుకంటే ఒక రకమైన న్యూనతా భావం In feriority Complex! అల్లకల్లోంగా ఉన్న ఆనాటి దేశాన్ని ఆయన తన వివేకంతో, దార్శనికతతో, ప్రగతిశీల దృక్పథంతో ముందుకు నడిపారు. ఇప్పటి ఈ ప్రభుత్వం ఏం చేసిందీ? స్థిరంగా ఉన్న దేశాన్ని అస్థిర పరిచింది. సామాన్యుడి బతుకు బజారుపాలు చేసి, కార్పోరేట్లకు భజన చేస్తూ, తన్మయత్వంలో తేలిపోతోంది. దీన్నే దేశభక్తిగా భావించాలని దేశ ప్రజలకు ఉద్బోదిస్తోంది. దేశం ఎంత వెనక్కి పోతోందో చూసు కుందామన్న స్పృహ కూడా లేదు - వైజ్ఞానిక దార్శనికుడు, నిరీశ్వరవాది, రచయిత, పరిపాలనాదక్షుడు అయిన పండిట్ నెహ్రూకు సంబంధించిన వార్త - ఆయన వ్యక్తిత్వాన్ని తెలియజేస్తోంది. ఇది 1954 ఏప్రిల్ 12 ఆంధ్రపత్రిక డైలీ ప్రచురించిన వార్త "అహ్మదాబాదు, ఏప్రిల్ 10 : అహ్మదాబాదు వస్త్రపారిశ్రామిక పరిశోధనా కేంద్రం భవనానికి నెహ్రూజీ ప్రారంభోత్సవానికి వచ్చినపుడు, పురోహితుడు మంత్ర పఠనం మొదలు పెట్టాడు. నెహ్రూజీ సౌమ్యంగా ఆపమని సైగ చేశాడు. తెలివిలేని పురోహితుడు విషయం గ్రహించకుండా శ్లోకాలు పఠిస్తూ, నెహ్రూకు తిలకం దిద్దాలని ప్రమత్నించాడు. ఆయన చికాకు పడి "ఈ గోల నేను భరించలేను. ఏమిటిదంతా - నాన్సెస్" అంటూ అడ్డుగా ఉన్న పురోహితుణ్ణి పక్కకు నెట్టి - చరచరా భవనంలోకి నడిచి వెళ్ళిపోయాడు. - "దేశం వైజ్ఞానికంగా ముందుకు పోవాలనుకునే వారి చర్యలు ఏ విధంగా ఉండాలో... ఆయన ఆనాడే చేసి చూపించారు.

- కేంద్ర సాహిత్య అకాడెమి అవార్డు విజేత, జీవశాస్త్ర వేత్త

(మెల్బోర్న్ నుంచి)

> **హిదూమతం మీద మా వివేకానందుడు అమెరికాలో గొప్పగా ఉపన్యసించి వచ్చాడని చెప్పకుంటారు కదా? మరి ఆయనే ఆనాటి దేశ పరిస్థితిని చూసి ఏమన్నాడో చూడండి- "అస్పృశ్యులనబడే ప్రజలను ఈనాటి అధ్వాన్నస్థితికి దిగజార్చిన వారెవరూ? ఎవరు దీనికి బాధ్యులు? దీనికి ఆంగ్లేయులు మాత్రం బాధ్యులు కారు. అనేక పారమార్థిక, వ్యవ హారిక సిద్ధాంతాలను కనిపెట్టిన హిందూమతంలోని కుటిలులే ఇందుకు కారకులు" - అన్న స్వామి వివేకానంద 'దేశాన్ని పునర్నిర్మించండి' అని పిలుపునిచ్చాడు (స్వామి వివేకానంద పేజీ:16 రామకృష్ణ మఠం ప్రచురణ) అంతే కాదు సైన్స్ లాగా మతాలు కూడా మారుతూ ఉండాలని కూడా చెప్పాడు. ఈ దొంగ రాజకీయ మతపెద్దలు ఇలాంటి విషయాల్ని బయటకు రానీయరు.**




అలవిగాని

హామీల అమలు సాధ్యమా?

ప్రస్తుతం జరుగుతున్న ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో గెలుపొందడానికి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ వంటి పార్టీలు ఇస్తున్న ఆలవిగాని ఉచిత హామీలు, వేల కోట్ల రూపాయలు ఖర్చయ్యే సంక్షేమ పథకాలు ఆచరణ సాధ్యమా అనే సందేహాలు కలుగుతున్నాయి. తెలంగాణా సహా వివిధ రాష్ట్రాల వాస్తవ ఆర్థిక పరిస్థితులను, ఆదాయాలను పరిశీలిస్తే రానున్న కాలంలో వాటి అమలు తలకు మించిన భారం కాగలదని ఆర్థిక, ప్రణాళికావేత్తలు అభిప్రాయపడుతున్నారు. కర్నాటకలో ఇటీవల అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఐదు గ్యారంటీల అమలుకు సిద్ధరామయ్య ప్రభుత్వం అష్టకష్టాలు పడుతున్న మాట వాస్తవం. ఇప్పటికే తెల్లరేషన్ కార్డుదారులకు ఒక్కో వ్యక్తికి పది కేజీల బియ్యం సరఫరాలో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. కర్నాటక ప్రభుత్వం డబ్బు కడతాం అదనంగా బియ్యం ఇవ్వమని కోరినా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అందుకు నిరాకరించడంతో సేకరించిన మేరకు బియ్యం సరఫరా చేసి మిగతా ఐదు కేజీలకు సరిపడా మొత్తాన్ని కార్డుదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నది. రాగులు, జొన్నలు ఎక్కువగా పండించే ప్రాంతాలలో ఐదు కేజీల రాగులు, లేదా జొన్నలు కొన్ని కుటుంబాలకు సరఫరా చేస్తున్నారు. కర్నాటక వాసులుగా ఉన్న మహిళలకు ఆర్టీసి బస్సులలో రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం శ్రామిక మహిళలకు ఎంతో వూరట కలిగించింది. ఉచిత ప్రయాణ సౌకర్యం వల్ల ఎక్కువగా మహిళలు ఆర్టీసి బస్సులలో వెళ్తున్నందున ఆటోలకు, ప్రయివేటు వెహికల్స్‌కు గిరాకీ లేక దానిపై ఆధారపడ్డ కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. తమకు వెయ్యి కోట్ల పరిహారం చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఇప్పుడు తెలంగాణాలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇలాంటివే 6 గ్యారంటీలు, రాజస్థాన్‌లో 7 గ్యారంటీలు అమలు చేస్తామని, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో ఆయా రాష్ట్రాల పరిస్థితులను బట్టి కాంగ్రెస్ ఉచిత, సంక్షేమ పథకాలు ప్రకటించింది. తెలంగాణాలో మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలా రూ. 2,500 వారి ఖాతాలలో జమ చేస్తామని, రూ.500కే వంటగ్యాస్ సిలిండర్ల ఇస్తామని, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, గృహజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని, ఇండ్లు లేని వారికి ఇంటి స్థలం, నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తామని, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇస్తామని, ప్రతిఏటా రైతు భరోసా కింద ఏకరాకు రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, వరి పంటకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తామని, వృద్ధులు, వితంతువులు, అనాథలకు నెలకు రూ.4వేల పింఛన్, రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా వైద్య సౌకర్యం కల్పిస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీలు, ప్రచారంతో జనం బాగా ఆకర్షితులు అవుతున్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం కూడా తొలుత ఇవి ఆచరణ సాధ్యం కాదని కొట్టేసినా కాంగ్రెస్‌కు మహిళలు, పేదలు, నిరుద్యోగ యువతలో జనాదరణ పెరుగుతుండటంతో వాటికి మరికొంత చేర్చి తాము కూడా అలాంటివే అమలు చేస్తామని ప్రచారం చేస్తోంది. కాంగ్రెస్ హామీ ఇచ్చిన రైతుభరోసా, రుణమాఫీ, గృహవసతి, తదితర ఉచితాలు, ఇతర సంక్షేమ పథకాలకు ఏటా రూ.68వేల కోట్లు ఖర్చు కాగలదని అంచనా. బీఆర్ఎస్ ప్రకటించిన కేసీఆర్ ఆరోగ్యబీమా, పింఛన్లు, తదితర ఉచితాల అమలుకు రూ. 52 వేల కోట్లు ఖర్చు కాగలదని అంచనా. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రకటించిన నాలుగు ఉచిత సిలిండర్లు, విద్యార్థులకు లాప్‌టాప్‌లు, తీర్థ యాత్రలకు సాయం వంటి వాటికి ఏటా దాదాపు రూ.వేయి కోట్లు ఖర్చవుతుందని లెక్క.

...గెలిస్తే చందమామను భువికి దించుతామనేలా పార్టీలు అధికారం కోసం ఇలా ఎడాపెడా వాగ్దానాలు గుప్పించాయి. అయితే ఏవిధంగా చూసినా తెలంగాణ రాష్ట్ర ఆదాయం రూ.2 లక్షల కోట్లు దాటడం లేదు. అధికారంలోకి వచ్చే పార్టీల వాగ్దానాలు అమలు చేస్తే వార్షిక బడ్జెట్ రూ.3,52,000కు పెరుగుతుందని ఆర్థిక నిపుణులు అంటున్నారు. వర్తమాన ఆర్థిక సంవత్సరం రాబడి రూ. 2,56,958కోట్లు అని అంచనా. కాగా గత ఆగస్టు ఆఖరు వరకు సమకూరింది రూ.99,106కోట్లు మాత్రమే. అంటే కొంత రాబడితగ్గే సూచనలున్నాయి. కేంద్రం నిధులు ఆశించిన మేరకు రాకపోతే లోటు తప్పదు. 2023-24 బడ్జెట్ రూ.2,90,396 కోట్లుగా ఉంటుందని, రాబడి రూ. 2,59,861 కోట్లుగా ఉండగలదని అంచనా. అందువల్ల మరిన్ని వనరుల సమీకరణ అవసరమని తేలుతున్నది. తెలంగాణా ధనిక రాష్ట్రంగా అవతరించినా ఆర్థిక నిర్వహణ సరిగాలేక ప్రస్తుతం రూ.5 లక్షల కోట్ల అప్పుల్లో ఉంది. రూ. 1.20 లక్షల కోట్లు ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకం, బరాజ్ పిల్లర్లు బీటలు వారడంతో టీఎంసీల నీటిని కిందికి వదిలేయడంతో నిరుపయోగంగా మిగిలింది. తదుపరి ప్రభుత్వం వాస్తవ పరిస్థితిని అంచనా వేసి, అవినీతి అక్రమాలపై నిష్పాక్షిక దర్యాప్తు జరిపించాల్సి ఉంది. ఈ పరిస్థితులలో తెలంగాణను బంగారు తెలంగాణగా అభివృద్ధి చేయాలంటే నిజాయితీ, చిత్త శుద్ధి, అంకితభావంతో సమిష్టి కృషితో పాలన చేయగల సత్తా, దక్షత గల మేటి నాయకత్వం అవసరం.



- పతకమూరు దామోదర్ ప్రసాద్, 9440990381

గవర్నర్ల ఒంటెత్తు పోకడలను అరికట్టాలి

చట్టసభలు ఆమోదించిన బిల్లులపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా గవర్నర్లు తొక్కిపట్టడం ద్వారా సమాఖ్యవాదం, ఎన్నికైన రాష్ట్రాల శాసనసభల అధికారాలు దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారు. ఇందుకు అనుసరిస్తున్న అనేక మార్గాల్లో ఇదొకటి.

రాజ్యాంగ నిబంధనల ప్రకారం, రాష్ట్రాల చట్టసభలు ఆమోదించిన బిల్లులు చట్టరూపం దాల్చాలంటే వాటికి గవర్నర్ ఆమోద ముద్ర వేయాల్సి వుంటుంది. రాజ్యాంగంలోని 200వ అధికరణ ప్రకారం, చట్టసభ ఆమోదించిన బిల్లుకు గవర్నర్ తన ఆమోదం తెలియజేయవచ్చు. లేదా అది ద్రవ్య బిల్లు కాకపోతే నిలుపు చేయవచ్చు. లేదా ఈ బిల్లు హైకోర్టు న్యాయ సమీక్ష అధికారానికి ముప్పు కలిగించేదిగా ఉందనో లేదా చిన్నబుచ్చుతోందనో అనుకుంటే ఆ ప్రతిపాదిత బిల్లును రాష్ట్రపతి పరిశీలన కోసం కొంత కాలం నిలిపివుంచవచ్చు.

గవర్నర్ బిల్లుకు తన ఆమోదం తెలియచేయకుండా నిలుపు చేయాలనుకున్న పక్షంలో ఆ బిల్లును పున:పరిశీలించాలని అసెంబ్లీని కోరుతూ ఒక సందేశాన్ని జోడించి వెనక్కి పంపాలి. లేదా బిల్లుకు నిర్దిష్ట నిబంధనలు, సవ రణలు ఏవైనా చేయాలనుకుంటే సూచించవచ్చు. ఒకవేళ ఆ బిల్లును అసెంబ్లీ తిరిగి పరిశీలించి మళ్ళీ ఆమోదించి పంపితే తన సమ్మతిని తెలపకుండా గవర్నరు ఇక ఎంత మాత్రం నిలుపు చేయరాదు. అంటే, దీనర్థం రాష్ట్రానికి రాజ్యాంగ అధిపతి అయిన గవర్నర్ ప్రజలచే ఎన్నికైన చట్టసభ పరిశీలించి తీసుకున్న నిర్ణయాన్ని తప్పనిసరిగా ఆమోదించాలి.

మోడీ ప్రభుత్వ హయాంలో, ప్రతిపక్ష ప్రభుత్వాలు వున్న రాష్ట్రాల్లో అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులకు ఆమోదం తెలియ చేయకుండా గవర్నర్లు జాప్యం చేస్తూ మొత్తంగా రాష్ట్రాల హక్కులపై దాడి చేస్తున్నారు. కేరళలో గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్, అసెంబ్లీ ఆమోదించిన 8 బిల్లులను ఆమోదం తెలపకుండా తొక్కిపట్టారు. వాటిలో మూడు బిల్లులు రెండేళ్ళ నుండీ అలాగే పెండింగ్‌లో పడి ఉన్నాయి. తమిళనాడులో, గవర్నర్ ఆర్.ఎన్. రవి 12 బిల్లులకు ఆమోద ముద్ర వేయకుండా నిలిపివుంచారు. పంజాబ్‌లో, గవర్నర్ భన్వరిలాల్ పురోహిత్ ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా ఏడు బిల్లులను తొక్కిపట్టారు. ఆమోదం తెలపకుండా అట్టిపెట్టుకున్న వాటిలో ప్రజారోగ్యం, వైస్ ఛాన్సలర్ల నియామక పద్ధతులు, ఉన్నత విద్య, లోకాయుక్త, సహకార సంఘాలకు సంబంధించిన బిల్లులు ఉన్నాయి.

తొలుత గవర్నర్ నిష్క్రియాపరత్వంపై పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఆ తర్వాత కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు దానినే అనుసరించాయి. "చట్టబద్ధ పాలన, ప్రజాస్వామ్య సుపరిపాలనతో సహా మన రాజ్యాంగం మౌలిక సూత్రాలను, పునాదులను నాశనం చేసేలా గవర్నర్ వ్యవహార శైలి వుంది. బిల్లుల ద్వారా అమలు చేయాలని భావిస్తున్న సంక్షేమ చర్యలకు సంబంధించి ప్రజల హక్కులను హరించేలా వుంది." అని స్పెషల్ లీవ్ పిటిషన్‌లో కేరళ ప్రభుత్వం పేర్కొంది.



రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన ఏ బిల్లునూ వీటో చేసేందుకు గవర్నర్‌కు ఎలాంటి విచక్షణాధికారాన్ని రాజ్యాంగం కల్పించలేదు. అయితే, బిల్లును ఆమోదించే విషయంలో గవర్నర్‌కు ఎలాంటి నిర్దిష్ట కాల పరిమితిని కూడా రాజ్యాంగంలోని 200వ అధికరణ విధించలేదు. 'సాధ్యమైనంత త్వరగా' అనే పదాలను మాత్రమే ఉపయోగించింది. కానీ, గవర్నరు 'పాకెట్ వీటో' (ఆమోదించడం కానీ, తిరస్కరించడం కానీ చేయకుండా అలా తొక్కిపట్టి ఉంచడం)ను ఉపయోగించి. బిల్లులను పెండింగ్‌లో పెడుతున్నారు.

గవర్నర్ పది బిల్లులకు ఆమోద ముద్ర వేయలేదంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలుత సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ వేసింది. గవర్నర్ ఆమోదం కోరుతూ పంపిన బిల్లులను సాధ్యమైనంత త్వరగా వెనక్కి పంపాలని, అంతేకానీ, రాష్ట్రాల అసెంబ్లీలు నిరవధికంగా వేచి వుండేలా వాటిని ఊరికే పెండింగ్‌లో పెట్టవద్దని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్, జస్టిస్ పి.ఎస్.నరసింహలతో కూడిన బెంచ్ ఏప్రిల్ 23న స్పష్టంగా ఆదేశించింది. అయితే, సుప్రీం కోర్టు జారీచేసిన ఈ ఆదేశాలు కేరళ, తమిళనాడు, పంజాబ్ గవర్నర్లపై ఎలాంటి ప్రభావాన్ని చూపినట్లు కనిపించడం లేదు.

సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైన తర్వాత మాత్రమే గవర్నర్లు పని చేయడం ఆరంభించరాదని పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌ను విచారించే సందర్భంగా నవంబరు 6వ తేదీన ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. తాము ఎన్నికైన ప్రజా ప్రతినిధులం కాదన్న వాస్తవాన్ని గవర్నర్లు మరిచిపోరాదని కూడా ఆయన పేర్కొన్నారు. పంజాబ్ పిటిషన్‌తో పాటుగా కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లు కూడా నవంబరు 10న విచారించడానికి ప్రధాన న్యాయమూర్తి అంగీకరించారు.

రాజ్యాంగంలోని 200వ అధికరణ నిబంధనల ప్రకారం రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులపై ఎలాంటి నిర్ణయం తీసుకోవడానికి ఈ రాష్ట్రాల గవర్నర్లు నిరాకరించడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం. బిల్లుపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా గవర్నర్ నిరవధికంగా జాప్యం చేయడానికి రాజ్యాంగం అవకాశం కల్పించడం లేదు. పైగా 'సాధ్యమైనంత త్వరగా' అన్న పదం ఉపయోగించారంటేనే అనవసరమైన జాప్యం వుండకూడదన్నది స్పష్టమవుతోంది. వాస్తవానికి, 2020లో కేశం మేఘా చంద్ర సింగ్ కేసులో జస్టిస్ రోహింగ్టన్ నారిమన్ ఇచ్చిన తీర్పు ప్రకారం సహేతుకమైన సమయం అంటే మూడు మాసాలని పేర్కొన్నారు.

ఎన్నికైన ప్రజా ప్రతినిధి అధికారాలను గవర్నర్ ఉపయోగించలేరని, రాజ్యాంగం ప్రకారం ఈ విషయంలో ఆయనకు విచక్షణాధికారాలు లేవని సుప్రీంకోర్టు ఇప్పటివరకు చేసిన వ్యాఖ్యలు తేటతెల్లం చేస్తున్నాయి. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లుపై గవర్నర్ ఒక నిర్ణయం తీసుకోవడానికి సహేతుకమైన సమయం అంటే ఎంత అనేది నిర్వచించాల్సిన బాధ్యత సుప్రీం కోర్టుదే.

మోడీ ప్రభుత్వ హయాంలో ఎన్నికైన రాష్ట్ర అసెంబ్లీ అధికారాలను పట్టించుకోకుండా గవర్నర్లు యథేచ్ఛగా వ్యవహరించే పద్ధతికి ఇక స్వస్తి పలకాల్సి వుంది.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

> **గవర్నర్ పది బిల్లులకు ఆమోద ముద్ర వేయలేదంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలుత సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ వేసింది. గవర్నర్ ఆమోదం కోరుతూ పంపిన బిల్లులను సాధ్యమైనంత త్వరగా వెనక్కి పంపాలని, అంతేకానీ, రాష్ట్రాల అసెంబ్లీలు నిరవధికంగా వేచి వుండేలా వాటిని ఊరికే పెండింగ్‌లో పెట్టవద్దని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్, జస్టిస్ పి.ఎస్.నరసింహలతో కూడిన బెంచ్ ఏప్రిల్ 23న స్పష్టంగా ఆదేశించింది. అయితే, సుప్రీంకోర్టు జారీ చేసిన ఈ ఆదేశాలు కేరళ, తమిళనాడు, పంజాబ్ గవర్నర్లపై ఎలాంటి ప్రభావాన్ని చూపినట్లు కనిపించడం లేదు.**

పాలస్తీనా భూభాగాన్ని ఇజ్రాయిల్ ఆక్రమించింది

- 1957 ఒప్పందం అమల్లో లేదు : ప్రొఫెసర్ రాంపునియాని వ్యాఖ్య



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

పాలస్తీనా భూభాగాన్ని ఇజ్రాయిల్ ఆక్రమించిందని ప్రముఖ రచయిత, ప్రొఫెసర్ రాంపునియాని వ్యాఖ్యానించారు. 1957లో ఇరుదేశాల మధ్య జరిగిన ఒప్పందం అమల్లో లేదని గుర్తుచేశారు. అందుకే సమస్యలు వస్తున్నాయని అభిప్రాయపడ్డారు. గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 'పాలస్తీనా-21వ శతాబ్దం వలసవాదం' అనే అంశంపై ఎస్‌వికే ట్రస్టు కార్యదర్శి ఎస్.వినయకుమార్ సమన్వకర్తగా వెబినార్ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రొఫెసర్ రాంపునియాని మాట్లాడుతూ పాలస్తీనా, ఇజ్రాయిల్ మధ్య సమస్యలు పెరగడానికి బ్రిటన్, అమెరికానే కారణమన్నారు. 1957లో బ్రిటన్ మధ్యవర్తిత్వంలో 65 శాతం భూభాగం ఇజ్రాయిల్‌కు, 35 శాతం పాలస్తీనాకు చెందాలనే ఒప్పందం జరిగిందన్నారు. ఇది బ్రిటన్ మధ్యవర్తిగా చేసిందన్నారు. యూదులు పాలస్తీనాలో స్థిరపడటానికి బ్రిటన్ దేశమే కారణమని చెప్పారు. అయితే చమురు ఉత్పత్తుల కోసం ఇప్పుడు ఇజ్రాయిల్‌ను అమెరికా, బ్రిటన్ సమర్థించడం సరికాదని అభిప్రాయపడ్డారు. పాలస్తీనీయన్లు ప్రపంచవ్యాప్తంగా అన్నీ దేశాల్లో ఉన్నారనీ, వారు తొలుత వెనిస్‌లో వడ్డీవ్యాపారాన్ని వృత్తిగా చేపట్టారన్నారు. దీంతోనే వారిపై కొంత వ్యతిరేకత ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఇజ్రాయిల్, పాలస్తీనా భూభాగాన్ని ఆక్రమిస్తూ వచ్చిందని విమర్శించారు. ఇప్పుడు పాలస్తీనా లో జనాభా ఎక్కువ, భూమి తక్కువైందని, ఇందుకు ఇజ్రాయిల్ కారణమని వివరించారు. ఈనేపథ్యంలోనే ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతూ వస్తున్నాయన్నారు. పాలస్తీయన్ల హక్కుల కోసం ఒక మహిళ హమాస్ ఉగ్రవాద సంస్థను స్థాపించిందని చెప్పారు. తాజా యుద్ధంలో తొలుత హమాస్ సంస్థే ఇజ్రాయిల్‌పై దాడిచేసిందనీ, ఆతర్వాతే ఇజ్రాయిల్ పాలస్తీనాపై భీకరదాడులకు పాల్పడిందన్నారు. ఈ యుద్ధంలో అత్యధిక ంగా పౌరులు చనిపోతున్నారనీ, అందులోనూ పసిపిల్లలు విగతజీవులు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరుదేశాలు కాల్పుల విరమణ పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఈమేరకు ఐక్యరాజ్యసమితి కృషి చేస్తున్నా, సత్ఫలితాలు రావడం లేదన్నారు. ప్రపంచదేశాలు చొరవచూ పాలని సూచించారు. తొలి నుంచి పాలస్తీనాకు భారత్ మద్దతుగా ఉందనీ, ఇటీవల ఐక్యరాజ్యసమితి జనరల్ కౌన్సిల్ పాలస్తీనాపై చేసిన చర్చలో భారత్ పాల్గొనలేద న్నారు. ఇది సరికాదన్నారు. యుద్ధాన్ని ఎవరూ కోరుకోరనీ, శాశ్వత పరిష్కారం దిశగా అడుగులేయాలని కోరారు.

సుప్రీంకోర్టు తొలి మహిళా జడ్జి ఫాతిమా బీవి కన్నుమూత



కొల్లాం : సుప్రీంకోర్టులో తొలి మహిళా జడ్జి, తమిళనాడు మాజీ గవర్నర్ ఎం. ఫాతిమా బీవి గురువారం మృతి చెందారు. ఆమె వయస్సు 96 ఏళ్లు. కేరళలోని కొల్లాంలో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ఫాతిమా బీవి కన్నుమూశారు. జాతీయ మానవ హక్కుల కమిషన్‌లోనూ సభ్యులుగానూ ఆమె సేవలందించారు. కేరళలోని పథనంథిట్ట జిల్లాలో 1927లో ఫాతిమా బీవి జన్మించారు. ముందుగా రసాయన శాస్త్రంలో డిగ్రీ పూర్తి చేసినా తరువాత ఎల్ఎల్‌బి చదివారు. ఎల్ఎల్‌బిలో బంగారు పతకం అందుకున్న ఎనిమిదేళ్ల తరువాత మేజిస్ట్రేట్‌గా జాయిన్ అయ్యారు. 1974లో జిల్లా సెషన్స్ జడ్జిగానూ, 1983లో కేరళ హైకోర్టు జడ్జిగానూ నియమితులయ్యారు. 1989లో సుప్రీంకోర్టులో తొలి మహిళా జడ్జిగా నియమితులయ్యారు.

1.1 లక్షలకు పైగా కంటెంట్‌ను తీసేయాలి

గూగుల్‌ను కోరిన కేంద్ర ప్రభుత్వం



న్యూఢిల్లీ : గత పదేళ్ల కాలంలో సుమారు 1.1 లక్షల కంటెంట్‌ను తీసివేయాలని గూగుల్‌ను కేంద్ర ప్రభుత్వం కోరింది. సర్ఫ్‌షార్క్ నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం కంటెంట్ తొలగించాలని గూగుల్‌కు అభ్యర్థనలు పంపే దేశాల్లో భారత్ ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉంది. గత దశాబ్దకాలంలో అంటే 2013 నుంచి 2022 మధ్యకాలంలో గూగుల్‌కు మొత్తంగా 1.96 లక్షల సార్లు కంటెంట్ తొలగింపు అభ్యర్థులను భారత ప్రభుత్వం పంపింది. ఇందులో ఎక్కువగా 'పరువు నష్టం'తో కూడిన అభ్యర్థనలు ఉన్నాయి.

ప్రపంచ వ్యాప్తంగా ఇలాంటి అభ్యర్థనలు పెరుగుతున్నాయని సర్ఫ్‌షార్క్‌లోని ప్రధాన పరిశోకులు అగ్నెస్క సబ్లోవస్కజ తెలిపారు. భారత ప్రభుత్వం తీసివేయమని కోరిన కంటెంట్‌లో ఎక్కువ భాగం యూట్యూబ్‌కు సంబంధించిందని తెలిపారు. తరువాత స్థానంలో గూగుల్ పే యాప్స్, వెబ్ సెర్చింగ్ కంటెంట్ అని తెలిపారు. పోలీసులు, కోర్టు ఉత్తర్వులు, సమాచార-కమ్యూనికేషన్ అధికారులు నుంచి అభ్యర్థనల కారణంగా గూగుల్ ఎక్కువ కంటెంట్ తొలగింపులు చేసిందని చెప్పారు. 2 మిలియన్ల ఐటెమ్‌లు తొలగించాలని 2.15 లక్షల అభ్యర్థనలతో ప్రపంచంలోనే రష్యా అగ్రస్థానంలో ఉంది.

పన్ను సంస్కరణలను నిరసిస్తూ గ్రీస్‌లో ఆందోళన

ఏథెన్స్ : ప్రభుత్వ ప్రతిపాదిత పన్ను సంస్కరణలను నిరసిస్తూ గ్రీస్‌లో స్వయం ఉపాధి నిపుణులు బుధవారం ఆందోళన చేపట్టారు. టాక్సీ డ్రైవర్లు, లాయర్లు, డాక్టర్లు, సివిల్ ఇంజనీర్లు వేలాదిమంది వీధుల్లోకి వచ్చి తమ నిరసన తెలియచేశారు. ఈ మార్పుల వల్ల మధ్య తరగతి వర్గం మరింత నాశనమవుతుందని ప్రొఫెషనల్ చాంబర్ ఆఫ్ ఏథెన్స్ అధ్యక్షుడు గియానిస్ హజ్ థియోడ్సు విమర్శించారు. ఫ్రీలాన్సర్లలో పన్ను ఎగవేత అనేది విచ్చలవిడిగా పెరిగిపోతున్నందున కనీస అంచనా పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం, ఆదాయపన్నును ప్రవేశపెట్టాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా వుంది. ఇందుకు సంబంధించి ముసాయిదా పన్ను బిల్లును ఇప్పటికే పార్లమెంట్‌కు సమర్పించారు. ఈ ఏడాది చివరిలోగా దీనిపై ఓటింగ్ జరగాల్సి వుంది. గ్రీస్‌లో ఇలా స్వయం ఉపాధిని ఎంచుకున్న వారి సంఖ్య 30శాతం వుంటుంది. ఈ కేటగిరీలోని 70శాతం మంది ఇప్పటికే తమ సగటు వార్షిక ఆదాయం 10వేల యూరోలకన్నా తక్కువేనని ప్రకటించారు. అంటే కనీస వేతనాలు పొందేవారి వార్షిక ఆదాయంతో ఇది సమానమని అధికార డేటా పేర్కొంటోంది.

ఉత్తర చైనాలో చిన్నారులకు అంతు చిక్కని వ్యాధి

- ప్రధానంగా న్యుమోనియా లక్షణాలు ?
- వివరాలు అందచేయాలని కోరిన డబ్ల్యుహెచ్‌ఓ

న్యూయార్క్ : ప్రధానంగా ఉత్తర చైనాలో అంతుచిక్కని వ్యాధితో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవలి కాలంలో ఇన్‌ఫ్లూయంజా, న్యుమోనియా తరహా లక్షణాలతో బాధ పడుతున్న కేసులు ఎక్కువయ్యాయి. దగ్గు లేనప్పటికీ శ్వాసకోశ ఇబ్బందులు, జ్వరం వంటి లక్షణాలు బాగా కనిపిస్తున్నాయి. ప్రధానంగా బీజింగ్, లియోనింగ్, ఇతర నగరాల్లో పిల్లల ఆస్పత్రులన్నీ కిక్కిరిసిపోయి వున్నాయని వార్తలు వెలువడుతున్నాయి. తైవాన్ మీడియా సంస్థ అయిన ఎఫ్‌టివి న్యూస్ ఈ వార్తలను అందించింది. జ్వరంతో బాధపడుతున్న పిల్లలను తీసుకుని తల్లిదండ్రులు ఆస్పత్రుల ముందు క్యూలు కట్టి నిలుచోవడం ఎక్కువగా కనిపిస్తోందని తెలిపింది. జీరో కోవిడ్ వ్యూహంలో భాగంగా చైనా మూడేళ్లుగా అమలు చేసిన కఠిన చర్యలను గతేడాది డిసెంబరు నుండి ఎత్తివేసింది. ప్రస్తుతం ఫ్లూ, న్యుమోనియా, శ్వాసకోశ సమస్యలు ఎక్కువగా వ్యాప్తి చెందుతున్నాయని ఈ నెలారంభంలో చైనా జాతీయ ఆరోగ్య కమిషన్ స్వయంగా పత్రికా సమావేశంలో వెల్లడించింది. కోవిడ్ ఆంక్షలను ఎత్తివేసిన తర్వాత ఇన్‌ఫ్లూయంజా, మైక్రోప్లాస్మా న్యుమ్మోనియా, రెస్పిరేటరీ సింక్టికల్ వైరస్ (ఆర్‌ఎస్‌వి) వంటి వ్యాధులు ప్రబలమవుతున్నాయని పేర్కొంది. అయితే ఈ అస్వస్థతకు సంబంధించిన నిర్దిష్ట సమాచారం ఇంకా తెలియాల్సిన అవసరం వుందని ఆన్‌లైన్ మెడికల్ కమ్యూనిటీ ప్రొమెడ్ తెలిపింది.

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Drs. Vs.Union of India & Anr.)

Name and address of candidate: **SHAIK AKBAR**
H.No.5-5-695/55,Plot No.55 & 56, Abhyudaya Nagar, Chinthalkunta,L.B.Nagar, Hyderabad-500 074

Name of political party: **INDIAN NATIONAL CONGRESS**

Name of the Election: **TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY (GENERAL ELECTIONS-2023)**

*Name of Constituency: **58-MALAKPET**

I, **Shaik Akbar**, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending Criminal Cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	In the court of the XVI MM Court at Ibrahimpatnam	FIR No. 123/2023	Summons	U/Sec.447, 427, 147, 148, 149 r/w.120(B) IPC Trespass, Mischief causing damage, Rioting, Guilty of Rioting, Unlawful assembly
2.	In the court of the II Addl.Jr. Civil Judge-cum-II Addl.M.M. Court, R.R. District at L.B.Nagar	CC No. 5130/2022	Summons	U/sec.504, 506 IPC Intentional insult, Criminal intimidation
3.	P.S. Malakpet	FIR No. 377/2023	Summons	U/Sec.171(H) IPC & 127(A) R.P.Act. Illegal payments in connection with on election. Restrictions on the printing of pamphlets, posters etc.

(B)Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of the Court & date(s) of Order(s)	Description of offence(s) & punishment imposed	Maximum punishment imposed
1	Not Applicable	Not Applicable	Not Applicable
2	Not Applicable	Not Applicable	Not Applicable

Sd/- (SHAIK AKBAR)
Contesting candidate 58-Malakpet

పూనే-బెంగళూరు హైవేపై రైతుల ధర్నా

చెరకుకు అధిక ధర చెల్లించాలని డిమాండ్



కొల్హాపూర్ : తమ ఉత్పత్తులకు అధిక ధర చెల్లించాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది చెరకు రైతులు గురువారం పూనే-బెంగళూరు జాతీయ రహదారిపై బైఠాయించారు. కొల్హాపూర్ నగరానికి చేరుకునే దారిపై వారు ధర్నాకు దిగడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో అధికారులు ఇతర మార్గాల ద్వారా ట్రాఫిక్‌ను మళ్లించే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ వాహనాలు పెద్ద సంఖ్యలో బారులు తీరడంతో ట్రాఫిక్ స్తంభించింది. చక్కెర మిల్లులు తమకు అదనపు చెల్లింపులు జరిపే వరకూ ఆందోళన కొనసాగుతుందని చెరకు రైతులు స్పష్టం చేశారు. పార్లమెంట్ సభ్యుడు, స్వాభిమాని షేత్కారీ సంఘటన్ నేత రాజు శెట్టి నేతృత్వంలో రైతులు ఆందోళన నిర్వహించారు. చక్కెర ధరలు పెరగడంతో మిల్లులు లాభాలు ఆర్జిస్తున్నాయని, కానీ వాటిలో కొంత భాగాన్ని రైతులకు బదిలీ చేసేందుకు అవి నిరాకరిస్తున్నాయని శెట్టి విమర్శించారు. గత సీజన్‌లో మిల్లులకు విక్రయించే చెరకు ధరకు ప్రభుత్వం ప్రకటించిన ఫెయిర్ రెమ్యునరేటివ్ ప్రైస్ (ఎఫ్ఆర్‌పీ) కంటే టన్నుకు రూ.400 అధికంగా చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఇందుకు మిల్లుల యజమానులు ససేమిరా అంటున్నారు. ప్రతిష్టంభనను తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఓ సమావేశాన్ని ఏర్పాటు చేసినప్పటికీ అది విఫలమైంది. దీంతో రైతులు ఆందోళన బాట పట్టారు. ధర్నాకు ముందు ప్రజల మద్దతు కూడగట్టేందుకు శెట్టి పాదయాత్ర చేశారు. చెరకు క్రషింగ్ సీజన్ ఈ నెల 1న ప్రారంభమైనప్పటికీ రైతుల ఆందోళనల కారణంగా చక్కెర మిల్లులు పూర్తి స్థాయిలో పని చేయడం లేదు.

ఔషధ ఉత్పత్తులు ఆపేయండి

- 76 కంపెనీలకు సీడీఎస్‌సీఓ ఆదేశాలు

న్యూఢిల్లీ : కేంద్ర ఔషధ ప్రమాణాల నియంత్రణ సంస్థ (సీడీఎస్‌సీఓ) దేశవ్యాప్తంగా 237 తనిఖీలు నిర్వహించింది. వాటిలో 179 ఔషధ తయారీ కంపెనీలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. నాణ్యతా ప్రమాణాలు పాటించని 76 కంపెనీలను తక్షణమే ఉత్పత్తులు నిలిపివేయాలని ఆదేశించింది. పదిహేను కంపెనీల లైసెన్సుల్ని రద్దు చేసింది. ఎకనమిక్స్ టైమ్స్ పత్రిక తెలిపిన సమాచారం ప్రకారం గత డిసెంబర్ నుండి జరిగిన తనిఖీల సందర్భంగా 76 కంపెనీలు ఉత్పత్తికి సంబంధించిన నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని తేలింది. తనిఖీ చేసిన కంపెనీల నుండి సేకరించిన నమూనాల్లో 15% నమూనాల్లో నాణ్యతాలోపం కన్పించింది. దీంతో క్రమశిక్షణా చర్యలు తప్పవంటూ 35 కంపెనీలకు హెచ్చరిక నోటీసులు పంపారు. సీడీఎస్‌సీఓ ప్రస్తుతం నాలుగో దశ తనిఖీలు జరుపుతోంది. ఇందులో భాగంగా 51 ఫార్మా కంపెనీల్లో తనిఖీలు చేశారు. ఆయా రాష్ట్రాలకు చెందిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్లతో కలిసి తనిఖీలు నిర్వహిస్తున్నారు. మన దేశంలో తయారవుతున్న దగ్గు మందులు తాగి జాంబియాలో 60 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఔషధ కంపెనీల్లో తనిఖీలు జరుపుతున్నారు. జూలై నుండి 72 టెస్టింగ్ ల్యాబ్స్‌ను తనిఖీ చేశారు. వీటిలో 39 ల్యాబ్స్‌కు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. పరీక్షలు నిలిపివేయాలంటూ తొమ్మిది కేంద్రాలను ఆదేశించారు. ఐదు ల్యాబ్స్‌కు హెచ్చరిక లేఖలు పంపారు. మొత్తంమీద 218 సంస్థలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఉత్పత్తి నిలిపివేయాలని 76 సంస్థలను ఆదేశించారు. 15 సంస్థల లైసెన్సులు రద్దయ్యాయి. 40 సంస్థలకు హెచ్చరిక లేఖలు అందాయి.

బిజినెస్

ఇండ్ల కొనుగోలుకు మంచి సమయం

డిసెంబర్‌లో ఎస్‌బిఐ మెగా ప్రాపర్టీ షో : సిజిఎం



హైదరాబాద్ : నివాసాల కొనుగోళ్లకు ఇది సరైన సమయమని ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ అన్నారు. ఇందుకోసం వచ్చే డిసెంబర్ 1-3 తేదిల్లో నగరంలోని హైటెక్స్‌లో ఎస్‌బిఐ మెగా ప్రాపర్టీ షోను నిర్వహిస్తున్నామన్నారు. గురువారం ఎస్‌బిఐ స్థానిక ప్రధాన కార్యాలయంలో ఆయన ప్రాపర్టీ షోకు సంబంధించిన ప్రచార రథాన్ని ఆయన, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రాపర్టీ షోలో 70 మంది పెద్ద బిల్డర్లు తమ 600 మేర ప్రాజెక్టులను ప్రదర్శించనున్నారన్నారు. ఒకే వేదిక వద్ద అన్ని పరిష్కారాలు అందించే యోచనతో దీన్ని ఏర్పాటు చేశామన్నారు. సిబిల్ స్కోర్ ఆధారంగా కనీసం 8.25 శాతం వడ్డీ రేటుతో రుణాలను జారీ చేయనున్నామన్నారు. గృహ రుణాల జారీలో తమ బ్యాంక్ మార్కెట్ లీడర్‌గా ఉందన్నారు. దేశంలోని 23వేల శాఖలు దాదాపు రూ.6.80 లక్షల కోట్ల గృహ రుణాలను జారీ చేశాయన్నారు. ప్రస్తుత ఏడాదిలో రూ.1 లక్ష కోట్ల రుణాల జారీ చేయడం సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ సర్కిల్ రూ.57వేల కోట్ల గృహ రుణాల పోర్టు పోలియోను కలిగి ఉందన్నారు. దేశ వ్యాప్తంగా గృహ రుణాల మార్కెట్‌లో తమకు 25 శాతం మార్కెట్ వాటా ఉందన్నారు.

ఛార్జ్‌జోన్‌తో ఎంజి మోటార్ భాగస్వామ్యం



న్యూఢిల్లీ : బ్రిటిష్ ఆటోమొబైల్ బ్రాండ్ ఎంజి మోటార్ ఇండియా విద్యుత్ ఛార్జింగ్ నెట్‌వర్క్‌లో ఒక్కటైన చార్జి జోన్‌తో భాగస్వామ్యం కుదర్చుకున్నట్లు ప్రకటించింది. ఈ ఒప్పందంలో భాగంగా రాబోయే మాసాల్లో జాతీయ రహదారులు, నగరాలు, ఎంజి డీలర్‌షిప్‌లతో సహా కీలక స్థానాల్లో సంయుక్త ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. ఎంజి మోటార్ ఇండియా తన వినియోగదారుల కోసం ప్రత్యేకంగా ప్రిఫరెన్షియల్ ఆఫర్‌ను రూపొందించడానికి రెండు సంస్థలు కలిసి పని చేస్తాయని తెలిపింది. వినియోగదారులకు ఛార్జింగ్ సేవలను సులభంగా గుర్తించడానికి, యాక్సెస్ చేయడానికి, చెల్లింపుల కోసం ఏకీకృత వేదికను ఏర్పాటు చేయనున్నాయి.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌కు రెండు అవార్డులు

ముంబయి : ప్రొఫెషనల్ వెల్త్ మేనేజ్‌మెంట్ (పిడబ్ల్యుఎం) నిర్వహించిన గ్లోబల్ ప్రయివేటు బ్యాంకింగ్ అవార్డ్స్ 2023లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌కు రెండు అవార్డులు దక్కినట్లు ఆ సంస్థ వెల్లడించింది. గతేడాది హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ వృద్ధి వ్యూహం తమను ఆకట్టుకున్నదని, దీని వల్ల తమ క్లయింట్ బేస్ గణనీయంగా పెరగడంతోపాటు దేశవ్యాప్తంగా ఉన్న హబ్, స్పోక్ లొకేషన్‌లు వినూత్నమైన ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ ఇనిషియేటివ్‌లతో పాటు గణనీయంగా విస్తరించాయని న్యాయనిర్ణేతలు పేర్కొన్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అహ్మదాబాద్, బెంగుళూరు వంటి విద్యా సంస్థల భాగస్వామ్యంతో రిలేషన్ షిప్ మేనేజర్‌ల కోసం వివిధ విద్య, శిక్షణ కార్యక్రమాలను పరిగణనలోకి తీసుకుని న్యాయ నిర్ణేతలు బ్యాంక్‌కు పురస్కారాన్ని ప్రకటించినట్లు పిడబ్ల్యుఎం తెలిపింది.

గూగుల్ పేలో మొబైల్ రీఛార్జ్‌లపై ఫీజు వసూలు


న్యూఢిల్లీ : ప్రముఖ నగదు చెల్లింపుల వేదిక గూగుల్ పేలో ఇకపై మొబైల్ ఫోన్ రీఛార్జ్‌లపై ఫీజును వసూలు చేయనుంది. రీఛార్జి మొత్తం బట్టి కన్వీనియన్స్ ఫీజు ఆధారపడి ఉంటుందని సమాచారం. ఇటీవల ఓ వినియోగదారుడు రూ.740 ప్లాన్‌ను రీఛార్జ్ చేయగా.. రూ.3 కన్వీనియన్స్ ఫీజును వసూలు చేయగా.. తను సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో విషయం బయటికి వచ్చింది. ప్రస్తుతానికి కొందరు వినియోగదారుల నుంచి మాత్రమే ఈ తరహా వసూలు చేస్తుండగా.. భవిష్యత్‌లో యూజర్లందరీ నుంచి ఈ ఫీజు వసూలు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. దీనిపై గూగుల్‌పే అధికారికంగా స్పందించాల్సి ఉంది. ఇప్పటికే ఫోన్ పే, పేటియం వేదికలు కన్వీనెన్స్ ఫీజును వసూలు చేస్తున్నాయి.

శ్రీసిటీలో డైకిన్ తయారీ యూనిట్ ప్రారంభం

హైదరాబాద్ : జపాన్‌లోని డైకిన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అనుబంధ సంస్థ డైకిన్ ఎయిర్ కండిషనింగ్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసిటీలో నూతన తయారీ యూనిట్‌ను ప్రారంభించినట్లు తెలిపింది. తమ ఇంటిగ్రేటెడ్ ఎయిర్ కండిషనింగ్ అండ్ కంప్రెసర్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. దీనికి జపాన్‌లోని డైకిన్ ఇండస్ట్రీస్ ప్రెసిడెంట్, సిఇఒ మసనోరి తోగావా, సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ యసుషి యమడ, ఇన్వెస్ట్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ నివత్తి రాయ్ తదితరులు హాజరయ్యారని పేర్కొంది. దాదాపు 75.5 ఎకరాల విస్తీర్ణంలో ఈ యూనిట్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది.

భారత ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు

- బిజినెస్ సమ్మిట్‌లో మంత్రి పియూష్ గోయల్



హైదరాబాద్ : రాబోయే రోజుల్లో భారత ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు తొక్కనుందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. వినియోగదారుల కోసం నాణ్యమైన ఉత్పత్తులపై దృష్టి సారించేందుకు ప్రభుత్వ నిబద్ధతతో ఉందన్నారు. గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన బిజినెస్ కమ్యూనిటీ సమ్మిట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యాపారాలు, పారిశ్రామికవేత్తలకు పన్ను విధింపు అంశాలపై ఆయన స్పష్టమైన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కృత్రిమ మేధ దుర్వినియోగం కాకుండా ప్రజలకు మరియు వ్యాపార రంగాలకు ప్రయోజనం చేకూర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ బిజెపి సమన్వయకర్త మురళీధర్ రావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ నవనీత్ సింగ్, చీఫ్ కన్వీనర్ దీపక్ దాదు తదితరులు పాల్గొని మాట్లాడారు.

వేడెక్కిన ఎన్నికల ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

గురి చేసి కారెక్కించుకుంటున్నారనే విమర్శలొస్తున్నాయి. ఎమ్మెల్సీ కవిత నిజామాబాద్ జిల్లాకే పరిమితమైనప్పటికీ క్రిష్టియన్, మైనార్టీ, మహిళలతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహిస్తూ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్‌పై పెరుగుతున్న వ్యతిరేకత నుంచి గట్టెక్కేందుకు వారు అనేక జిమ్మిక్కులకు పాల్పడుతున్నారనే టాక్ వినిపిస్తున్నది.కాంగ్రెస్‌ను దెబ్బతీసేందుకు అధికార బీఆర్ఎస్ అనేక రకాల ప్రచారాన్ని మొదలు పెట్టింది. చివరకు 1957 నుంచి 2014 వరకు ఆ పార్టీ అవినీతిపై స్కాంగ్రెస్ పేరుతో ప్రకటనలు ఇచ్చింది. మరోవైపు ఆ నలుగురు చేస్తున్న విమర్శలకు రేవంత్‌రెడ్డి ఒక్కడే ధీటైన జవాబు ఇస్తున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతలంతా తమ నియోజకవర్గాలకు పరిమితమైనప్పటికీ రేవంత్ మాత్రం మొత్తం ప్రచారాన్ని తన భుజస్కంధాలపై వేసుకుని సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు.ఆయన సభలకు జనం కూడా తండోపతండాలుగా వస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ నేతల విమర్శలకు తనదైన శైలిలో కౌంటరిస్తూ...రేవంత్ ముందుకు సాగుతున్నారు.పార్టీ సీనియర్‌లు జానారెడ్డి, దామోదర రాజనర్సింహ,కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మధుయాష్కీగౌడ్, మల్లు భట్టి విక్రమార్క, సీతక్క, జగ్గారెడ్డి, జీవన్‌రెడ్డి, శ్రీధర్‌బాబు వంటి నేతలు...తమ నియోజకవర్గంతోపాటు ఒకటి రెండు నియోజకవర్గాలు తప్ప ఎక్కడికి వెళ్లడం లేదు. ఇప్పటికే రేవంత్‌రెడ్డి దాదాపు అన్ని నియోజకవర్గాలను చుట్టి వచ్చారు. వీటితోపాటు ఆయన పోటీ చేస్తున్న కొడంగల్, కామారెడ్డి నియో జకవర్గాలకు సైతం రెండుసార్లు వెళ్లారు. ఉచిత కరెంట్‌పై, కర్నాటక రైతులతో బీఆర్ఎస్ చేస్తున్న కుట్రలను ఆయన బయట పెట్టారు. ఫేక్ ధర్నాలు చేస్తున్నారనే విషయాన్ని బహిర్గతం చేశారు. రైతులకు మూడుగంటల కరెంట్ చాలన్నట్టు బీఆర్ఎస్ నేతలు రేవంత్‌పై చేసిన విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టారు.వీరందరికి భిన్నంగా ప్రజా సమస్యలు, తమ పోరాటాలే ప్రచారాస్త్రాలుగా కమ్యూనిస్టుల ప్రచారం సాగుతోంది.రాష్ట్రంలో ఎంత వేగంగా బీజేపీ గ్రాఫ్ పెరిగినట్టు ప్రచారమైందో, అంతే వేగంగా పడిపోతున్నది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నుంచి బీజేపీలో చేరిన నేతలు అక్కడ ఇముడలేక తిరిగి సొంత పార్టీల్లోకి వెళుతున్నారు. అనేక ప్రతిబంధాల మధ్య ఆ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నది. రాష్ట్ర నాయకులు జి కిషన్‌రెడ్డి, లక్ష్మణ్, ఈటల రాజేందర్ ప్రచారం చేస్తున్నా...అది మూడు ముక్కలాటలా ఉన్నది. ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు ఉన్నది. జాతీయ నాయకులను రంగంలోకి దించినప్పటికీ ప్రజల నుంచి పెద్దగా ఆదరణ కనిపించడం లేదు. ముఖ్యంగా బీఆర్ఎస్‌కు బీజేపీ బీ టీమ్ అన్న కాంగ్రెస్ విమర్శలు ప్రజలను ఆలోచింపచేస్తున్నాయి. కేంద్ర నిధులు, కొత్తగా ప్రకటించిన మ్యానిఫెస్టోపై ఆ పార్టీ ప్రచారం చేస్తున్నది. బీజేపీ , బీఆర్ఎస్ ఒక్కటే అనే విమర్శల దాడి నుంచి తప్పించుకునేందుకు వీలుగా ఇటీవల కమలం పార్టీ కారు పార్టీ నేతలపై మాటల దాడి మొదలు పెట్టినా ప్రజల నుంచి పెద్దగా స్పందన లేకపోవడం గమనార్హం.

అసెంబ్లీని గవర్నర్ వీటో చేయలేరు...

(మొదటిపేజీ తరువాయి)

గవర్నర్ ఆమోదం తెలపకుండా నిలిపివేశారు. గవర్నర్ ఆ బిల్లులను అసెంబ్లీకి తిరిగి పంపలేదు. బిల్లులపై తమిళనాడు గవర్నర్ ఆమోదం తెలపకపోవటంపై ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. గవర్నర్ ఆమోదం నిలిపివేసిన తరువాత బిల్లును అసెంబ్లీకి తిరిగి పంపగలరా? లేదా అనే దానిపై సుప్రీంకోర్టు ఆలోచించింది.

పంజాబ్ గవర్నర్‌పై ఆ రాష్ట్రం దాఖలు చేసిన కేసులో సుప్రీంకోర్టు తన తీర్పు నిచ్చింది. "ఆర్టికల్ 200 ప్రకారం ఆమోదాన్ని నిలిపివేయాలని గవర్నర్ నిర్ణయించినట్లయితే, బిల్లును పునర్విచారణ కోసం రాష్ట్ర శాసనసభకు పంపే మొదటి నిబంధనలో సూచించిన అంశాన్ని కొనసాగించాలి. మరో మాటలో చెప్పాలంటే, ఆర్టికల్ 200లోని మొదటి నిబంధన ప్రకారం గవర్నర్ స్వీకరించే చర్యను తప్పనిసరిగా అన్వేషించాలి" అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం వెలువరించిన తీర్పులో పేర్కొంది. అటువంటి వివరణను స్వీకరించకపోతే, గవర్నర్ ఆమోదాన్ని నిలుపుదల చేస్తున్నట్టు చెప్పడం, శాసన ప్రక్రియను నిర్వీర్యం చేసే పరిస్థితి ఏర్పడుతుందని తీర్పు పేర్కొంది.

విద్యార్థినులపై వేధింపులు

142 మంది శారీరకంగా, మానసికంగా

- హర్యానాలో ప్రభుత్వ స్కూల్ ప్రిన్సిపల్ దుశ్చర్య
- రాష్ట్ర విద్యాశాఖకు త్రిసభ్య కమిటీ నివేదిక

చండీగఢ్ : హర్యానాలో ఒక ప్రభుత్వ స్కూల్ ప్రిన్సిపల్ దుశ్చర్యకు పాల్పడ్డాడు. 142 మంది విద్యార్థినులపై శారీరక, మానసిక వేధింపులకు పాల్పడ్డాడు. నిందితుడిని పోలీసులు పోలీసులు అరెస్టు చేశారు. హర్యానా మీడియాలో వచ్చిన కథనాల ప్రకారం.. సుమారు 142 మంది విద్యార్థినులు శారీరక, మానసిక హింసకు సంబంధించిన సాక్ష్యాలను అధికారులకు అందించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రిన్సిపాల్ కర్తార్ సింగ్ దుశ్చర్యకు పాల్పడ్డారన్న ఆరోపణలపై జింద్ జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ తన నివేదికను రాష్ట్ర విద్యాశాఖకు సమర్పించింది. ఈ కమిటీకి ఉచన సబ్‌డివిజన్‌కు చెందిన ఎస్డీఎం గుల్జార్ మాలిక్ నేతృత్వం వహించారు. మిగిలిన ఇద్దరు సభ్యులుగా జిల్లా విద్యాశాఖాధికారి విజయలక్ష్మి, జిల్లా ప్రాథమిక విద్యాశాఖాధికారిణి జ్యోతి ఉన్నారు.

నివేదిక ప్రకారం.. మొదట 60 మంది బాధితులు ఉన్నారు. కమిటీ విద్యార్థులను వినడం ప్రారంభించిన తర్వాత ఆ సంఖ్య 142 కి పెరిగింది.



142 మంది బాధితుల్లో ఎక్కువ మంది ప్రిన్సిపాల్ తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రిన్సిపాల్ ప్రస్తుతం జైలులో ఉన్నారు. చాలా మంది బాధితులు వారి ఛాతీ, తొడ, తలపై శారీరక వేధింపులు జరిగాయని బహిర్గతం చేశారు. వారిలో కొందరు మరింత తీవ్రమైన లైంగిక వేధింపులను నివేదించారు.

ఈ అంశాన్ని లేవనెత్తుతూ 15 మంది బాధితులు ఈ ఏడాది ఆగస్టు 31న భారత రాష్ట్రపతి, ప్రధాని, భారత ప్రధాన న్యాయమూర్తి, జాతీయ మహిళా కమిషన్, రాష్ట్ర మహిళా కమిషన్ తదితరులకు లేఖ పంపడంతో విషయం వెలుగులోకి వచ్చింది. లేఖను స్వీకరించిన తర్వాత, హర్యానా మహిళా కమిషన్ సెప్టెంబర్ 13న దానిని గమనించి ఆ తర్వాతి రోజే చర్య కోసం జింద్ పోలీసులకు పంపింది. అయితే పోలీసులు అక్టోబర్ 30న మాత్రమే ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. నిందితుడు ప్రిన్సిపాల్‌ను పోలీసులు నవంబర్ 4న అరెస్ట్ చేశారు. తర్వాత నవంబర్ 7న జ్యుడీషియల్ కస్టడీకి పంపారు.కాగా, ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో దాదాపు ఒకటిన్నర నెలల జాప్యంపై పలువురు నిపుణులు, సామాజిక కార్యకర్తలు జింద్ పోలీసులను ప్రశ్నించారు. పోక్సో (లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ) చట్టం కింద కేసు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నప్పటికీ ఎట్టకేలకు అది ప్రస్తుతం నెరవేరింది. జింద్ డిప్యూటీ కమిషనర్ ఎం ఇమ్రాన్ రజా నివేదికను ధృవీకరించారు. కమిటీ 390 మంది విద్యార్థుల నుంచి వాంగ్మూలాలను నమోదు చేసిందని ఆయన తెలిపారు.

బర్రెలక్కపై భౌతిక దాడిహేయమైన చర్య

- దుండగులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి : కేవీపీఎస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కొల్లాపూర్ నియోజక వర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న దళిత నిరుద్యోగ యువతి శిరీష (బర్రెలక్క)పై జరిగిన దాడిని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు గురువారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాన్‌వెస్లీ, టీ స్కైలాబ్ బాబు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజాస్వామ్య దేశంలో వయోజనురాలైన నిరుద్యోగ, దళిత యువతికి స్వేచ్ఛగా ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ఉందని గుర్తు చేశారు. అభ్యర్థి కుటుంబ సభ్యులపై భౌతిక దాడుల ద్వారా భయభ్రాంతులకు గురిచేయటమేంటని ప్రశ్నించారు. దళిత యువతని పోటీలో లేకుండా చేయాలని ప్రయత్నించడం తగదని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి భౌతిక దాడులు చేస్తున్నారని విమర్శించారు. దాడులకు పాల్పడిన దుండగులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసు ఉన్నతాధికారులు తక్షణమే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఈ దాడిని తీవ్రంగా ఖండించాలని కోరారు.

దుండగులపై కేసు నమోదు చేయాలి :డీహెచ్‌పీఎస్

శిరీష (బర్రెలక్క)పై జరిగిన దాడిని దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) తీవ్రంగా ఖండించింది.గురువారం ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు.దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వారిపై ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసునమోదు చేయాలని పోలీసు అధికారులను కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

రాజౌరిలో ఎన్‌కౌంటర్

- రెండో రోజూ కొనసాగిన ఎదురుకాల్పులు
- నలుగురు భారత ఆర్మీ సిబ్బంది మృతి

శ్రీనగర్ : జమ్మూలోని రాజౌరి జిల్లాలోని కలాకోట్ ప్రాంతంలోని గులాబ్‌ఘర్ అడవుల్లో ఉగ్రవాదులు, భద్రతా బలగాల మధ్య గురువారం రెండో రోజు కూడా ఎన్‌కౌంటర్ కొనసాగింది. ఇక్కడ బుధవారం తెల్లవారుజామున ఇద్దరు అధికారులతో సహా కనీసం నలుగురు భారతీయ ఆర్మీ జవాన్లు మరణించారని అధికారులు తెలిపారు. భారత సైన్యం యొక్క 16 కార్ప్స్ నుంచి ఒక ప్రకటన ప్రకారం.. నవంబర్ 19 న నిర్దిష్ట ఇంటెలిజెన్స్ ఆధారంగా బలగాలు జాయింట్ ఆపరేషన్ ప్రారంభించాయి. "నవంబర్ 22న తీవ్రమైన కాల్పులు జరిగాయి. ఉగ్రవాదులు గాయపడ్డారు. భారతీయ సైన్యం అత్యున్నత సంప్రదాయాలలో మహిళలు, పిల్లలకు నష్టాన్ని నిరోధించే ప్రయత్నంలో పరాక్రమం, త్యాగాల మధ్య కార్యకలాపాలు కొనసాగుతున్నాయి"అని ఆర్మీ ప్రతినిధి ఒకరు తెలిపారు. అధికారిక వర్గాల ప్రకారం.. జమ్మూ కాశ్మీర్ పోలీసులు, పారామిలటరీ సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) మోహరించాయి. ఎన్‌కౌంటర్ ఘటనను జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి చెందిన ముగ్గురు మాజీ ముఖ్యమంత్రులు గులాంనబీ ఆజాద్, మెహబూబా ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లా సహా ఈ ప్రాంత రాజకీయ నాయకులు తీవ్రంగా ఖండించారు.


అప్పటి నా బదిలీ దురుద్దేశపూరితం

మాజీ సీజేఐపై అలహాబాద్ హైకోర్టు సీజే ఆరోపణ

అలహాబాద్ : అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రితింకర్ దివాకర్ సంచలన ఆరోపణలు చేశారు. భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా తనను వేధించాలనే దురుద్దేశంతోనే 2018లో ఛత్తీస్‌గఢ్ హైకోర్టు నుండి బదిలీ చేశారని తెలిపారు. పదవీవిరమణ చివరి రోజున బుధవారం జరిగిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'అందరి సంతృప్తి మేరకు నేను ఛత్తీస్‌గఢ్ హైకోర్టులో 2018 అక్టోబర్ వరకూ న్యాయమూర్తిగా పనిచేశాను. ఆ సమయంలో హఠాత్తుగా కొన్ని ఘటనలు జరిగాయి. అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా నా మీద అధిక విశ్వాసం (వ్యంగ్యంగా) చూపారు. ఎందుకో నాకు ఇప్పటికీ తెలియదు. ఆయన నన్ను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేశారు. 2018 అక్టోబర్ 3న నేను బాధ్యతలు స్వీకరించాను. నన్ను వేధించే ఉద్దేశంతోనే నాకు బదిలీ ఆదేశాలు జారీ చేశారని అనుకుంటున్నాను' అని చెప్పారు.

కర్నాటకలో 90శాతం హామీలు అమలు

- విద్యుత్‌శాఖమంత్రి కేసీ.జార్జ్ వెల్లడి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కర్నాటకలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 90శాతం అమలు చేసినట్టు ఆ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కేసీ జార్జ్ వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన అన్ని విజ్ఞప్తులను తమ మ్యానిఫెస్టోలో పొందుపరిచినట్టు తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేతలు అజయ్ కుమార్, జెడి శీలం, సామ రామ్మోహన్‌రెడ్డి, వచన్‌కుమార్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. కర్నాటకలో ఐదు గ్యారంటీలిచ్చామనీ, వాటన్నింటినీ అమలు చేస్తామన్నారు. అన్న భాగ్య పథకం కింద 10 కిలోల బియ్యం హామీ ఇచ్చామనీ, కేంద్ర ప్రభుత్వం బియ్యం సరఫరా చేయకపోవడంతో పేదలకు బియ్యం డబ్బులు ఇస్తున్నట్టు తెలిపారు. కర్నాటకలో కరెంట్ లేదంటూ బీఆర్ఎస్ అబద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. కొన్ని అవాంతరాలొచ్చినా కూడా వాటిని అధిగమించి రైతులకు అవసరమైన కరెంట్ అందిస్తున్నట్టు వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇక్కడ 24 గంటల కరెంట్ ఇస్తున్నామని చెవుతున్నారంటే, అది గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కృషి ఫలితమేనన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఛత్తీస్‌గడ్ నుంచి పవర్ ఎందుకు కొంటుందని ప్రశ్నించారు. దాన్ని బట్టి ఇక్కడ పవర్ ఉత్పత్తి కావడం లేదనే కదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఛత్తీస్‌గడ్ డిస్కమ్స్ మూడువేల కోట్ల రూపాయల బకాయి ఉందన్నారు. వాటిని చెల్లించక పోవడంతో కరెంట్ సరఫరా ఆగిపోయిందని తెలిపారు. కర్నాటకలో కరెంట్ సరఫరాపై తాము చర్చకు సిద్ధమనీ, బీఆర్ఎస్ నేతలు సిద్ధమా? అని సవాల్ విసిరారు.

రేపు రాష్ట్రంలో రాహుల్ పర్యటన

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ శనివారం ఎన్నికల ప్రచారానికి రానున్నారు. మూడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో ఆయన ప్రసంగించనున్నారు. నాందేడ్ నుంచి హెలికాప్టర్‌లో 12 గంటలకు బోధన్‌కు చేరుకుని అక్కడ మాట్లాడుతారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో మధ్యాహ్నం రెండు గంటలకు ఆదిలాబాద్ సభలో, ఆ తర్వాత వేములవాడ సభలో ఆయన ప్రసంగిస్తారు.

త్వరలో 3-4 కొత్త బీమా ప్లాన్లు

రెండంకెల వృద్ధి లక్ష్యం : ఎల్‌ఐసి చైర్మెన్ సిద్ధార్థ వెల్లడి



న్యూఢిల్లీ : దిగ్గజ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) వచ్చే కొన్ని నెలల్లో 3-4 కొత్త బీమా ప్లాన్లను ఆవిష్కరించనున్నట్లు ప్రకటించింది. దీంతో నూతన ప్రీమియం వ్యాపారంలో రెండంకెల వృద్ధిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. "మేము రెండంకెల వద్ధిని అంచనా వేస్తున్నాము. వ్యక్తిగత రిటైల్ వ్యాపారంలో ఇటీవలి పరిస్థితులు పురోగమిస్తున్నందున నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించబోతున్నాము. మా నిబద్ధతను మరింత బలోపేతం చేయడానికి, మేము కొన్ని కొత్త ఆకర్షణీయమైన ఉత్పత్తులను ప్రారంభించబోతున్నాము." అని ఎల్ఐసి చైర్మన్ సిద్ధార్థ మొహంతి ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.

"డిసెంబర్ మొదటి వారంలో ఎల్ఐసి ఒక నూతన ప్లాన్‌ను ఆవిష్కరించనుంది. ఇది మార్కెట్లో పాలసీదారులను చాలా ఆకర్షించనుంది. ఇది హామీ ఇవ్వబడిన రాబడిని అందజేస్తుంది. మెచ్యూరిటీ తర్వాత పాలసీదారు జీవితకాల బీమా మొత్తంలో 10 శాతం పొందుతారు. ప్రతి ఒక్కరూ ఎంత చెల్లిస్తున్నారో..?, 20-25 సంవత్సరాల తర్వాత పొందే రాబడిని తెలుసుకోవాలని భావిస్తున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని రూపొందిస్తున్న కొత్త ప్లాన్ మార్కెట్‌లో ఆదరణను పొందనుంది. దీనిపై అదనంగా రుణ సదుపాయం, ముందస్తు ఉపసంహరణ కూడా కొత్త ఉత్పత్తిలో ఫీచర్‌గా ఉండనుంది." అని సిద్ధార్థ తెలిపారు. పాలసీదారులు, వాటాదారుల ఆసక్తి మేరకు నూతన పాలసీలో గ్యారంటీ రిటర్న్స్ ఉండటంతో పాలసీదారులకు లబ్ధి చేకూరనుందన్నారు. తమ సంస్థలో పాలసీదారులే అధికంగా వాటాదారులుగా ఉన్నారని ఆయన గుర్తు చేశారు. కొత్త బిజినెస్ ప్రీమియంలో రెండంకెల వృద్ధిని సాధించేందుకు ప్రస్తుత ఆర్థిక సంవత్సంలోనే మరో 2-3 పాలసీలను ప్రారంభించనున్నట్లు మహంతి తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) ప్రథమార్థంలో ఎల్ఐసి కొత్త వ్యాపార ప్రీమియం ఆదాయం (వ్యక్తిగత) విభాగం 2.65 శాతం వృద్ధితో రూ. 25,184 కోట్లకు చేరింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్థంలో ఎల్ఐసి రికార్డ్ స్థాయిలో రూ.17,469కోట్ల లాభాలు ఆర్జించింది. గతేడాది ఇదే కాలంలో రూ.16,635 కోట్ల లాభాలు నమోదు చేసింది.

ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్‌ల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మాజీ సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా శ్యామ్‌సుందర్‌రెడ్డిని గురువారం జరిగిన ఎసోసీయేషన్ ఎన్నికల్లో ఎన్నుకున్నారు. ఆర్మ్‌డ్ పోలీసు ఫోర్సెస్‌ల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవాలని ఒక ప్రకటనలో ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. దేశంలోనే మొదటి సారిగా తమ అసోసియేషన్‌ను తెలంగాణలో ఎన్నికలు జరిగాయని తెలిపారు. ఎన్నికలకు రిటర్నింగ్ అధికారిగా భగవంతు, విధులు నిర్వహించారని పేర్కొన్నారు.

సీఎంఆర్ బియ్యం డిసెంబర్ 31 వరకు అందించాలి

- ఎఫ్‌సీఐకి రాష్ట్రం నుంచి 20 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్
- సకాలంలో బియ్యాన్ని అందించని మిల్లర్లకు వర్షాకాలం వరి ధాన్యాన్ని నిలిపివేయండి : రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ అనిల్ కుమార్



నవతెలంగాణ- కందనూలు

జిల్లాలో 2022-23 రబీ, ఖరీఫ్ సంవత్సరానికి సంబంధించిన సీఎంఆర్ బియ్యాన్ని సంబంధిత మిల్లర్లు డిసెంబర్ 31 నాటికి అందించాలని అధికారులకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ అనిల్ కుమార్ ఆదేశించారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ నందు జిల్లాలోని మిల్లర్లు, సంబంధిత శాఖ అధికారులతో గత ఖరీఫ్, రబీ, 2022 -23 సీఎంఆర్ బియ్యంపై నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావుతో కలసి ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఖరీఫ్, రబీ 2022-23 ఏడాదిలో.. నాగర్ కర్నూల్ జిల్లాలో 109 మిల్లులకు 2,99,663 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం అందించినట్టు తెలిపారు. మిల్లుల నుంచి 2,15,098 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం ఎఫ్‌సీఐకి అందించాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం 23శాతం అంటే 45,645 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మాత్రమే అందించి రాష్ట్రంలో జిల్లా చివరి స్థానంలో ఉందని మిల్లర్లపై అసహనం వ్యక్తం చేశారు. డిసెంబర్ 31 నాటికి 1,55,953 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని అందించాలని ఆదేశించారు. మిల్లర్లు సీఎంఆర్ బియ్యానికి సంబంధించి వ్యయపట్టికలు సరిచూసుకోవాలని, ఎప్పటికప్పుడు సంబంధిత నివేదికలను కార్యాలయంలో అందించాలని తెలిపారు. అదేవిధంగా 2021 రబీకి సంబంధించి 6,900 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం కూడా ఇప్పటివరకు ఎఫ్‌సీఐకి పెట్టని మిల్లులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం, ఎఫ్‌సీఐ.. నుంచి 20 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ తీసుకునేందుకు అనుమతిచ్చిందన్నారు. అనంతరం నెల్లికొండలోని సత్యసాయి బాయిల్డ్ రైస్ మిల్లును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిల్లులో ఉన్న వరి ధాన్యం, బియ్యం విలువలను పరిశీలించారు. సమావేశంలో డీఎస్ఓ స్వామి, సివిల్ సప్లై డీఎం బాల్‌రాజ్, రాజేందర్, జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి రవి, నవీన్, హకీం రాజేష్ ,ప్రతాపరెడ్డి మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈపీఎస్ పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ.9 వేలు అమలు చేయాలి

- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు టాప్రా వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలోని ఈపీఎస్-95 పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ.తొమ్మిది వేలు అమలు చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ల అసోసియేషన్ (టాప్రా) కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను గురువారం టాప్రా ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రాన్ని సమర్పించింది. దశాబ్దాలుగా పెరగని పెన్షన్‌తో సతమతమవుతున్న ఈపీఎస్-95 పెన్షన్ దారులను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేసింది. కనీస పెన్షన్ రూ.తొమ్మిది వేలకు పెంచి, దానిపై కరువుభత్యం చెల్లించాలని కోరారు. హయ్యర్ పెన్షన్‌పై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలనీ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువుభత్యం ప్రకటించిన ప్రతిసారీ ఈపీఎస్-95 పెన్షన్ దారులకూ కరువుభత్యం ప్రకటించాలని సూచించింది. వారికి ఉచిత వైద్య సహాయం అందించాలనీ, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న "ఆసరా" పెన్షన్‌లను ఈపీఎస్-95 పెన్షనర్లకూ ఇవ్వాలని కోరింది. కేరళలో ఇలా అమలవుతున్నదని గుర్తు చేసింది. సీనియర్ సిటిజన్లకు రైలు ప్రయాణంలో రాయితీని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో టాప్రా నాయకులు బాలగంగాధర్, విజయ్ కుమార్, నిరంజన్, అశోక్, రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మొగులు.. గుబులు..

కొనుగోలు కేంద్రాల్లో కుప్పలు తెప్పలుగా ధాన్యం రాశులు

- కరీంనగర్ జిల్లాలో కొనుగోలు లక్ష్యం 4.5లక్షల మెట్రిక్‌టన్నులు
- ఇప్పటివరకు సేకరించిన ధాన్యం లక్ష మెట్రిక్‌టన్నుల మాత్రమే
- ప్యాడీ సెంటర్ల వద్ద ఆందోళనలో రైతాంగం

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఈ వానాకాలం రైతాంగానికి కలిసొచ్చింది. సాగు ప్రారంభంలో కొంత వర్షాభావ పరిస్థితులు వెంటాడినా తీరా జులై, ఆగస్టు చివరి వారం వరకు కురిసిన భారీ వర్షాల తరువాతనే నాట్లు ముమ్మరం చేసుకున్నారు. దానికితోడు పెద్దగా తెగుళ్ల బెడద లేకుండా కాలం కలిసొచ్చి ఎకరాకు 35 నుంచి 40 బస్తాలపైనే ధాన్యం దిగుబడి రావడంతో రైతులంతా సంతోషించారు.

తీరా కోత సమయానికి రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు రావడంతో అధికారులంతా ఎలక్షన్ ఏర్పాట్ల చుట్టే తిరిగారు. దాంతో తీరిగ్గా గత నెల 26న ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లు సంబంధిత అధికారులతో ధాన్యం సేకరణపై ప్రణాళికలు రూపొందించారు. దాంతో నవంబర్ మొదటివారం తరువాతనే ప్యాడీ సెంటర్లు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం కోతలన్నీ పూర్తయి ధాన్యమంతా కల్లాలు, ప్యాడీ సెంటర్లలో ఆరబెట్టుకోగా.. గురువారం సాయంత్రం నుంచి వాతావరణం చల్లబడి అక్కడక్కడా జల్లులు పడుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

కరీంనగర్ జిల్లాలో 335 ధాన్యం కేంద్రాలకు 332 కేంద్రాలను ప్రారంభించారు. 321 కేంద్రాల్లో ధాన్యం సేకరిస్తున్నారు. ఇందులో ఐకేపీ 50,



పీఏసీఎస్ 233, డీసీఎమ్‌ఎస్ 49, హెచ్‌ఏసీఏ 3 కేంద్రాలు ఉన్నాయి. ఈ కేంద్రాల ద్వారా 16,221 మంది రైతుల నుంచి బుధవారం వరకు 97,523మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారు. గురువారం 9276 మెట్రిక్‌టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. ప్రస్తుతం జిల్లాలో వానాకాలం సీజన్ పంటంతా కోత పూర్తయింది. ధాన్యం రాశులన్నీ కల్లాలు, ప్యాడీ సెంటర్లలో ఆరబోసి ఉన్నాయి. ఈ పది రోజుల కాలంలో ప్రారంభించిన కొనుగోలు కేంద్రాల ద్వారా కేవలం 16,221 మంది రైతుల నుంచి 97,523 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే ప్రభుత్వం సేకరించింది.

మిగతా సుమారు 3.5లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం అంతా ఆరబోసి ఉంది. ఈ క్రమంలో గురువారం సాయంత్రం నుంచి వాతావరణం చల్లబడిపోయింది. పక్క జిల్లా వరంగల్‌లో ఉదయం నుంచి వర్షం పడుతుండగా.. మెల్లగా దాని సరిహద్దులోని హుజూరాబాద్ నియోజకవర్గం మీదుగా చిరుజల్లులు పడుతున్నాయి. దీంతో ప్రకృతిపరంగా ఏ కష్టమూ, నష్టమూ లేకుండా చేతికొచ్చిన పంట.. ఇప్పుడు వర్షాలు ఊపందుకుంటే పరిస్థితి ఏంటనే ఆందోళనలో రైతులు పడ్డారు. గత యాసంగిలో సాగు ప్రారంభంలో, కోతల సమయంలో కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయారు. ఇప్పుడు చేతికొచ్చిన పంట నీటిపాలవుతుందేమోనన్న బెంగతో ఉన్నారు.

బీసీలు రాజ్యాధికారం చేపట్టాలి

'ధరణి' ఫెయిల్ అని రాష్ట్ర ప్రభుత్వమే చెప్పింది

- నీళ్లు, నిధులు, నియామకాలు సాధనే జనసేన లక్ష్యం
- ధర్మ యుద్ధం చేసేందుకే బీజేపీకి మద్దతు : ఎన్నికల ప్రచార సభల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్



నవతెలంగాణ-కొత్తగూడెం/సూర్యాపేట

రాష్ట్రంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ఫెయిలయిందని ప్రభుత్వమే చెప్పిందని, రైతులకు ఉపయోగం లేని ఈ ధరణిని ఎత్తివేయాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీలు రాజ్యాధికారం చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, జనసేన పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని చెప్పారు.బీజేపీకి మద్దతుగా గురువారం కొత్తగూడెం, సూర్యాపేట ఎన్నికల ప్రచార సభల్లో పవన్‌కళ్యాణ్ పాల్గొన్నారు. కొత్తగూడెం సింగరేణి ప్రకాశం స్టేడియంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి ఒక బీజేపీతోనే సాధ్యమన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితోనే ఆంధ్రాలో రౌడీలు, గుండాలను ఎదుర్కొంటున్నానని చెప్పారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని చెప్పారు. రాష్ట్రంలో 19 లక్షల మంది కౌలు రైతులు ఉంటే.. లేరని చెప్పాడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు కల్పించాల్సిన అవసరం పాలకులపై ఉందని తెలిపారు. అభివృద్ధి అంతా హైదరాబాద్ చుట్టే జరుగుతుందని, రాష్ట్రంలో ఇతర ప్రాంతాలు అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం విఫలం అయిందని చెప్పారు. ఎకరం భూమి రూ.100 కోట్లు అయిందని చెప్పారు.

నీళ్లు, నిధులు, నియామకాలు సాధనే జనసేన లక్ష్యం

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో జరిగిన రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ.. నీళ్ళు, నియామకాలు, నిధులు సాధనకు జనసేన పాటుపడుతుందని తెలిపారు. నల్లగొండ జిల్లాలో తమ్ముడు సినిమా విజయవంతానికి వచ్చినప్పుడు ఫ్లోరోసిస్ బాధితులను చూడగానే తన మనసు కలచి వేసిందన్నారు. అదే 2008లో జనసేన పార్టీ స్థాపనకు మూల కారణమైందన్నారు. 2009లో నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్ గ్రామాల్లో తిరిగి వాటర్ ప్లాంట్స్ పెట్టేందుకు ముందుకు వస్తే స్థానిక రాజకీయ శక్తులు అడ్డుకున్నాయని విమర్శించారు. తనపై ఎక్కువగా ప్రభావం చూపింది గద్దర్ మాటలేని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీతో కలిసి 100 స్థానాల్లో పోటీ చేస్తుండగా, జనసేన 8 స్థానాల్లో పోటీలో ఉందన్నారు. డబల్ ఇంజన్ సర్కారు దిశగా జనసేన కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

గచ్చిబౌలి పరిధిలో రూ.5కోట్లు పట్టివేత

- ముగ్గురు అరెస్ట్

నవతెలంగాణ-మియాపూర్

రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలి పోలీసుస్టేషన్‌లో పరిధిలో అక్రమంగా తరలిస్తున్న రూ.5 కోట్ల నగదును పోలీసులు పట్టుకొని ముగ్గురిని అరెస్టు చేశారు. గచ్చిబౌలి సీఐ జాన్సన్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్నికల తనిఖీల్లో భాగంగా కొండాపూర్ బొటానికల్ గార్డెన్ రోడ్‌లోని గచ్చిబౌలిలో పోలీసులు వాహనాల తనిఖీల్లో భాగంగా.. ఆటుగా వచ్చిన మారుతి బ్రీజా కారును తనిఖీ చేశారు. ఆ కారులో రూ.5 కోట్ల నగదును గుర్తించారు. డబ్బు తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులు దుగయ్య సంతోష్‌రావు, ముత్యాల నరేష్, చీటి సంపత్ రావును డబ్బు వివరాలను అడిగి విచారించారు. కాగా, వాటికి సంబంధించిన ఎలాంటి పత్రాలు చూపించకపోవడంతో ఆ డబ్బును సీజ్ చేసి వారిని అరెస్ట్ చేశారు. డబ్బును ఐటీ శాఖ అధికారులకు అప్పగించారు. కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్టు సీఐ తెలిపారు.

ఎంఐఎం అరాచకాలను అడ్డుకుంటా

ఫిరోజ్ ఖాన్

- కాంగ్రెస్‌కు టీడీపీ మద్దతు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎంఐఎం అరాచకాలను అడుకుంటానని కాంగ్రెస్ పార్టీ నాంపల్లి నియోజకవర్గం అభ్యర్థి ఫిరోజ్ ఖాన్ తెలిపారు. నాంపల్లి నియోజకవర్గం టీడీపీ ఇన్ ఛార్జి బాలకిషన్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు ఫిరోజ్‌ఖాన్‌కు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఫిరోజ్‌ఖాన్ మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీల సహకారంతో ఎంఐఎం దోపిడీ, అరాచకాలకు పాల్పడుతున్నదని విమర్శించారు. ఎంఐఎం ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

వరికెపుడిసెల లిఫ్ట్‌పై కేఆర్ఎంబీకి ఫిర్యాదు

- అభ్యంతరాలతో తెలంగాణ లేఖ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఏపీ ఇటీవల శంకుస్థాపన చేసిన వరికెపుడిసెల ఎత్తిపోతల పథకంపై తెలంగాణ సాగునీటి శాఖ, కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేసింది. ఈమేరకు ఈనెల 21న లేఖ రాసింది. అభ్యంతరాలను కూలంకషంగా లేఖలో వివరించింది. నిబంధనలకు విరుద్ధంగా ఏపీ సర్కారు ఈ ప్రాజెక్టును చేపట్టిందన్నారు. రెండు భాగాలుగా ప్రాజెక్టును నిర్మించేందుకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈనెల 15న శంకుస్థాపన చేశారని గుర్తు చేసింది. దాదాపు రూ. 4100 కోట్లతో వరికెపుడిసెల లిఫ్ట్‌ను నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారని తెలంగాణ సాగునీటి శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ సి.మురళీధర్ తెలిపారు. 1.57 టీఎంసీలతో సాగునీటి, తాగునీటి అవసరాలను నెరవేర్చుకునేందుకు ఈప్రాజెక్టును చేపట్టినట్టు చెప్పారు. తద్వారా 25 వేల ఎకరాలకు ప్రయోజనం కలగనుందన్నారు. పునర్విభజన చట్టంలోని 11వ షెడ్యూల్‌ను ఉల్లంఘించారని చెప్పారు. ఈ తరహా ప్రాజెక్టును చేపట్టాలంటే ముందుగా అపెక్స్ కౌన్సిల్ అనుమతి అవసరమని అభిప్రాయపడ్డారు. సీడబ్ల్యూసీ, కేఆర్ఎంబీ అనుమతులు సైతం లేవన్నారు. కేంద్రజలశక్తి శాఖ ఈ విషయమై దృష్టిపెట్టి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే ప్రస్తుతం జరుగుతున్న ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం జరిగితే సహించబోమని హెచ్చరించారు.

ఊపిరితిత్తుల వ్యాధులపై జాతీయ సదస్సు

- నవంబర్ 30 నుంచి డిసెంబర్ 3 వరకు నిర్వహణ : ఐసీఎస్, ఎన్‌సీసీపీ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇండియన్ చెస్ట్ సొసైటీ (ఐసీఎస్), నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ ఛాతీ వైద్యుల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నవంబర్ 30 నుంచి డిసెంబర్ 3 వరకు ఊపిరితిత్తుల వ్యాధులపై వార్షిక జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఉస్మానియా మెడికల్ కాలేజీ పల్మనాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎం.నరేందర్ తదితరులు సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆ సదస్సులో ప్రపంచవ్యాప్తంగా 2,500 మంది పాల్గొంటారని తెలిపారు. శ్వాసకోశ వ్యాధుల నిర్ధారణ, నివారణ, నిర్వహణ, చికిత్సలో తాజా పురోగతులపై పరస్పరం అవగాహన పెంచుకోవడం సదస్సు లక్ష్యమని చెప్పారు. శాస్త్రీయ ఎజెండాలో వంద సెషన్లు ఉంటాయనీ, వీటికి 60 మంది అంతర్జాతీయ, 460 మంది జాతీయ అధ్యాపకులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి. శ్రీనివాస్, కన్సల్టెంట్ పల్మోనాలజిస్ట్ డాక్టర్ ఎం.రాజీవ్ తదితరులు పాల్గొన్నారు. ఆర్గనైజింగ్ టీంలో చైర్మెన్ డాక్టర్ ఎం.విజయకుమార్, కార్యదర్శి డాక్టర్ శుభాకర్ కంది, కోశాధికారి డాక్టర్ ఎం.నరేందర్ తదితరులున్నారు.

వనరుల దోపిడీకి పాల్పడుతున్న కేసీఆర్ ప్రభుత్వం

- ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడంలో విఫలం
- ప్రత్యేక రాష్ట్రం ఒక్కరితోనే రాలేదు : తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోదండరాం


నవతెలంగాణ - జమ్మికుంట

తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం వనరుల దోపిడీకి పాల్పడుతూ సహజ వనరులను విధ్వంసం చేస్తున్నదని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కేవలం కేసీఆర్ ఒక్కరితోనే రాలేదని, యావత్ తెలంగాణ ప్రజలంతా కలిసి పోరాడితేనే వచ్చిందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను సోనియా గాంధీ నెరవేర్చారని తెలిపారు. మిగులు రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చాడని విమర్శించారు. దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు కేవలం కాగితాలకే పరిమితమైందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఫలితంగా నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇంకా రెండు లక్షల ఉద్యోగ ఖాళీలు ఉన్నాయన్నారు. నిరుద్యోగ సమస్య యువతను శక్తిహీనులను చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను ఇంజినీర్లు కాకుండా కేసీఆర్ కట్టిండు కాబట్టే దస్కీ పోయిందన్నారు. లిక్కర్ కేసులో కవితను బీజేపీ ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయలేదో చెప్పాలన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒకటేనన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలతో తెలంగాణ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రజాస్వామిక తెలంగాణ ఏర్పాటుకు రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని, నిరంకుశ పాలనను అంతమొందించి.. అసమానతలు లేని తెలంగాణ ఏర్పాటు కోసమే కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు. హుజురాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్‌బాబును గెలిపించాలని ప్రజలను కోరారు.

ఇందిరమ్మ రాజ్యమంటే ఇష్టం లేని పెండ్లి చేసుడు...

కాదంటే కాల్చి చంపుడే....

- కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశారా? : కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇందిరమ్మ రాజ్యమంటే ఇష్టం లేని పెళ్లి చేసుడు...కాదంటే కాల్చి చంపుడేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఒక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను బలవంతంగా ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన పాపం కాంగ్రెస్ పార్టీదేననీ, ఆ పార్టీ కారణంగానే తెలంగాణ అరిగోసలు పడ్డదని తెలిపారు. అలాంటి రాజ్యం మళ్లీ తెస్తామని ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే చెబుతున్నారనీ, అంత ఇష్టంగా ఉంటే కర్ణాటకలో అలాంటి పాలన చేసుకోవాలే తప్ప తెలంగాణకు అక్కర్లేదన్నారు. గురువారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం సాధించిన విజయాలపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 55 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అంటే నెర్రలు వేసిన భూములు, విద్యుత్ కోతలు, రైతుల ఆత్మహత్యలు, మహబూబ్‌నగర్ అంటే వలసలు, నల్లగొండ అంటే ఫ్లోరోసిస్ అని ఎద్దేవా చేశారు. తెలంగాణ వచ్చాక బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేండ్లలో కోవిడ్-19 కారణంగా రెండేండ్లు, ఎన్నికలకు మరో ఏడాది పోనూ నికరంగా పాలించిన ఆరున్నరేండ్లలో తెలంగాణ ముఖచిత్రం మారిందని తెలిపారు. మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు ఎన్ని భర్తీ చేశారు..? అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ జనాభా 4 కోట్లుండగా, పదేండ్ల కాలంలో 1,60,083 ఉద్యోగాలు భర్తీ చేసినట్టు కేటీఆర్ తెలిపారు. రాజస్థాన్‌లో ఎనిమిదిన్నర కోట్ల జనాభా, గుజరాత్‌లో ఆరు కోట్ల జనాభా ఉన్నప్పటికీ ఆ స్థాయిలో ఉద్యోగాలు భర్తీ చేయలేదన్నారు. అలాంటి పార్టీల నాయకులకు బీఆర్ఎస్‌ను విమర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము భర్తీ చేసిన ఉద్యోగాల వివరాలతో వెబ్ సైట్‌లో పెట్టామనీ, అవి వాస్తవాలు కాదని చెప్పే దమ్ముందా? ... అని కాంగ్రెస్, బీజేపీ నాయకులకు సవాల్ విసిరారు. ప్రయివేటు రంగంలో లక్షల ఉద్యోగాలు సృష్టించి, ఉపాధి కల్పించామని కేటీఆర్ తెలిపారు. తలసరి ఆదాయం, జీఎస్డీపీ పెంచామనీ, పేదరికాన్ని తగ్గించామనీ, వేగంగా వికేంద్రీకరణ చేశామని కేటీఆర్ తెలిపారు. ధాన్యం దిగుబడి, పంటల విస్తీర్ణం పెరిగిందన్నారు. ఇంటింటికి తాగునీరు సరఫరా అవుతుందన్నారు. చెరువుల పునరుద్ధరణ, పల్లె ప్రగతితో గ్రామాల స్వరూపం మారిందని చెప్పారు. మత్స్యసంపద పెరిగిందన్నారు. కాళేశ్వరం పూర్తి చేశామనీ, మరో ఏడాదిలో పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు వంటి పథకాలు మ్యానిఫెస్టోలో పెట్టకుండానే అమలు చేసినట్టు గుర్తుచేశారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమే

- తెలంగాణ గొంతు కేసీఆర్‌ను పీకేసే కుట్ర
- రూ.4వేల కోట్లతో హుజూర్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధి : బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఆగమవుతామని, నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్‌తో ప్రజలు ఆగమయ్యారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణకున్న ఒకే ఒక గొంతు కేసీఆర్ అని, ఆయన్ను తెలంగాణ దాటి రాకుండా చూసుకోవాలన్నదే రాహుల్ గాంధీ, మోడీ కుట్ర అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్, నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గాల్లో నిర్వహించిన రోడ్ షోల్లో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ఒక్క ఛాన్స్ ఇవ్వాలని అడుగుతుందని, ఒక్క ఛాన్స్ కాదు 11 ఛాన్సులు ఇచ్చిన జిల్లాలో ఫ్లోరోసిస్, సాగు, తాగునీటి సమస్యను పరిష్కరించలేదన్నారు. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.12వేల కోట్లతో ప్రాజెక్టుల నిర్మాణం, జిల్లాలో ఫ్లోరోసిస్ నిర్మూలన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. అసైన్డ్ భూమి పట్టాదారులకు హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, లిఫ్టులు పూర్తి కావాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

రూ.4వేల కోట్లతో హుజూర్‌నగర్ నియోజకవర్గం అభివద్ధి

హుజూర్‌నగర్‌లో ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి చేయలేని అభివృద్ధిని ఎమ్మెల్యే సైదిరెడ్డి చేశాడని కేటీఆర్ అన్నారు. నూతన ఆర్డీవో, ఈఎస్ఐ ఆస్పత్రి, నేరేడుచర్లను నూతన మున్సిపాలిటీగా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఆయకట్టు చివరి భూములకు నీరు అందాలనే ఆలోచనతో రూ.1770 కోట్లతో ముత్యాల బ్రాంచ్ జాన్‌పహాడ్ లిఫ్టులను నూతనంగా ఏర్పాటు చేశామన్నారు. ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఏర్పాటుచేసిన లిఫ్టులు చాలావరకు మరమ్మతులకు నోచుకోకపోవడంతో తిరిగి ఆ లిఫ్టును మరమ్మతు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

రాజస్థాన్‌లో ముగిసిన ప్రచారం

రేపే 199 స్థానాలకు పోలింగ్...బరిలో 1863 మంది అభ్యర్థులు..



జైపూర్: రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారాలు గురువారంతో ముగిశాయి. ఇకపై ఆయా పార్టీల అభ్యర్థులు ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లకు విజ్ఞప్తి చేయనున్నారు. రాజస్థాన్‌లోని మొత్తం 200 అసెంబ్లీ స్థానాల్లో 199 స్థానాలకు నవంబర్ 25న(శనివారం) ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఈ స్థానాల్లో 5,25,38,105 మంది ఓటర్లు, 1863 మంది అభ్యర్థులు ఉన్నారు..

నిబంధనల ప్రకారం ఇప్పుడు ఎన్నికలకు సంబంధించి ఎలాంటి బహిరంగ సభ, ఊరేగింపు నిర్వహించరాదు. ఇప్పుడు ఎన్నికలకు సంబంధించిన ఏదైనా విషయాన్ని ఓటింగ్‌కు ముందు టెలివిజన్ లేదా మరే ఇతర మాధ్యమం ద్వారా ప్రజలకు ప్రసారం చేయలేరు.

ఎవరైనా ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే రెండేండ్ల వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించనున్నట్టు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ప్రవీణ్ గుప్తా తెలిపారు.

ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత ఆ నియోజకవర్గంలోని ఓటరు లేదా అభ్యర్థి లేదా ఎంపీ లేదా ఎమ్మెల్యే కాని రాజకీయ వ్యక్తి ఎవరూ ఆ అసెంబ్లీ నియోజకవర్గంలో నివసించకూడదని ఎన్నికల సంఘం ఆదేశించింది.

రాష్ట్రంలో ప్రధాన పోటీ అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీజేపీ ల మధ్యే ఉంటుందని భావిస్తున్నారు. ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ,అమలు చేసిన సంక్షేమ పథకాలపై కాంగ్రెస్ ప్రచారాన్ని కేంద్రీకరించింది. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఏడు గ్యారంటీలను ప్రకటించగా, రాష్ట్రంలో నేరాలు, బుజ్జగింపులు, అవినీతి , పేపర్ లీకేజీల వంటి అంశాలపై కాంగ్రెస్‌పై బీజేపీ ఎక్కుపెట్టింది.

కాంగ్రెస్ తరపున ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, ఇతర నేతలు పలు ఎన్నికల సభల్లో ప్రసంగించారు. బీజేపీ ప్రచారమంతా ప్రధాని మోడీ మీదే వేసుకుని..అంతా తానే అన్నట్టుగా వ్యవహరించారు. అలాగే, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రులు స్మృ ఇరానీ, రాజ్‌నాథ్ సింగ్ కూడా చాలా చోట్ల బహిరంగ సభలు నిర్వహించారు.

రాష్ట్రంలో 200 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి, అయితే కరణ్‌పూర్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి గుర్మీత్ సింగ్ కున్నార్ కన్నుమూశారు, దీని కారణంగా 199 స్థానాలకు పోలింగ్ జరుగుతుంది.



నవచిత్రం

పక్కా కమర్షియల్ సినిమా

పంజా వైష్ణవ్ తేజ్, శ్రీలీల జంటగా నటించిన 'ఆదికేశవ' వంటి యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో శ్రీకాంత్ ఎన్ రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మించారు. జోజు జార్జ్, అపర్ణా దాస్ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రం ఈనెల 24న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం ఈ మూవీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. హీరో పంజా వైష్ణవ్ తేజ్ మాట్లాడుతూ, 'ఇది పూర్తిస్థాయి మాస్ సినిమా అయినప్పటికీ కథలో కొత్తదనం ఉంటుంది. కథ విన్నప్పుడే ఇలాంటి పాయింట్ ఎవరూ టచ్ చేయలేదు అనిపించింది. ఇందులో కామెడీ, సాంగ్స్, విజువల్స్, ఫైట్స్ అన్నీ బాగుంటాయి. ప్రేక్షకులు ఓ మంచి సినిమా చూశామనే ఆనందంతో థియేటర్ల నుంచి బయటకు వస్తారు. పతాక సన్నివేశాలు బాగుంటాయి. క్లైమాక్స్ ఫైట్ చిత్రీకరణ ఛాలెంజింగ్‌గా అనిపించింది. యాక్షన్ సన్నివేశాలు కథలో భాగంగానే ఉంటాయి. వాటిని సాధ్యమైనంత మేర సహజంగానే చిత్రీకరించాం. ఫైట్స్ ఎక్కడా ఓవర్ ది బోర్డ్ ఉండవు. అవుట్ పుట్ మా అందరికీ చాలా బాగా నచ్చింది. సినిమా పట్ల టీం అంతా ఎంతో నమ్మకంగా ఉన్నాం. ప్రేక్షకులకు కూడా సినిమా నచ్చుతుందని భావిస్తున్నాం' అన్నారు.



సూర్యదేవర నాగవంశీ, పంజా వైష్ణవ్ తేజ్, శ్రీకాంత్ ఎన్ రెడ్డి

'ఈ సినిమా విజయం పట్ల చాలా నమ్మకంగా ఉన్నాం. విడుదలకు ముందురోజు సాయంత్రం తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియర్ షోలు వేయాలని నిర్ణయించుకున్నాం. మొదటి షో తిరుపతిలోని సంధ్య థియేటర్‌లో మొదలవుతుంది. ముందు రోజే షోలు వేయాలని నిర్ణయం తీసుకున్నామంటే ఈ సినిమా పట్ల మేము ఎంత నమ్మకంగా ఉన్నామో అర్థం చేసుకోవచ్చు. రోజురోజుకి ఈ సినిమా పట్ల ప్రేక్షకుల్లో ఆసక్తి పెరుగుతోంది. సోషల్ మీడియా రీల్స్‌లో కూడా ఈ సినిమాలోని పాటలు మారుమోగిపోతున్నాయి' అని నిర్మాత సూర్యదేవర నాగవంశీ అన్నారు.

దర్శకుడు శ్రీకాంత్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ, 'నాకు కమర్షియల్ దర్శకుడిగా పేరు తెచ్చుకోవాలని ఉంది. ఇది కామెడీ, ఎమోషన్, యాక్షన్ అన్నీ సరిగ్గా కుదిరిన కమర్షియల్ సినిమా' అని చెప్పారు.

సీఎం కేసీఆర్ దళిత విద్రోహి

- బీఎస్పీని గెలిపిస్తే ప్రవీణ్ కుమారే ముఖ్యమంత్రి
- ఉత్తర ప్రదేశ్‌లో మాదిరిగా పేదల అభివృద్ధికి కృషి

పెద్దపల్లి సభలో బీఎస్పీ జాతీయ అధ్యక్షులు మాయావతి



నవతెలంగాణ - పెద్దపల్లి

రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత ద్రోహిగా పనిచేస్తున్నారని బీఎస్పీ జాతీయ అధ్యక్షులు, యూపీ మాజీ ముఖ్యమంత్రి మాయావతి అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులను ముఖ్యమంత్రి చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి, తానే ముఖ్యమంత్రి అయి తన కుటుంబ సభ్యులను మంత్రులుగా చేసుకున్నారని విమర్శించారు. పేదల సమస్యలపై బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం కోసం ప్రజలను చైతన్యవంతం చేసేందుకు తన ఐపీఎస్ పదవికి రాజీనామా చేసి బీఎస్పీ పార్టీలో చేరి పనిచేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై కేసీఆర్ తప్పుడు కేసులు పెట్టారని మండిపడ్డారు. తెలంగాణలో బీఎస్పీ పార్టీని గెలిపిస్తే ప్రవీణ్ కుమార్‌ను ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించారు.

మండల్ కమిషన్‌ను ఆపింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో బీఎస్పీ అధికారంలో ఉన్నపుడు భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీ చేశామన్నారు. తెలంగాణలో కూడా బీఎస్పీ అధికారంలోకి వచ్చిన తర్వాత భూ పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. సభలో బీఎస్పీ జాతీయ కోఆర్డినేటర్ ఎంపీ రాంజీ, రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ మంద ప్రభాకర్, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పెద్దపెల్లి బీఎస్పీ అభ్యర్థి దాసరి ఉష, మంథని అభ్యర్థి చల్లా నారాయణరెడ్డి, రామగుండం బీఎస్పీ అభ్యర్థి అంబటి నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటలు

క్వార్టర్స్‌లో సాత్విక్ జోడీ

- హెచ్.ఎస్ ప్రణయ్ ముందంజ
- చైనా మాస్టర్స్ సూపర్ 750



షెంజెన్ (చైనా) : చైనా మాస్టర్స్ సూపర్ 750 టోర్నీలో భారత డబుల్స్ జోడీ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడీ సహా హెచ్.ఎస్ ప్రణయ్ క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించారు. పురుషుల డబుల్స్‌లో ఆసియా క్రీడల గోల్డ్ మెడలిస్ట్ భారత జోడీ 21-15, 21-16తో వరుస గేముల్లో జపాన్ జోడీ అకిరా, సైటోలను చిత్తు చేసింది. 46 నిమిషాల్లోనే ముగిసిన ప్రీ క్వార్టర్‌ఫైనల్లో సాత్విక్, చిరాగ్‌లు అలవోక విజయం సాధించారు. టాప్ సీడ్ భారత జోడీకి తొలి గేమ్ ప్రథమార్థంలో 9-9 వరకు పోటీ ఇచ్చిన జపాన్ షట్లర్లు.. ఆ తర్వాత చేతులెత్తేశారు. ఇక రెండో గేమ్‌లో మనోళ్లకు ఎదురేలేదు. 11-6తో విరామ సమయానికి ఆధిక్యం సాధించిన సాత్విక్, చిరాగ్ అదే దూకుడుతో క్వార్టర్‌ఫైనల్లో కాలుమోపారు. నేడు సెమీస్ బెర్త్ కోసం ఇండోనేషియా జోడీ లియో, డానియల్‌తో సాత్విక్, చిరాగ్‌లు పోటీపడనున్నారు.

పురుషుల సింగిల్స్ విభాగంలో హెచ్.ఎస్ ప్రణయ్ మెప్పించాడు. ఎనిమిదో సీడ్ ప్రణయ్ 21-12, 21-18తో వరుస గేముల్లో డెన్మార్క్ షట్లర్ మాగ్నస్ జొహన్సెన్‌ను ఓడించాడు. 40 నిమిషాల్లో ముగిసిన ప్రీ క్వార్టర్స్ మ్యాచ్‌లో ప్రణయ్ సత్తా చాటాడు. తొలి గేమ్‌లో ఆరంభం నుంచీ ప్రణయ్ దూకుడుగా ఆడాడు. ఆద్యంతం ఆధిక్యంలో నిలిచాడు. ఎక్కడా మాగ్నస్ పోటీ ఇవ్వలేకపోయాడు. రెండో గేమ్ కఠినంగా సాగింది. మాగ్నస్ గట్టి పోటీ ఇచ్చాడు. 11-8తో విరామ సమయానికి ప్రణయ్ ముందంజ వేసినా.. వరుస పాయింట్లతో మాగ్నస్ 11-11తో స్కోరు సమం చేశాడు. 15-15 వద్ద మరోసారి ప్రణయ్‌తో సమవుజ్జీగా నిలిచి ఉత్కంఠ లేపాడు. ఆఖర్లో వరుస పాయింట్లు సాధించిన ప్రణయ్ 21-18తో రెండో గేమ్‌ను, క్వార్టర్‌ఫైనల్ బెర్త్‌ను సొంతం చేసుకున్నాడు. నేడు క్వార్టర్‌ఫైనల్లో జపాన్ షట్లర్, మూడో సీడ్ కొడాయ్ నరోకతో ప్రణయ్ తలపడనున్నాడు.

విజేతలు సెంతిల్, అనహాట్

- జాతీయ స్క్వాష్ చాంపియన్‌షిప్స్




చెన్నై : 15 ఏండ్ల అనహాట్ సింగ్ (ఢిల్లీ) జాతీయ స్క్వాష్ చాంపియన్‌గా నిలిచిన రెండో పిన్న వయస్కురాలిగా రికార్డు నెలకొల్పింది. చెన్నైలో జరిగిన 79వ జాతీయ స్క్వాష్ చాంపియన్‌షిప్స్‌లో మహిళల సింగిల్స్ విభాగంలో అనహాట్ సింగ్ విజేతగా నిలిచింది. ఫైనల్లో తన్వీ ఖన్నా (ఢిల్లీ)పై అనహాట్ సింగ్ 9-11, 6-4తో వాకోవర్ విజయం సాధించింది. టాప్ సీడ్ తన్వీ ఖన్నా మోకాలి గాయంతో టైటిల్ పోరు నుంచి తప్పుకుంది. మెన్స్ సింగిల్స్‌లో వెలవన్ సెంతిల్‌కుమార్ (తమిళనాడు) 12-10, 11-3, 12-10తో అభయ్ సింగ్ (తమిళనాడు)పై విజయం సాధించి టైటిల్ సొంతం చేసుకున్నాడు. జోత్స్న చిన్నప్ప తొలిసారి 2000లో జాతీయ చాంపియన్‌గా నిలిచినప్పుడు ఆమె వయసు 14 కాగా, 15 ఏండ్ల వయసులో అనహాట్ టైటిల్ సాధించింది.



కరాటేలో శివకు మెడల్


హైదరాబాద్ : ఆల్ ఇండియా సబ్ జూనియర్ కరాటే చాంపియన్‌షిప్స్‌లో తెలంగాణకు చెందిన మాస్టర్ శివ దీపేశ్ పతకం సాధించాడు. అండర్-12 బాలుర 50 కేజీల విభాగంలో శివ దీపేశ్ కాంస్య పతకం గెల్చుకున్నాడు. న్యూఢిల్లీలో జరిగిన ఈ టోర్నీలో తెలంగాణ నుంచి వేదాన్ష, అభినవ్, ప్రాప్రికర్, అర్జున్ అభిలాశ్ సైతం పోటీపడ్డారు.

మాస్టర్ గేమ్స్ చైర్మెన్‌కు సన్మానం



హైదరాబాద్ : మాస్టర్ గేమ్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ చైర్మెన్‌గా ఎన్నికైన దోమలగూడ ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ కె. రామిరెడ్డిని గురువారం ఘనంగా సత్కరించారు. తెలంగాణలో మాస్టర్ గేమ్స్‌కు మరింత ఆదరణ తీసుకొచ్చేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా రామిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో హైదరాబాద్ డివైఎస్ఓ సుధాకర్ రావు, తెలంగాణ మాస్టర్ గేమ్స్ కార్యదర్శి వై. రామారావు, తెలంగాణ పెటా ప్రెసిడెంట్ టి. విజయసాగర్, తెలంగాణ జూనియర్ కాలేజీల సంఘం కార్యదర్శి లక్ష్మణ్ సహా గోవర్ధన్ రెడ్డి, రాజా రావు, రజ్వీ తదితరులు పాల్గొన్నారు.

టెన్నిస్ టోర్నమెంట్ ఆరంభం



హైదరాబాద్ : డా. వి రామ దాస్ మెమోరియల్ సీనియర్ మెన్ టెన్నిస్ టోర్నమెంట్ గురువారం ఆరంభమైంది. నాంపల్లిలో పబ్లిక్ గార్డెన్‌లోని ఆసిఫ్ టెన్నిస్ క్లబ్‌లో మెన్స్ 45, 55, 65, 75 ఏండ్ల వయో విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. సీనియర్ ప్లేయర్స్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.ఎస్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై టోర్నీని ఆరంభించారు.

విశాఖ తీరంలో పరుగుల మోత మోగింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ ఇన్నింగ్స్‌తో చెలరేగగా, ఇషాన్ కిషన్ ధనాధన్ దంచికొట్టాడు. ఈ ఇద్దరు శతక భాగస్వామ్యంతో చెలరేగటంతో తొలి టీ20లో ఆసీస్‌పై భారత్ ఘన విజయం సాధించింది. జోశ్ ఇంగ్లిశ్ (110), స్టీవ్ స్మిత్ (52) కదం తొక్కగా తొలుత ఆస్ట్రేలియా 208 పరుగులు చేసింది. ఐదు మ్యాచుల టీ20 సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలో నిలిచింది.

తీరంలో దంచేశారు

- 209 లక్ష్యాన్ని ఊదేసిన భారత్
- ఛేదనలో సూర్య, కిషన్ ధనాధన్
- తొలి టీ20లో టీమ్ ఇండియా గెలుపు



నవతెలంగాణ-విశాఖపట్నం

విశాఖ టీ20లో టీమ్ ఇండియా విజయం సాధించింది. 209 పరుగుల ఛేదనలో కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ (80, 42 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్స్‌లు), ఇషాన్ కిషన్ (58, 41 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్స్‌లు) దంచికొట్టారు. సూర్య, కిషన్ మూడో వికెట్‌కు 112 పరుగులు జోడించగా భారీ లక్ష్యాన్ని భారత్ అలవోకగా ఛేదించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 20 ఓవర్లలో 3 వికెట్లకు 208 పరుగులు చేసింది. జోశ్ ఇంగ్లిశ్ (110, 50 బంతుల్లో 11 ఫోర్లు, 8 సిక్స్‌లు) సెంచరీతో చెలరేగాడు. స్టీవ్ స్మిత్ (52, 41 బంతుల్లో 8 ఫోర్లు) అర్ధ సెంచరీతో మెరిశాడు. టీ20 సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యం సాధించగా, రెండో టీ20 ఆదివారం తిరువనంతపురంలో జరుగనుంది.

సూర్య, కిషన్ మెరుపుల్ : 209 పరుగుల లక్ష్యాన్ని టీమ్ ఇండియా ధనాధన్ దూకుడుతో ఛేదించేందుకు సిద్ధమైంది. ఆరంభంలోనే రెండు వికెట్లు పడినా.. పరుగుల వేగంలో ఎక్కడా తగ్గలేదు. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (21) రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో భారత్‌కు అదిరే ఆరంభం అందించాడు. వికెట్ల మధ్య సమన్వయ లోపంతో రుతురాజ్ (0) ఒక్క బంతినీ ఎదుర్కొకుండానే డగౌట్‌కు చేరాడు. యశస్వి సైతం ఎంతోసేపు వికెట్ నిలుపుకోలేదు. ఈ దశలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (00), ఇషాన్ కిషన్ (58) మూడో వికెట్‌కు 60 బంతుల్లో 112 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. తొలుత ఇషాన్ కిషన్ నెమ్మదిగా ఆడాడు. అయినా, మరో ఎండ్‌లో సూర్య మెరుపులతో రన్‌రేట్ తగ్గలేదు. ఊపందుకున్న కిషన్ రెండు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 37 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు. టీ20ల్లో కిషన్‌కు ఇది ఐదో అర్ధ శతకం. ఐదు ఫోర్లు, మూడు సిక్సర్ల సాయంతో సూర్యకుమార్ సైతం 29 బంతుల్లోనే అర్ధ సెంచరీ బాదాడు. క్రమం తప్పకుండా ఈ జోడీ బౌండరీలు బాదగా భారత్ లక్ష్యం దిశగా సాగింది. చివర్లో సూర్య నిష్క్రమించినా.. రింకూ సింగ్, అక్షర్ పటేల్ లాంఛనం ముగించారు.

ఇంగ్లిశ్ సెంచరీ : టాస్ నెగ్గిన భారత్ తొలుత ఆసీస్‌ను బ్యాటింగ్‌కు పిలిచింది. పవర్‌ప్లేలోనే స్పిన్నర్ రవి బిష్ణోయ్‌కి బంతి అందించిన సూర్య.. మాథ్యూ షార్ట్ (13) కథ ముగించాడు. ఓపెనర్‌గా వచ్చిన స్టీవ్ స్మిత్ (52)తో కలిసి జోశ్ ఇంగ్లిశ్ (110) ఆసీస్‌కు భారీ స్కోరు అందించాడు. ఈ జోడీ రెండో వికెట్‌కు 130 పరుగులు జోడించింది. స్మిత్ తనదైన శైలిలో మెరువగా.. ఇంగ్లిశ్ ఇరగదీశాడు. ఆరు ఫోర్లు, మూడు సిక్సర్లతో 29 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించిన ఇంగ్లిశ్.. సెంచరీని మరింత శరవేగంగా అందుకున్నాడు. 9 ఫోర్లు, 8 సిక్సర్లు కొట్టిన ఇంగ్లిశ్ 47 బంతుల్లోనే శతకబాదాడు. 50 నుంచి 100కు 18 బంతుల్లోనే చేరుకున్న ఇంగ్లిశ్.. భారత బౌలర్లపై ఆధిపత్యం చెలాయించాడు. స్మిత్, ఇంగ్లిశ్ నిష్క్రమించినా.. ఆసీస్ స్కోరు వేగం తగ్గలేదు. టిమ్ డెవిడ్ (19) ధనాధన్ ముగింపు అందించాడు. 20 ఓవర్లలో 3 వికెట్లకు ఆస్ట్రేలియా 208 పరుగులు చేసింది. భారత బౌలర్లలో ప్రసిద్ కృష్ణ, రవి బిష్ణోయ్ చెరో వికెట్ తీసుకున్నారు.

స్కోరు వివరాలు :

ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ : స్మిత్ (రనౌట్) 52, షార్ట్ (బి) బిష్ణోయ్ 13, ఇంగ్లిశ్ (సి) యశస్వి (బి) ప్రసిద్ 110, స్టోయినిస్ నాటౌట్ 7, డెవిడ్ నాటౌట్ 19, ఎక్స్‌ట్రాలు : 7, **మొత్తం : (20 ఓవర్లలో 3 వికెట్లకు) 208.**

వికెట్ల పతనం : 1-31, 2-161, 3-180.

బౌలింగ్ : అర్షదీప్ 4-0-41-0, ప్రసిద్ 4-0-50-1, అక్షర్ 4-0-32-0, బిష్ణోయ్ 4-0-54-1, ముకేశ్ 4-0-29-0.

భారత్ ఇన్నింగ్స్ : యశస్వి (సి) స్మిత్ (బి) షార్ట్ 21, రుతురాజ్ (రనౌట్) 0, కిషన్ (సి) షార్ట్ (బి) తన్వీర్ 58, సూర్య (సి) హార్డీ (బి) బెహన్‌డార్ఫ్ 80, తిలక్ (సి) స్టోయినిస్ (బి) తన్వీర్ 12, రింకూ నాటౌట్ 28, అక్షర్ (సి,బి) అబాట్ 2, బిష్ణోయ్ (రనౌట్) 0, అర్షదీప్ (రనౌట్) 0, ముకేశ్ ఎక్స్‌ట్రాలు : 13. **మొత్తం : (20 ఓవర్లలో 8 వికెట్లకు) 214.**

వికెట్ల పతనం : 1-11, 2-22, 3-134, 4-154, 5-194, 6-207, 7-207, 8-208.

బౌలింగ్ : స్టోయినిస్ 3-0-36-0, బెహన్‌డార్ఫ్ 4-1-25-1, షార్ట్ 1-0-13-1, అబాట్ 4-0-48-1, ఎలిస్ 4-0-44-0, తన్వీర్ 4-0-47-2.

ఐపీఎల్‌కు స్టోక్స్ దూరం

సూపర్‌కింగ్స్ ఆల్‌రౌండర్ కీలక నిర్ణయం



లండన్ : ఇంగ్లాండ్ టెస్టు కెప్టెన్, చెన్నై సూపర్‌కింగ్స్ స్టార్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్ 2024 ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)కు అందుబాటులో ఉండటం లేదు. 2023 సీజన్‌కు బెన్ స్టోక్స్‌ను రూ.16.25 కోట్లతో వేలంలో దక్కించుకున్న చెన్నై సూపర్‌కింగ్స్ నిజానికి 2024 సీజన్‌కు అతడిని వదిలేస్తుందనే వార్తలు వచ్చాయి. రికార్డు ధరతో బెన్ స్టోక్స్‌ను తీసుకున్నా మోకాలి గాయంతో సూపర్‌కింగ్స్‌కు ఆల్‌రౌండర్ సేవలు అందించలేకపోయాడు. దీంతో స్టోక్స్‌ను వదిలేసి రూ.16.25 కోట్ల పర్సుతో అందుబాటులో ఉన్న నాణ్యమైన ఆల్‌రౌండర్‌ను తీసుకోవాలనే ఆలోచనలో ధోనీ ఫ్రాంచైజీ ఉంది. వన్డే రిటైర్మెంట్ నుంచి బయటికొచ్చి 2023 వరల్డ్‌కప్‌లో ఆడిన బెన్ స్టోక్స్ త్వరలోనే మోకాలి గాయానికి శస్త్రచికిత్సకు వెళ్లనున్నాడు. ' ఫిట్‌నెస్ సాధించేందుకు ఎంతో శ్రమిస్తున్నాను. క్రిస్‌మస్, న్యూ ఇయర్ ముంగిట తొలుత మోకాలి నొప్పి నుంచి బయట పడాలని నా ఆలోచన. భారత్‌తో టెస్టు సిరీస్‌కు సిద్ధంగా ఉండేలా ప్రణాళిక చేసుకుంటున్నాను' అని స్టోక్స్ తెలిపాడు. ఇక బెన్ స్టోక్స్ నిర్ణయాన్ని గౌరవిస్తున్నామని చెన్నై సూపర్‌కింగ్స్ తెలిపింది. భారత్, ఇంగ్లాండ్ టెస్టు సిరీస్ 2024 జనవరి 25 నుంచి హైదరాబాద్ టెస్టుతో ఆరంభం కానుంది.

శామ్యూల్స్‌పై ఆరేండ్ల నిషేధం

విండీస్ క్రికెటర్‌పై ఐసీసీ వేటు



దుబాయ్ : వెస్టిండీస్ మాజీ క్రికెటర్, 2012, 2016 ఐసీసీ టీ20 ప్రపంచకప్ ఫైనల్ టాప్ స్కోరర్ మార్లోన్ శామ్యూల్స్‌పై వేటు పడింది. 2019 అబుదాబి టీ10 టోర్నీలో యాంటీ కరప్షన్ కోడ్‌ను ఉల్లంఘించిన కారణంగా శామ్యూల్స్‌పై ఆరేండ్ల నిషేధం విధిస్తూ ఐసీసీ గురువారం నిర్ణయం తీసుకుంది. అబుదాబి టీ10 లీగ్‌లో కర్నాటక టస్కర్స్‌కు ఆడిన శామ్యూల్స్‌పై 2021లోనే ఫిర్యాదు అందింది. ఇండిపెండెంట్ విచారణ కమిటీ శామ్యూల్స్ రూల్స్ అతిక్రమించాడని 2023 ఆగస్టులో నివేదిక అందించింది. ఈ నివేదిక ఆధారంగా ఎటువంటి క్రికెట్ కార్యకలాపాల్లో పాలుపంచుకోవడానికి వీల్లేని విధంగా ఆరేండ్ల పాటు అతడిని నిషేధించింది. బుకీల నుంచి డబ్బులు తీసుకున్న కారణంగా 2008లోనూ శామ్యూల్స్ రెండేండ్ల సస్పెన్షన్ ఎదుర్కొన్నాడు. నవంబర్ 11, 2023 నుంచి నిషేధం అమల్లోకి వస్తుందని ఐసీసీ తెలిపింది. 2020లో మార్లోన్ శామ్యూల్స్ క్రికెట్‌కు వీడ్కోలు ప్రకటించాడు. చివరగా 2018లో వెస్టిండీస్ తరపున ఆడిన శామ్యూల్స్ మూడు ఫార్మాట్లలో 11,000 ప్లస్ పరుగులు చేశాడు.

నవతెలంగాణ మానవి
www.navatelangana.com
హైదరాబాద్
శుక్రవారం 24 నవంబర్ 2023

కమలాలతో ఆరోగ్యం

మార్కెట్లో ఎక్కడ చూసినా కమలా పండ్లు కనిపిస్తున్నాయి. ఈ సీజన్లో లభించే పండ్లలో కమలా పండు ఒకటి. ఇది ఆరోగ్యకారిగా ఉపయోగపడటమే కాకుండా, సిట్రిక్ యాసిడ్ కారణంగా కాస్త పులుపు, రుచిని కలిగివుంటుంది. దీన్ని ఇష్టపడని వారంటూ ఎవరూ లేరు.

- జలుబు, తుమ్ముల నుంచి దూరంగా ఉంచుతుంది. నిత్యం కమలారసం సేవించే వారు మంచి ఆరోగ్యంతో ఉంటారని నిపుణులు సూచిస్తున్నారు.



- దగ్గు, ఆయాసం, టీబీ ఉన్న వారు గ్లాస్ కమలారసంలో చిటికెడు ఉప్పు, చెంచా తేనె కలిపి తాగితే మంచి శక్తి కలిగి ఉత్సాహంగా ఉంటారు.
- పొట్ట, ఉబ్బసం వంటి సమస్యలతో ఇబ్బంది పడేవారు కమలా రసంలో ఉప్పు, మిరియాల పొడి కలిపి సేవిస్తే తగ్గిపోతాయి.
- మూత్రంలో మంట ఉన్న వారు కమలారసంలో లేత కొబ్బరి నీటిని కలిపి సేవిస్తే బాధ తగ్గుముఖం పడుతుంది.
- టీబీ, టైఫాయిడ్ లాంటి వాటితో బాధపడే వారికి కమలా రసం రోగ నివారిణిగా ఉపయోగపడుతుంది.
- ఈ పళ్ళ రసం శరీరంలో నిరోధకశక్తిని పెంచుతుంది.
- ఈ పండును తినడం వల్ల కాలేయం, గుండె, మూత్రపిండాలు సక్రమంగా పని చేస్తాయి.

ఐస్ ముక్కతో రుద్దితే...

ఐస్ క్యూబ్స్ వేసవిలో మాత్రమే ఉపయోగపడతాయని అనుకుంటే పొరపాటే. వీటిని చర్మ సౌందర్యానికి, కంటి సురక్షతకు, నొప్పి నివారణ వంటి వాటికి వాడుకోవచ్చు. వీటి వల్ల రక్త ప్రసరణ బాగుంటుంది. ఎలాగో తెలుసుకుందాం..

- ఐస్ క్యూబ్ సౌందర్యాన్ని పెంపొందింపజేస్తుంది. తాజాగా అనిపించాలి అంటే ఐస్ క్యూబ్‌తో ముఖంపై రుద్దుకుంటే అలసట పోతుంది.



- ముఖంపై మొటిమల వల్ల నొప్పితో చిరాకు పెడుతుంది. అప్పుడు ఒక మెత్తని గుడ్డలో ఐస్ ముక్కల్ని ఉంచి నొప్పి పెడుతున్న భాగంలో అద్దాలి. ఇలా చేస్తే మొటిమలు తగ్గుతాయి.
- నిద్ర ఎక్కువ అయిపోయినా కళ్ళు ఉబ్బిపోయి ముడతలు కనిపిస్తాయి. ఆ ప్రాంతంలో ఐస్ ముక్కలతో కాపడం పెడితే రక్తప్రసరణ సక్రమంగా అంది చర్మం నిగారింపుతో చక్కగా ఉంటుంది.
- ఐస్ ముక్కలతో ఫేషియల్ చేసినట్టు మొహంపైన రుద్దితే మొహం ఫ్రెష్‌గా వుంటుంది.
- ఐబ్రోస్ చేయించుకుంటే ఆ ప్రాంతంలో నొప్పి అనిపిస్తుంది. అలాంటప్పుడు కనుబొమ్మలపై ఐస్ ముక్కతో రుద్దితే నొప్పి అనిపించదు.
- బరువు ఎక్కువగా ఉన్న, చర్మం సాగినట్టుగా ఉన్న ప్రాంతాల్లో ఐస్‌ను ఉంచి మృదువుగా రుద్దుకోవాలి. ఇలా చేయడం వల్ల శరీరంలోని విషతుల్యాలు బయటకు వెళ్లిపోతాయి. చర్మం బిగుతుగా మారుతుంది.



ఆమె హృదయం అమృత భాండం. ఆమె ఆశయం సక్సెస్ స్టోరీల్లో తనకంటూ ఓ పేజీ మిగుల్చుకోవడం. అటు అమ్మానాన్నలు ఇచ్చిన ప్రోత్సాహం ఇటు జీవిత భాగస్వామి ఇచ్చిన ఆత్మ స్థైర్యం. తనదైన ప్రత్యేకతను చాటుకుంటూ ముందుకు సాగుతూ అమృత వర్షిణి ప్రారంభించిన 'డాగీ విల్లే డే కేర్ గ్రూమింగ్ ట్రైనింగ్ సెంటర్' గురించి తెలుసుకుందాం.

మూగజీవుల పాలిట 'అమృత వర్షిణి'

పెట్ డాగ్స్‌ను ఆదరిస్తూ ఆరోగ్యం, ఆనందంతో ఉండేలా మూగ జీవులకు అన్ని వసతులు, సౌకర్యాలను కల్పిస్తున్న ఆమె మనసు భూతదయా తరువు. సాటి మానవులను ఆదరించినట్లుగా, ఆత్మీయంగా చూసుకున్నట్లుగా పెంపుడు జంతువుల పట్ల ప్రేమ కనబరచడం కొందరిలోనే వుంటుంది. ఎంతో విశ్వాసం కనబరిచే డాగ్స్ / శునకాలను ఆదరణతో చూస్తూ, వాటి భావోద్వేగాలను, బాగోగులను పట్టించుకునే వ్యక్తులు కొందరు మాత్రమే ఉంటారు. అలాంటి వారు కొన్ని అనివార్య కారణాల వల్ల తాము పెంచుకునే పెట్ డాగ్స్‌కు దూరంగా ఉండాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు వాటి యజమానులు పడే బాధ అంతా ఇంతా కాదు. వాటిని వెంట తీసుకుని పోనూ లేరు. అలాగని నమ్మకంతో ఎవరి దగ్గర విడిచి పెట్టనూ లేరు. అదిగో అలాంటి వాళ్ళ కోసమే అమృత 'డాగీ విల్లే డే కేర్, గ్రూమింగ్ ట్రైనింగ్ సెంటర్' ప్రారంభించారు.

మేం ఉన్నాం...

'చాలా మంది ఎంతో ఇష్టంగా రకరకాల డాగ్స్‌ను పెంచుకుంటూ ఉంటారు. కానీ ఉద్యోగ రీత్యానో, పనుల వత్తిడి వల్లనో, తరచూ టూర్స్ లాంటివి చేయాల్సి రావడం వల్లనో పెట్ డాగ్స్‌ను సరిగా చూసుకోలేక పోతుంటారు. మీరు ఎంతో ప్రేమతో పెంచుకున్న డాగ్స్‌ను మీ అంత ఆత్మీయంగా మేం చూసుకుంటాం. వాటికి ఎలాంటి లోటూ రానీయం. మీరు వాటిని సరిగా చూసుకోలేని పక్షంలో మా సెంటర్‌కు పంపి నిశ్చింతగా ఉండండి. వాటిని పసిబిడ్డలంత జాగ్రత్తగా చూసుకునేందుకు మేం ఉన్నాం' అంటూ ముందుకొచ్చారు అమృత వర్షిణి.

డాగీ విల్లే ఎక్కడ ఉంది..?

మన రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న గచ్చిబౌలిలో. నగరంలోనే కాదు తెలంగాణలోనే ఏకైక 'డాగీ విల్లే డే కేర్, గ్రూమింగ్ అండ్ ట్రైనింగ్ సెంటర్' ఇదే. ఇక్కడ డాగ్ పెట్స్‌కు ఎన్నో రకాల సౌకర్యాలు కల్పించబడటం విశేషం. పాతికేండ్ల వయసులోనే ప్రత్యేకమైన మహిళగా తన కాళ్ళ మీద తాను నిలబడుతూనే మరెందరికో జీవనోపాధి కల్పిస్తున్నా అమృత. ఈ ఫౌండేషన్ ఏర్పాటు చేయడం ఆమెకు ఓ ప్యాషన్. చిన్నప్పటి నుంచి డాగ్స్ అంటే ఆమెకు చాలా ఇష్టం. హయ్యర్ స్టడీస్ కోసం కెనడా వెళ్ళి టొరంటోలో డాగ్స్‌కు సంబంధించిన మాస్టర్స్ ఇన్ కెనడియన్ బిహేవియర్ చేశారు. అక్కడే మూడేండ్లు పని చేశారు. అక్కడి నుంచి వచ్చిన వెంటనే హైదరాబాద్‌లో పెట్స్ డే కేర్ సెంటర్ పెట్టాలని నిర్ణయించుకున్నారు.



మానసిక ఒత్తిడి దూరం

మా దగ్గర ఉన్న వసతులకు సరిపోను సంఖ్యలో మాత్రమే పెట్స్‌ను తీసుకుంటాం. వాటిని చూసుకోవడానికి నిష్ణాతులైన వారిని నియమించాము. వారంతా రాత్రింబవళ్ళు తనకు ఎంతో సహకరించడం వల్లనే ఈ 'డాగీ విల్లే డే కేర్ గ్రూమింగ్ ట్రైనింగ్ సెంటర్లు బాగా నడుస్తున్నాయి. ఇలా డాగ్స్‌తో గడపడం వల్ల మానసిక ఒత్తిళ్ళు, అలసట దూరం అవుతాయి. మనసు, శరీరం చైతన్య వంతం అవుతుంది. స్పోర్ట్స్ ట్రైనింగ్ కోసం ప్రముఖ సినీ దర్శకుడు రాజమౌళి కూడా వాళ్ళ డాగ్‌ను తీసుకొచ్చి ట్రైనింగ్ తీసుకున్నారు. ఇక్కడికి వచ్చే డాగ్స్‌కు ఒక్కో డాగ్‌ను బట్టి, సంరక్షణలో ఉంచే రోజులను బట్టి ఎమౌంట్ తీసుకుంటాము. హైదరాబాద్‌లో మరో రెండు సెంటర్లు, విజయవాడలో ఒక సెంటర్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నాం.

అందరి ప్రోత్సాహంతో...

తన ఇష్టాన్ని తల్లిదండ్రులకు, జీవిత భాగస్వామితో చెబితే చాలా సంతోషించారు. అలా కెరియర్ విషయంలో వారిచ్చిన



ప్రోత్సాహమే ఆమెను విజయవంతంగా నడిపిస్తుంది. 'సంకల్పం ఆయుధమైతే సాధించలేనిది ఏదీ లేదు' అని అమృత వర్షిణి రుజువు చేశారు. ఒక్క హైదరాబాద్‌లోనే మూడు సెంటర్లు ఏర్పాటు చేసి ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా నడుపుతున్నారు. 'ఈ సెంటర్ ఏర్పాటు చేసే విషయంలో పబ్లిసిటీ కోసం ప్రత్యేకంగా ఖర్చు కూడా చేయలేదు. అమలతో ప్రారంభింప చేయడంతో ఎంతో మందికి మా సెంటర్ గురించి తెలిసింది. అలా తెలిసిన యజమానులు అవసరమైనప్పుడు వాటిని ఇక్కడ ఉంచడానికి తమ పెట్స్‌ను తీసుకుని వస్తున్నారు. ఇక్కడి సదుపాయాలను చూసి ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు' అంటున్నారు అమృత.

అన్ని రకాల సౌకర్యాలతో...

పసిపిల్లలను తల్లిదండ్రులు సాకినంత జాగ్రత్తగా సెంటర్‌లోని పెట్స్‌ను చూసుకుంటారు. వాటికి సమయానికి ఆహారం ఇవ్వడం, గ్రూమింగ్ చేయించాలి అనుకునే వాటిని గ్రూమింగ్ చేయడం, ప్రత్యేకమైన శిక్షణ కావాలని అనుకున్న డాగ్స్‌కు శిక్షణ పొందిన వారితో శిక్షణ ఇప్పించడం, హుషారుగా ఉంచడటం కోసం బయట లాన్ లోకి తీసుకుని వెళ్లి ఆడించడం కూడా చేస్తుంటారు. పెద్దవి, చిన్నవి వేరు, వేరుగా, స్వేచ్ఛగా తిరిగేందుకు హాల్స్, ఆడుకోవడానికి టాయ్స్ కూడా సెంటర్‌లో ఏర్పాటు చేశారు. ఇక్కడ డాగ్స్ ఎలాంటి నిర్బంధం లేకుండా స్వేచ్ఛగా, స్నేహితుల్లా కలిసి మెలిసి తిరుగుతూ ఉంటాయని ఆమె చెప్పారు. అంతే కాకుండా ఇతర వాటితో కలవని డాగ్స్‌కు ప్రత్యేకమైన గదులు కూడా ఏర్పాటు చేశారు. మనుషుల్లాగే డాగ్స్‌కు కూడా అప్పుడప్పుడు అనారోగ్య సమస్యలు వస్తాయి. అలాంటప్పుడు వాటికి వైద్యం చేయడానికి అసోసియేట్ డాక్టర్ కూడా ఎప్పుడూ అందుబాటులో ఉంటారు.

- పురిమళ్ల సునంద, 9441815722

ప్రత్యర్థులపైనే ఐటీ, ఈడీ

(మొదటిపేజీ తరువాయి)

ఎక్కువయ్యాయి. అధికార బీఆర్ఎస్ పార్టీతో లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకొని ప్రత్యర్థులపై ఒత్తిడి పెంచేందుకు భారతీయ జనతా పార్టీ కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుంటుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దక్షిణాదిలో కర్నాటక తరువాత తమ ప్రాబల్యాన్ని పెంచుకునేందుకు తెలంగాణ ఎన్నికల క్షేత్రాన్ని ప్రత్యర్థులపై ఈడీ, ఐటీ దాడులకు వేదికగా మార్చిందని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను తమ ప్రత్యర్థి పార్టీ కాంగ్రెస్ అభ్యర్థులను వేధించేందుకు బిజెపి ఉపయోగించుకుంటున్న తీరు ఎన్నికల్లో ఆ పార్టీతో పాటు బీఆర్ఎస్ కు కూడా నష్టం వాటిల్లే అవకాశం ఉందని భావిస్తున్నారు.

దక్షిణాదిలో ప్రాబల్యం పెంచుకోవాలి లేదంటే కాంగ్రెసేతర ప్రాంతీయ పార్టీలకు అధికారం కట్టబెట్టాలనే పక్కా ప్రణాళికతో బీజేపీ ముందుకు వెళుతోంది. నిన్నటి వరకు బీఆర్ఎస్ ప్రత్యామ్నాయం తామేనని నమ్మపలికిన పార్టీ నేడు అస్త్ర సన్యాసం చేసి ఆ పార్టీ గెలుపు లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్టు తెలుస్తోంది. అందులో బాగంగానే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులపై ఐటీ, ఈడీ దాడులకు తెరలేపింది. ఆర్థిక మూలాలను దెబ్బ తీయడడం ద్వారా వారిపై ఒత్తిడి పెంచాలని దాడులకు శ్రీకారం చుట్టిందని విమర్శలు ఉన్నాయి. నవంబర్ 2న హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి, టికెట్ ఆశించి భంగపడ్డ పారిజాత నర్సింహరెడ్డి, పాలేరు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మిర్యాలగూడ కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జానారెడ్డి కుమారుడు, నాగార్జున సాగర్ అభ్యర్థి జయవీర్ రెడ్డిలపై వరుసగా ఐటీ, ఈడీ దాడులు జరిగాయి. నిన్నటి వరకు బీజేపీలో ఉండి కాంగ్రెస్‌లో చేరి చెన్నూరు నియోజక వర్గం నుంచి ఆ పార్టీ తరపున బరిలో నిలిచిన వివేక్ వెంకట స్వామితో పాటు ఆయన సోదరుడు బెల్లంపల్లి అభ్యర్థి వినోద్‌లపై తాజాగా ఐటీ, ఈడీ దాడులు జరిగాయి.. సోదాల పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులను, ఆ పార్టీ మద్దతు దారులను ఇబ్బంది పెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఓటర్లు గమనిస్తున్నారని ఆ రెండు పార్టీలకు రిటర్న్ గిఫ్ట్ తప్పదని హస్తం శ్రేణులు అంటున్నాయి. లిక్కర్ కేసులో ముద్దాయిగా ఉన్న కవితను ఇప్పటి వరకు అరెస్టు చేయలేదు. ఇదే కేసులో ఉన్న ఆప్ నాయకులు జైల్లో మగ్గుతున్నారు. ఐటీ ఈడీ లకు కవిత ఎందుకు కనిపించదు అనే ప్రశ్నకు సమాధానం లేదు. తెలంగాణ ఎన్నికల్లో కాగ్రెస్ గ్రాఫ్ రోజు రోజుకు పెరుగుతుండడంతో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నాయని కాగ్రెస్ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. బీఆర్ఎస్ మైనార్టీల ఓటు బ్యాంక్‌ను చెక్కుచెదర కుండా ఉంచేందుకు గత వారం రోజులుగా ఆ పార్టీపై రాష్ట్ర బీజేపీ నాయకులతో పాటు జాతీయ నాయకులు మాటల తూటాలు పేల్చుతున్నారు. బీఆర్ఎస్ తమ వైరి పక్షం అని నమ్మించేందుకు ఈ పంథాను ఎంచుకున్నట్టు భావిస్తున్నారు. అదే సందర్భంలో బీఆర్ఆర్ వ్యతిరేక ఓటును గంప గుత్తగా కాంగ్రెస్‌కు బదిలీ కాకుండా ఎస్సీ వర్గీకరణ, బీసీ ముఖ్యమంత్రి నినాదాన్ని భుజాన ఎత్తుకుంది. తెలంగాణలో ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టకూడదనే పట్టుదలతో బీజేపీ కొత్త పొలిటికల్ గేమ్‌కు తెరలేపింది. ఢిల్లీలో దోస్తీ, గల్లీలో కుస్తీలా సాగుతున్న ఇరు పార్టీల తీరు వల్ల ఎన్నికల్లో నష్టం తప్ప లాభం లేదనే వాదన కూడా బలంగా వినిపిస్తోంది.

30లక్షల మంది నిరుద్యోగుల ఉసురు తగలాలి

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గాల్లో జరిగిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభల్లో రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. దుబ్బాక అంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి నేటి తెలంగాణ వరకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే దుబ్బాకకు రావాల్సిన నిధులు సిద్ధిపేటకు తీసుకువెళ్తున్నప్పుడు ముత్యంరెడ్డి హయాంలోనే తిరిగి దుబ్బాకకు నిధులు సమకూర్చి ఈ ప్రాంతాన్ని అభివద్ధి చేశాడని గుర్తుచేశారు. బీజేపీ, బీఆర్ఎస్ తామంటే తాము చేశామని చెప్పుకుంటూ నేడు దుబ్బాక ప్రజల ఓట్ల కోసం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ ఎన్నికల్లో కేసీఆర్‌ను బొంద పెడితే రూ.4000 పింఛన్ ఇస్తామన్నారు. పదేండ్లలో కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, పైగా వెయ్యి ఎకరాల్లో ఫామ్‌హౌజ్, పంజాగుట్టలో 15 వందల ఇండ్లు కట్టుకున్నాడని ఆరోపించారు. మల్లన్న సాగర్ బాధితులు, ఈ ప్రాంత రైతుల సమస్యల మీద సుప్రీంకోర్టు వరకు వెళ్లి కొట్లాడింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేశారు. దుబ్బాకను రెవెన్యూ డివిజన్ చేస్తామని, పీజీ కాలేజీ, చేనేత కార్మికులకు పవర్ లూమ్స్ తీసుకొస్తామని, కేసీఆర్ చదివిన కామారెడ్డిలో చేనేత కార్మికుడికి ఇల్లు కూడా ఇవ్వలేదని అన్నారు.

ఈటల రాజేందర్ తట్టెడు మట్టి పోసాడా

కరీంనగర్ జిల్లా జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన సభలో రేవంత్ మాట్లాడుతూ.. హుజూరాబాద్ గడ్డ మీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని తనతో పాటు కోదండరామ్, బల్మూరు వెంకట్ వచ్చారని చెప్పారు. ఇవి ఆశామాషీ ఎన్నికలు కాదని.. రాజరికపు పాలన ఉండాలా వద్దా అనే అంశాన్ని తెల్చనున్న ఎన్నికలని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అంటే దేశ మాజీ ప్రధాని పీవీ జిల్లా అని గుర్తుచేసుకున్నారు. దొంగ ఏడ్పు ఏడ్చి గెలిచిన ఈటల రాజేందర్.. కేంద్ర ప్రభుత్వం నుంచి ఏమైనా నిధులు తెచ్చారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ దొందు దొందేనని ఆరోపించారు. ఈటల రాజేందర్ ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత తట్టెడు మట్టి కూడా పోయలేదని విమర్శించారు. ఏడుసార్లు ఈటలను గెలిపించినా హుజూరాబాద్ వద్దనుకొని, గజ్వేల్‌కు పోయిండని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో అంజన్ కీలక పాత్ర

హైదరాబాద్ ముషీరాబాద్‌లోని కవాడిగూడ డివిజన్ కట్ట మైసమ్మ దేవాలయం వద్ద నుంచి గాంధీనగర్, బోలక్‌పూర్, సాగర్ లాల్ హాస్పిటల్, ఫిష్ మార్కెట్, రాంనగర్ చౌరస్తా వరకు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రేవంత్ రోడ్‌షో నిర్వహించారు. అనంతరం రామ్‌నగర్ చౌరస్తా వద్ద ఆయన మాట్లాడుతూ.. ముషీరాబాద్ నియోజకవర్గంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అండగా ఉండే వ్యక్తి అంజన్ కుమార్ యాదవ్ అని అన్నారు. కాంగ్రెస్‌ను ఆశీర్వదించేందుకు ముషీరాబాద్ ప్రజలే కాదు. వరుణ దేవుడు కూడా వచ్చాడు అని తెలిపారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆయన కీలకపాత్ర పోషిస్తారని హామీ ఇచ్చారు.

ఈ ఓటమి ఓ సందేశం..

(మొదటిపేజీ తరువాయి)

కన్పిస్తున్నాయి. ఉదాహరణకు భారత్, పాకిస్తాన్ మధ్య క్రికెట్ మ్యాచ్ జరుగుతుంటే టెలివిజన్ ఛానల్స్, ఇతర ప్రసార మాధ్యమాలు దానిని ఓ యుద్ధంగా పరిగణిస్తూ క్రీడాభిమానుల్లో జాతీయతావాదాన్ని రెచ్చగొడుతున్నాయి. ఇది ఎంత వికారమైందో మనం ఆలోచించాలి. ఈ క్రికెట్ పోరులో 'జై శ్రీరామ్' అనేది ఓ జపంగా మారిపోతోంది. ఇది మన అథోగతిని బయటపెడుతోంది. మన క్రూరమైన ఆలోచనలకు అద్దం పడుతోంది. ఆధ్యాత్మికతే లేని మతపిచ్చికి దర్పణంగా నిలుస్తోంది. క్రీడను క్రీడగా చూడలేని మన అసమర్థతను చాటిచెబుతోంది. ఓ పాకిస్తాన్ క్రీడాకారుడు సృజనాత్మక నైపుణ్యాన్ని ప్రదర్శిస్తే, దానిని ఎవరైనా మెచ్చుకుంటే అతనిపై జాతి వ్యతిరేకిగా ముద్ర వేయడం పరిపాటిగా మారిపోయింది. అలాంటప్పుడు భారత్, పాకిస్తాన్ దేశాలు క్రికెట్ ఆడుతుంటే జాతీయతావాదం పిచ్చి తలకెక్కడంలో ఆశ్చర్యమేముంది? అది చివరికి భౌతిక, సాంస్కృతిక దాడులకు కారణమైతే అందులో ఆశ్చర్యపడాల్సిన విషయమేముంటుంది?

భారత్, ఆస్ట్రేలియా క్రికెట్ జట్ల మధ్య నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌ని వీక్షించడానికి సాక్షాత్తూ ప్రధాని, కేంద్ర హోం మంత్రి హాజరయ్యారు. భారత్ విజయాన్ని కాంక్షిస్తూ దేశవ్యాప్తంగా పూజలు, హోమాలు, యజ్ఞాలు చేశారు. అయినా భారత్ విజయం ముంగిట బోర్లా పడింది. ఈ ఓటమి ఇచ్చే సందేశాన్ని అర్థం చేసుకోవడానికి మనం సిద్ధంగా ఉన్నామా? ఏదైనా ఆ సమయంలో మన ప్రదర్శన మీద, పరిస్థితుల ప్రభావాల మీద ఆధారపడి ఉంటుంది తప్ప పూజలూ, పునస్కారాలు, మన ఆశలూ, ఆకాంక్షల మీద కాదు. ఈ రోజు నీవు హీరోవి కావచ్చు. రేపు జీరో అవచ్చు. అయినా మనం ఓటమిని అంగీకరించాల్సి ఉంది. అదేదో మూకుమ్మడి హిస్టీరియాతోనో లేక సిగ్గుచేటుగానో కాదు, క్రీడా స్ఫూర్తితో. కానీ, చివరికి జరిగిందేమిటి? 'జాతీయతావాదం' పేరిట పునీతమైన మన అహంకారం నీరుకారిపోయింది.

అందుకే ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో అనిజిత్ పాథక్ "భారత దేశం ఓడిపోయినందుకు నాకేం బాధలేదు" అనే వ్యాసం రాశారు. ఆటల్లో గెలుపోటములు సహజం 'క్వాడ్' కూటమిలో ఆస్ట్రేలియా పక్కనే కూచున్న మన దేశం ఆస్ట్రేలియాతో యుద్ధం చేయలేదు. చేయదు కూడా. మనం ఆస్ట్రేలియాతో యుద్ధంలో ఓడిపోలేదు. గుండె పగిలే యువత, ఆత్మహత్యలకు పాల్పడే పిల్లలు ఆటని 'స్పోర్టివ్‌గానే' తీసుకోవాలి.

మత కల్లోలాలతోనే బీజేపీ పబ్బం

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడారు. జహీరాబాద్‌కు మాజీమంత్రి మహమ్మద్ ఫరిదోద్దీన్ సేవలు ఎనలేనివని కొనియాడారు. ఆయన తనకు కుటుంబ మిత్రుడని.. అందుకే అతని కుమారుడిని ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమించామన్నారు. ఇప్పటికే జహీరాబాద్‌ను అన్ని విధాల అభివృద్ధి చేశామన్నారు. మైనారిటీల సంక్షేమానికి రూ.12 వేల కోట్లతో వివిధ సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు.

జహీరాబాద్ ప్రాంతంలోని చాలామందికి కర్నాటక నుంచి బంధుత్వాలు ఉంటాయి కనుక.. అక్కడి పాలనకు, ఇక్కడి పాలనకు బేరీజు వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నారింజ ప్రాజెక్ట్ అభివృద్ధి, సంగమేశ్వర ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు లక్ష ఎకరాలకు పైగా సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. పటాన్‌చెరు ప్రాంతానికి మెట్రోరైలు వస్తుందన్నారు.

భూదేవంత ఓపిక ఉన్న నేత.. సబిత

మహేశ్వరం, వికారాబాద్‌లలో జరిగిన సభల్లో కేసీఆర్ మాట్లాడుతూ.. ప్రతి రోజు మంత్రి సబితమ్మ ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం చేస్తున్నారని, భూదేవికి ఉన్నంత ఓపిక ఆమెకు ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పిదాల వల్లే భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయని, ఆ సమస్య పరిష్కారం కోసం వంద కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయించి ఎస్ఎన్‌డీపీ నిధులతో నాలాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కోట్లాది రూపాయలతో చెరువుల అభివృద్ధి పనులను చేపట్టడంతో పాటు ఇంటింటికీ తాగునీటిని అందించినట్టు చెప్పారు. మంత్రి కృషితోనే కందుకూర్‌లో మెడికల్, లా జూనియర్, డిగ్రీ కళాశాలలు, గురుకుల పాఠశాలలు, కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. పాక్స్‌ఖాన్ కంపెనీ ఏర్పాటుతో లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. తెలంగాణ రాష్ట్రం మనదైంది.. మన పైసలు మన దగ్గరే ఉంటున్నయి కాబట్టి అభివృద్ధి అంతా సాధ్యమైతావుందని తెలిపారు.

రైతుల భూములు అన్యాక్రాంతం కావొద్దని, ఎవరు పడితే వారు పేర్లు మార్చొద్దని ధరణిని తెచ్చామన్నారు. ఎవరి చేతుల్లో ఈ రాష్ట్రం ఉంటే మంచిదో ఆలోచించి వజ్రాయుధం లాంటి ఓటును సద్వినియోగం చేసుకుంటేనే మన భవిష్యత్తు బాగుంటుందన్నారు.

కాంగ్రెస్ పార్టీ మైనార్టీలను ఎప్పుడూ ఓటు బ్యాంకుగానే చూసిందన్నారు. గత కాంగ్రెస్ పదేండ్లలో మైనార్టీల కోసం రూ.2000 కోట్లను మాత్రమే ఖర్చు చేస్తే.. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో రూ.12,000 కోట్లు ఖర్చు చేసిందన్నారు.

చురుగ్గా ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

కూడిన సీ విజిల్ కరపత్రాలను అందజేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 35,635 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేస్తున్నట్టు వివరించారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు రాష్ట్ర పోలీసులతో పాటు 377 కంపెనీల కేంద్ర బలగాలను ఉపయోగిస్తున్నట్టు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. జిల్లా స్థాయిలో 67 మంది సాధారణ పరిశీలకులు, 39 మంది పోలీస్ అబ్జర్వర్స్, 60 మంది వ్యయ పరిశీలకులను కేంద్ర ఎన్నికల సంఘం నియమించిందని తెలిపారు. వీరితో పాటు ప్రతి నియోజక వర్గానికి ఒక అబ్జర్వర్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. పోలింగ్ కోసం 72,931 బ్యాలెట్ యూనిట్లు, 56,592 కంట్రోల్ యూనిట్లను అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. ఈ నెల 29న పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రానికి చేరుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. మూడు కేటగిరీల వారికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కల్పించామని తెలిపారు. 80 ప్లస్ ఉన్న వారు 9,386, పీడబ్ల్యూ కేటగిరిలో 5,022 మంది, అత్యవసర సర్వీసులకు చెందిన వారు 253 మంది ఇప్పటి వరకు ఓటు హక్కు వినియోగించుకున్నట్టు తెలిపారు. ఈ సారి ఎన్నికల్లో 19.9 లక్షల మంది యంగ్ ఓటర్లు, 5 లక్షల మంది సీనియర్ సిటిజన్స్ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. కొత్తగా 51 లక్షల ఓటర్ కార్డులు ముద్రించి పంపిణీ చేసినట్టు తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల వద్ద కావాల్సిన అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి లో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా రూ. 669 కోట్ల నగదు, బంగారం, లిక్కర్, మత్తు పదార్థాలు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకుని, 10,116 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో పోలింగ్ శాతం పెంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

డీప్ ఫేక్‌లపై కేంద్రం కీలక నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి)

చర్చించింది. ఈ సమావేశం అనంతరం కేంద్ర ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాతో మాట్లాడారు. మన ప్రజాస్వామ్యానికి డీప్ ఫేక్ సరికొత్త ముప్పుగా పరిణమించిందని ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని కట్టడి చేసేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 'సామాజిక మాధ్యమ సంస్థలతో జరిగిన సమావేశంలో మేం నాలుగు అంశాలపై కీలకంగా చర్చించాం. డీప్ ఫేక్‌లను గుర్తించడం, వాటి వ్యాప్తిని అరికట్టడం, వాటిని నివేదించడం, అవగాహన కల్పించడం వంటి అంశాలపై చర్చలు జరిపాం. రాబోయే కొన్ని వారాల్లో దీనికి సంబంధించి కొత్త నిబంధనలు తీసుకురాబోతున్నాం. ఆ ముసాయిదా రూపకల్పనను నేటి నుంచే ప్రారంభిస్తాం. ఇప్పటికే అమల్లో ఉన్న నిబంధనలను సవరించడమో.. లేకపోతే కొత్త చట్టం తీసుకురావడమో చేస్తాం" అని కేంద్రమంత్రి వెల్లడించారు. డిసెంబరు తొలి వారంలో దీనిపై మరోసారి చర్చిస్తామని చెప్పారు.

నేటినుంచి సీపీఐ(ఎం) జాతీయ నాయకుల రాష్ట్ర పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ మూడు రోజులపాటు రాష్ట్రంలో పర్యటించనున్నారు. శుక్రవారం ఖమ్మంలో రోడ్ షోలో ఆయన పాల్గొంటారు. అదేరోజు మధిర నియోజకవర్గం ముదిగొండలో నిర్వహించే సభకు హాజరవుతారు. ఈనెల 25న శనివారం భద్రాచలం నియోజకవర్గంలోని వాజేడులో పర్యటిస్తారు. అదేరోజు సాయంత్రం భద్రాచలం పట్టణంలో రోడ్‌షోలో పాల్గొంటారు.

ఈనెల 26న ఆదివారం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచిలో జరిగే సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరవుతారు. శుక్రవారం సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యురాలు సుభాషినీ ఆలీ రాష్ట్ర పర్యటనకు వస్తున్నారు. శుక్రవారం ఉదయం జనగామ నియోజకవర్గంలో ఆమె పర్యటిస్తారు. అదేరోజు సాయంత్రం హైదరాబాద్‌లోని ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.

మేఘాలయలో కొనసాగుతున్న అక్రమ ఖనిజ తవ్వకాలు

- హైకోర్టుకు ప్రత్యేక ప్యానెల్ నివేదిక

షిల్లాంగ్ : మేఘాలయలో అక్రమంగా ఖనిజాల తవ్వకాలు, రవాణా కొనసాగుతూనే ఉందని ఆ రాష్ట్ర హైకోర్టుకు ప్రత్యేక ప్యానెల్ సమర్పించిన మధ్యంతర నివేదికలో పేర్కొంది. మేఘాలయలో అక్రమ మైనింగ్‌ను నిషేధిస్తూ సుప్రీంకోర్టు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ (ఎన్‌జీటి) ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలను సిఫార్సు చేయడానికి 2022 ఏప్రిల్‌లో హైకోర్టు రిటైర్డ్ జడ్జి బిపి కటాకీ అధ్యతన ప్రత్యేక ప్యానెల్‌ను హైకోర్టు నియమించింది. అలాగే నిషేధం విధించే సమయానికి వెలికితీసిన మైనింగ్‌ను పర్యవేక్షించడం కూడా ఈ ప్యానెల్ విధి. ఈ నెల 22న హైకోర్టుకు ప్యానెల్ తన మధ్యంతర నివేదికను అందచేసింది. రాష్ట్రంలో మైనింగ్ అక్రమ రవాణాలో ఎలాంటి తగ్గుదల లేదని నివేదికలో స్పష్టం చేసింది. రాష్ట్రంలో అక్రమ మైనింగ్, బొగ్గు రవాణాను అరికట్టామని ప్రభుత్వం చేసిన వాదనను తప్పుపట్టింది.



సమగ్ర అభివృద్ధే ధ్యేయం..

అశ్వారావుపేట సీపీఐ(ఎం) అభ్యర్థి అర్జున్‌రావు



పలు కార్మిక సంఘాలకు నేతృత్వం వహిస్తున్న నాయకుడిగా, సామాజిక అవగాహన, నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలపై పూర్తి అవగాహన ఉన్నదని అశ్వారావుపేట సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పిట్టల అర్జున్ రావు తెలిపారు. నియోజకవర్గ సామగ్రాభివృద్ధే లక్ష్యంగా ఈ ఎన్నికల్లో నిలిచానని, తనను గెలిపిస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అర్జున్ నవతెలంగాణకు తెలిపారు.

నియోజకవర్గంలో ఏఏ సమస్యలు గుర్తించారు..?

గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు పూర్తి స్థాయిలో నేటి వరకు అందలేదు. వ్యవసాయానికి సాగునీటి సమస్య, రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. పామాయిల్ సాగు విస్తారంగా చేపడుతున్న రైతులకు గిట్టుబాటు ధరలు అందడం లేదు. వసతి గృహాల్లో, ఆశ్రమ పాఠశాలల్లో టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. స్కీం వర్కర్లు, సంఘటిత రంగ కార్మికులకు కష్టానికి తగిన వేతనాలు లేవు. పేద కుటుంబాలకు రేషన్ కార్డుల సమస్య ఉంది. యువతకు ఉద్యోగాల కల్పన లేదు. ఉపాధి హామీ చట్టం ద్వారా అర్హులైన వారికి తగిన పని దినాలు కల్పించడంలో, చేసిన పనికి కూలీ డబ్బులు సరైన సమయంలో చెల్లించడంలో వైఫల్యం ఉంది. కొలతల పద్ధతులు కాకుండా పనిచేస్తున్న కూలీలకు రోజు వారీ కూలి ఇవ్వాలి. ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని పేదలు వందల మంది ఉన్నారు. వీరికి ఇంటి స్థలం కేటాయించి ఇల్లు నిర్మించడంలో ప్రభుత్వ వైఫల్యం ఉంది.

గతంలో మీరు నిర్వహించిన ఉద్యమాలు? సాధించిన విజయాలు?

గతంలో రైతులు, వ్యవసాయ కూలీలు, భవన నిర్మాణ, సంఘటిత, అసంఘటిత కార్మికులు, స్కీం వర్కర్స్, వృత్తిదారులు, మహిళల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించాం. గిరిజన, గిరిజనేతర పేదలకు పోడు భూములు కొట్టించి, అటవీ హక్కుల చట్ట ప్రకారం పార్టీ నిర్వహించిన ఆందోళన పోరాటాల్లో పాల్గొన్నాను. పోడు పట్టాల సమస్య కొంతవరకు పరిష్కారం అయింది. ఆశా, అంగన్వాడీ, ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ కార్మికులు, నర్సరీ కార్మికులు, ఆయిల్ పామ్ గెలలు కోత లేక సేకరణ కార్మికుల సమస్యలపై నిరసన కార్యక్రమాలు, సమ్మెలు నిర్వహించి విజయం సాధించాం.



స్వరం మారుతోంది...

ఎన్నికల ప్రచారంలో పాటలకు ప్రాధాన్యం

- ప్రజా సమస్యలను వదిలి అభ్యర్థులపై పాటలు
- పథకాలపై కొన్ని.. ప్రత్యర్థులపై విమర్శలతో లిరిక్స్
- హిట్ సాంగ్స్‌కు వెంటనే పేరడీలు

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి :

ఎన్నికల ప్రచారంలో పాటలకు ప్రాధాన్యం పెరిగింది. ఒకప్పుడు ప్రజా సమస్యలు, జీవన శైలి, చైతన్యం, ఉత్తేజ పరిచే పాటల స్థానంలో ఇప్పుడు రాజకీయ నాయకుల కోసం గొంతెత్తుతున్నారు. ఎన్నికల పాటలై హోరెత్తుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాటలు మారుమోగుతున్నాయి. ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ క్యాంపెయిన్‌లో పాటలను తప్పనిసరి చేశాయి. పార్టీలే కాకుండా అభ్యర్థులు కూడా సొంతంగా పాటలు రాయించుకుంటున్నారు. తమ పేర్లు, వ్యక్తిత్వం, సేవా కార్యక్రమాలు, పార్టీ చేసిన పనులు.. ఇవన్నీ ప్రస్తావిస్తూ సాహిత్యం వెలువడుతోంది.

పాటలకు తగినట్లుగా సంగీతాన్ని సమకూర్చి మ్యూజిక్ డైరెక్టర్లు ఆ పాటలను రికార్డ్ చేయించి ప్రచార రథాల్లో తిప్పుతున్నారు. కొన్ని పాటలు అత్యంత ఆసక్తి కరంగా ఉండటంతో జనం నోళ్లలో తరచూ నానుతున్నాయి. యూట్యూబ్, సోషల్ మీడియాలో ప్రచారం పాటలు కూడా ట్రెండింగ్ గా మారాయి. ఒకరు " గులాబీల జెండలే రామక్క... అంటే మరొకరు గులాబీల దొంగలే రామక్క" అని అంటూ పేరడీలు కడుతున్నారు. ప్రచార పాటలతో కొత్త కవులు, రచయితలు, గాయకులు వెలుగులోకి వస్తున్నారు. ఎన్నికల పాటల మూలంగా కళాకారులకు జీవనోపాధి లభిస్తుంది.

ప్రజా ఉద్యమాల స్వరం మారుతోంది...

ఒకప్పుడు ప్రజా ఉద్యమాలు నిర్మాణం కోసం పాటలు పాడిన గొంతులే ఇప్పుడు ఎన్నికల్లో అభ్యర్థులను, పార్టీలను కీర్తిస్తూ స్వరాలు పలుకుతున్నాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలలో స్ఫూర్తి నింపడం కోసం పాటలు ప్రధాన అస్త్రాలుగా ఉపకరించాయి. నేడు ఎన్నికల ప్రచారంలో అలాంటి పాటలే మారుమోగుతున్నాయి. హిట్ అయిన సినిమా సాంగ్స్‌ను పోలిన బాణీలో అభ్యర్థులపై పాటలు కడుతున్నారు. తెలుగుదేశం పార్టీ ఏర్పాటు నుంచి రాజకీయాల్లో పాటలకు ప్రాధాన్యత బాగా పెరిగింది. " కదలి రండి తెలుగుదేశం కార్యకర్తలారా... త్యాగాలకు వెనుదీయని దేశ భక్తులారా.. " పాట నాడూ.. నేడు... అదే విశిష్టత తో సాగుతోంది. ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో జనజాగృతి కోసం కమ్యూనిస్టు పార్టీల విధానాలపై అనేక పాటలు జనబాహుల్యంలోకి వచ్చాయి. వీటిలో విశేష ఆదరణ పొందిన కొన్ని పాటలను తమకు అనుకూలంగా కొన్నిపార్టీలు ఇప్పుడు ఎన్నికల ప్రచార పాటలుగా వాడుకుంటున్నారు.

పార్టీలు, అభ్యర్థుల కోసం పాటలు

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు, పార్టీ కోసం అనేక పాటలను రూపొందించింది. ఏ అభ్యర్థికి ఆ అభ్యర్థి ట్రెండింగ్‌లో ఉన్న పాటల మోడల్లో పాటలు రాయించుకొని సింగర్లతో పాడిస్తున్నారు. సీనియర్ నేతలు, ఎమ్మెల్యేలు , మంత్రులు చేసిన పనులు, సేవా కార్యక్రమాలు తదితరలా ఆధారంగా పాటలు రాయిస్తున్నారు.

ప్రభుత్వం తమ పథకాలను బేస్ చేసుకొని రూపొందించిన పాటలను సైతం ఈ ఎన్నికల ప్రచారం కోసం వాడుతోంది. దాదాపు వంద నియోజకవర్గాల్లో స్వతంత్ర అభ్యర్థులతో సహా అందరూ పాటలకు ప్రాధాన్యం ఇస్తుండటంతో కళాకారులకు ఉపాధి దొరుకుతోంది. సినిమా పాటల రచయితలకు ఎక్కువ బడ్జెట్ ఇవ్వాల్సి వస్తుండటంతో సాధారణ రచయితలకు తక్కువ పారితోషికం ఇచ్చి రాయిస్తున్న పాటలు కూడా విశేష ఆదరణ పొందుతున్నాయి. ఒక్కో ఆల్బమ్‌కు రూ.లక్ష నుంచి రూ.లక్షన్నర పారితోషికం ఇస్తున్నట్లు లీడర్లు చెబుతున్నారు.

కళ కళకోసం కాదు...

కళ కళకోసం కాదు ప్రజల కోసం...ప్రజలను చైతన్య పరచాల్సిన పాట ఇప్పుడు కొత్త రూపం సంతరించుకుంది. ప్రజా ఉద్యమాలు నిర్మించాల్సిన పాట ఇప్పుడు రూపం మార్చింది. పొట్ట కూటి కోసం కళాకారులు రాజకీయ పార్టీలు, అభ్యర్థుల కోసం పాటలు పాడక తప్పటం లేదు. బతుకుదెరువు కోసం కొన్ని పాటలు పాడిన ప్రజలను మేల్కొలిపే పాటలనూ కళాకారులు ఆలపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సదానంద్, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు

ఇల్లందుకు పూర్వవైభవం తెస్తా

గాంధీనగర్-ఇల్లందు రైల్వే లైన్‌కు ప్రయత్నిస్తా..

ఇల్లందు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి దుగ్గి కృష్ణ



మొక్కలు, పార్కులు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, రోడ్లు, డివైడర్లు.. లాంటి పనులు చేస్తూ రూ.కోట్లలో అభివృద్ధి చేశామని చెబుతుంది బీఆర్ఎస్. కానీ ఇవన్నీ అవసరాలు.. ఉపాధి కాదంటున్నారు సీపీఐ(ఎం) ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి దుగ్గి కృష్ణ. ప్రజలకు కావాల్సింది ఉపాధి.. ధరల అదుపు.. అని అంటున్నారు. ఎన్నికల ప్రచారంలోకి వెళ్లినప్పుడు వీటిపై ప్రజలు అడుగు తున్నారు. అధికార పక్షాన్ని నిలదీయడానికి సీపీఐ(ఎం) అభ్యర్థుల అవసరాన్ని గుర్తి స్తున్నారు. ఓటు వేయడానికి ముందుకు వస్తున్నారు.. అంటూ తన ప్రచార విషయాలను నవతెలంగాణతో ఆయన పంచుకున్నారు. ఇల్లందు, కామేపల్లి, టేకులపల్లి, గార్ల, బయ్యారం మండలాల్లోని పలు గ్రామాలు, తండాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

నియోజవకర్గ సమగ్రాభివృద్ధికి ప్రణాళిక ఉందా..?

ప్రస్తుతం ఉన్న పార్టీలు పరిశ్రమలు, ఉపాధి కల్పిస్తామనే భరోసా ఇవ్వడం లేదు. నియోజకవర్గంలో సహజవనరులు అపారం. వాటిని వెలికితీసి పరిశ్రమలు స్థాపించి ఉపాధి కల్పించడానికి కృషి చేస్తా. ఇల్లందు మండలం మొండితోగులో పసుపు వర్ణం మార్బుల్స్ రాజస్థాన్‌లో దొరికేవాటికి దీటుగా ఉన్నాయి. టేకులపల్లి మండలంలో అభ్రకం, గార్లలో బైరైటీస్, బయ్యారంలో ఐరన్ ఓర్, కామేపల్లిలో గ్రానైట్ అపారంగా ఉన్నాయి. నాణ్యమైన తునికాకు లభిస్తోంది. ఇతర రాష్ట్రాలకు సరఫరా అవుతోంది. ఇక్కడే పరిశ్రమలు నెలకొల్పవచ్చు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ద్వారా వేలాది ఉద్యోగాలు యువతకు లభిస్తాయి. ఊటవాగు, మున్నేరు, బయ్యారం చెరువులపై ప్రాజెక్టులు నిర్మించవచ్చు. లక్షలాది ఎకరాల పంటపొలాలు పండుతాయి. ఆహారోత్పత్తి పెరుగుతుంది. రైతులకు, వ్యవసాయ కూలీలకు ఉపాధి దొరుకుతుంది.

ఏజెన్సీ ప్రజల ఇబ్బందులు

ఇల్లందులో కోట్ల రూపాయలతో బస్‌డిపో నిర్మించినా మారుమూల గ్రామాలకు మాత్రం బస్ సౌకర్యం లేదు. ఎమ్మెల్యే, ఎంపీపీ, జడ్పీ చైర్మెన్, సర్పంచుల ఊర్లకే బస్ సౌకర్యం లేదు. బ్రిటీష్ కాలం నుంచి నేటి వరకు 145 ఏండ్లుగా ఇల్లందులో బొగ్గు బావులు, ఓసీల ద్వారా లక్షల కోట్ల బొగ్గు వెలికి తీశారు. రైల్వే లైన్ నిర్మించి బొగ్గు తరలించారు. కానీ ప్రయాణికుల సౌకర్యం కోసం మాత్రం ఎలాంటి రైలూ లేదు.

రవాణా సౌకర్యాలు ఉంటేనే ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందుతుంది. గాంధీనగర్-ఇల్లందుకు 12కి.మీ రైల్వే లైన్ నిర్మించి మణుగూరు - కొత్తగూడెం నుంచి వెళ్ళే రైళ్లు గాంధీనగర్, ఇల్లందు మీదుగా కారేపల్లికి నడపాలని 2012లో కేంద్రం సర్వేకు ఆమోదించింది. ఎంపీలు, ఎమ్మెల్యేలు దృష్టి పెట్టకపోవడం వల్ల మరుగునపడింది. దీని కోసం పట్టుబడుతాను.

ప్రజలకు మీరిచ్చే సందేశం..?

అనేక సమస్యలకు నిలయంగా నియోజకవర్గం ఉంది. పైపై మెరుగులు దిద్ది అభివృద్ధి అంటే సరిపోదు. అధికార పక్షాన్ని నిలదీయడానికి, సమస్యల పరిష్కారానికి ప్రతిపక్షం అవసరం. ప్రతిపక్షం బలంగా ఉంటేనే అధికారపక్షం బాగా పనిచేయగలుగుతుంది. పార్టీలు మారేవారిని పక్కన పెట్టాలి. కాబట్టి ఇల్లందు అసెంబ్లీ నియోజవర్గం బ్యాలెట్‌లో ఒకటో నెంబర్ సుత్తి, కొడవలి, నక్షత్రం ఉంటుంది. నిశబ్ద విప్లవంలా అత్యధిక మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నా.

మతోన్మాద శక్తులను ఓడించాలి

- 'కుంభకోణాల' కాంగ్రెస్‌కు ఓట్లు అడిగే హక్కు లేదు
- మాయమాటలతో మోసం చేస్తున్న బీఆర్ఎస్
- సీపీఐ(ఎం) జనగామ అభ్యర్థి మోకు కనకారెడ్డికే మీ ఓటు : పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు

నవతెలంగాణ-చేర్యాల

దేశంలో రాజ్యాంగాన్ని, లౌకికతత్వాన్ని ధ్వంసం చేస్తూ కుల, మతాల పేరుతో ప్రజలపై దాడి చేస్తున్న మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న సీపీఐ(ఎం) జనగామ అభ్యర్థి మోకు కనకారెడ్డికి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సిద్దిపేట జిల్లా చేర్యాలలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ అధ్యక్షతన గురువారం జరిగిన ఆ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.



కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ పేదలపై భారాలు వేస్తున్న బీజేపీకి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. దేశం అత్యంత పేదరికంలో కూరుకుపోవడానికి, అనేక కుంభకోణాలు చేసి దేశాన్ని దివాళా తీయించిన కాంగ్రెస్‌కు ప్రజలను ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి పదేండ్లు అయినా, ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయకుండా ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేస్తోందని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. నిరుద్యోగ సమస్య పెరిగిపోయి యువత భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని ఆరోపించారు. పేదలకు ఇచ్చిన హామీలైన ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, కేజీ నుంచి పీజీ ఉచిత విద్య దళితులకు మూడు ఎకరాల భూమి, ప్రతి ఎకరాకు సాగునీరందిస్తానని అనేక ప్రగల్భాలు పలికిన బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు, కష్టజీవుల హక్కులు, అన్ని వర్గాల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలే ఊపిరిగా వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, శెట్టిపల్లి సత్తిరెడ్డి, సందబోయిన ఎల్లయ్య, మండల కార్యదర్శులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు, రామ్‌సాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్, సిద్దిపేట, జనగామ జిల్లా కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సత్తుపల్లి, పటాన్‌చెరు

ఉధృతంగా సీపీఐ(ఎం) అభ్యర్థుల ప్రచారం

నవతెలంగాణ-పెనుబల్లి/విలేకరులు

రాష్ట్రంలోని 19 నియోజకవర్గాల్లో సీపీఐ(ఎం) అభ్యర్థుల ప్రచారం ఉధృతంగా సాగుతోంది. ప్రచారాన్ని తీవ్రతరం చేశారు. ప్రజలను కలుస్తూ సమస్యలను వింటూ .. పరిష్కారానికి కృషి చేస్తామంటున్నారు.

ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు గురువారం ఇంటింటి ప్రచారాలతో పాటు ర్యాలీలు కూడా చేపట్టారు. కాలనీవాసులతో మీటింగ్‌లు పెట్టి .. కమ్యూనిస్టుల గెలుపు అవసరాన్ని వివరిస్తున్నారు. పదవుల కోసం సీపీఐ(ఎం) ఆరాటపడదని, పేద ప్రజల సంక్షేమ రాజ్య స్థాపనే లక్ష్యమని ఆ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి మాచర్ల భారతి అన్నారు. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి మాచర్ల భారతి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పదవుల కోసం, అధికారం కోసం అర్రులు చాస్తూ ఆచరణ సాధ్యం కాని హామీలను గుప్పిస్తున్నాయన్నారు. అవినీతి సొమ్ముతో మాయమాటలతో ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తున్నాయని విమర్శించారు. ఓట్లు దండుకొని అధికారం చేజిక్కించుకున్నాక ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు.

'యతి' రికార్డు మాయమయ్యేనా..?

- పోటీలో 'ఎర్రబెల్లి', 'రెడ్యా'
- ఈసారి పోటీ ప్రతిష్టాత్మకం..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి


ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్వర్గీయ యతిరాజారావు వరుసగా 7 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నేత. తాజా ఎన్నికల్లో ఈ రికార్డును సమం చేయడానికి అదే ఉమ్మడి జిల్లా నుంచి ఇద్దరు నేతలు పోటీలో ఉన్నారు. వారే బీఆర్ఎస్ నుంచి పోటీలో ఉన్న పాలకుర్తి అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు, డోర్నకల్ అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్. ఇప్పటికే వీరివురూ 6సార్లు విజయం సాధించగా, 7వసారి విజయం సాధిస్తే 'యతి' రికార్డును సమం చేసినట్టే. దాంతో ఎర్రబెల్లి, డీఎస్‌కు ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి.



ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్వర్గీయ నెమరుగొమ్ముల యతిరాజారావు అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు. గతంలో ఉన్న చెన్నూరు నియోజకవర్గం నుంచి యతిరాజారావు తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. కొడకండ్ల మండలం వడ్డేకొత్తపల్లికి చెందిన యతిరాజారావు తొలిసారి 1957లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం 1962లో సోషలిస్టు పార్టీ నుంచి పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత 1975 ఉప ఎన్నికలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఏకగ్రీవంగా విజయం సాధించారు. 1978, 1983ల్లోనూ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచారు.

అనంతరం టీడీపీలో చేరిన యతిరాజారావు 1985, 1989, 1994లోనూ టీడీపీ నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయం సాధించారు. ఎన్టీఆర్ కేబినెట్‌లో యతిరాజారావు రోడ్లు, భవనాల శాఖతోపాటు, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రిగా పనిచేశారు.

ఆరుసార్లు వరుసగా గెలిచిన 'ఎర్రబెల్లి'



తొలుత వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి 1994లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచిన ఎర్రబెల్లి దయాకర్‌రావు, వరుసగా 1999, 2004ల్లోనూ గెలుపొంది హ్యాట్రిక్ సాధించారు. నియోజకవర్గాల పునర్విభజనతో వర్ధన్నపేట నియోజకవర్గం ఎస్సీలకు రిజర్వయ్యింది.

ఈ క్రమంలో పాలకుర్తి నియోజకవర్గం నుంచి 2009, 2014లోనూ టీడీపీ నుండి పోటీ చేసి గెలుపొందారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరిన ఆయన.. 2018లో ఆ పార్టీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఈ క్రమంలో సీఎం కేసీఆర్ కేబినెట్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేశారు. తాజా ఎన్నికల్లోనూ 7వ సారి బీఆర్ఎస్ నుంచి పోటీలో ఉన్నారు.

ఆరుసార్లు ఎమ్మెల్యేగా రెడ్యా

డీఎస్ రెడ్యానాయక్ తొలిసారి డోర్నకల్ నియోజకవర్గం నుంచి 1989లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. అనంతరం వరుసగా 1994, 1999, 2004లోనూ ఎమ్మెల్యేగా గెలిచారు. 2009లో టీడీపీ అభ్యర్థి సత్యవతి రాథోడ్ చేతిలో ఆయన ఓడిపోయారు. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి గెలిచారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరిన ఆయన.. 2018లో ఆ పార్టీ నుంచి గెలుపొందారు.



తాజాగా ఏడోసారి ఎన్నికల బరిలోకి బీఆర్ఎస్ అభ్యర్థిగా రంగంలోకి దిగారు. డీఎస్ రెడ్యానాయక్ వైఎస్ కేబినెట్‌లో గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేశారు.

పంచ్ తంత్రం!




గెలిచేటి గుర్రమే గుంపులో నున్ననూ
మన వైపు గుంజాలె మాంజ విసిరి
ఎవరి పార్టీనైన కోవర్టులుండాలె
అందులోపలి గుట్టులందు మనకు
అటుగాక ఇటుగాక నడిచేటిపార్టీని
ఒకదాన్ని పెంచాలి ఒడుపుగాను పోకిరీ గుంపులన్
పోషించి తీరాలె
ఒడిదొడుకుల దిద్ద ఓట్ల నాడు

అవసరమ్మయితె రాజకీయమ్ముచేసి
మొగని కొట్టాక మొగసాల కెక్కురీతి
'దొంగ దొంగ'యంటర వాలె దోచివేసి
అంటు ఆలోచనసలుచేతురన్నిగ్రూపు

- ఏనుగు నరసింహారెడ్డి

'మా నాన్నను కొట్టించిన ఎమ్మెల్యే ఓడిపోవాలి'

- పదేండ్ల చిన్నారి బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ప్రచారం
- కాంగ్రెస్ అభ్యర్థి జయవీర్‌కు ఐదువేలు విరాళమిచ్చిన చిన్నారి



నవతెలంగాణ -పెద్దవూర

ఏదైనా పార్టీ మీద అభిమానం ఉంటే చేతనయినంత ఆర్థిక సహాయం చేస్తారు.. మరికొందరు భోజనం పెట్టి అభిమానం చాటుతారు. కానీ ఈ పదేండ్ల చిన్నారి అవతల పార్టీ మీద కోపంతో ఏమీ ఆశించకుండా జోరుగా ప్రచారం చేయడమే కాక ప్రత్యర్థి అభ్యర్థికి రూ5000 విరాళం కూడా ఇచ్చింది. పాప తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం రామన్నగూడెం తండాకు చెందిన తన్నీరు జ్ఞానప్రసన్న (10) నాగార్జున సాగర్‌లో ఐపీఎస్ స్కూల్లో 4వ తరగతి చదువుతున్నది. ఆ పాప తండ్రి తన్నీరు సతీష్ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. అప్పటినుంచి కేసీఆర్ మీద అభిమానంతో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషిచేశారు. అలాంటి మా నాన్నను ఎమ్మెల్యే నోముల భగత్ కొట్టించారని తెలిపింది. కాగా, తండాలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన నాగార్జునసాగర్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్ దగ్గరికి వెళ్లిన ఆ పాప.. 'మా నాన్నను కొట్టించిన ఎమ్మెల్యే భగత్ ఈ ఎన్నికల్లో ఓడిపోవాలని విన్నవించింది. ఎలాగైనా మీరే గెలవాలి అంటూ కన్నీరు మున్నీరుగా విలపించింది. దాని కోసం తాను దాచుకున్న పాకెట్ మనీ రూ. 5000 జయవీర్‌కు ఇచ్చింది. తన నాన్నను కొట్టినందుకు ఆ చిన్నారి తన మనోవేదనను ధైర్యంగా వ్యక్తం చేయడంతో గ్రామ ప్రజలు అభినందించారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot No. 8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Published At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot.8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2015/60815